




www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM

NAVABHOOMI TELUGU DAILY

నవతరం తెలుగు దినపత్రిక








Published from Hyderabad and Vijayawada

ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 26 బుధవారం | ఫిబ్రవరి 2025 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 162

Navabhoomi daily fallows..

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur


# అంతా బురదమయం!

- సొరంగ ప్రమాదం.. కష్టంగా రెస్క్యూ ఆపరేషన్
- 14కిలోమీటర్ వద్ద 8మంది ఉండొచ్చని అనుమానం
- వీరు సజీవంగా ఉన్నారా..లేదా అన్నది తేలని అంశం
- పెరుగుతున్న బురద కారణంగా చర్యలకు సహాయక ఆటంకం
- పుష్ కెమెరా టీంలు ముందుకు వెళ్లలేక అక్కడే నిలిపివేత

2




**నాగర్‌కర్నూలు-నవభూమిబ్యూరో:** శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం ప్రమాద ఘటనలో ఇప్పటివరకు ఎనిమిది మంది ఆచూకీ లేదు. వారి ఆచూకీ కనిపెట్టడం కోసం తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ ఫలితం మాత్రం ఇప్పటివరకు శూన్యమే. ఈ ఘటన జరిగి మూడు రోజులకు పైగా కావడంతో వారు సజీవంగా ఉన్నారా లేదా అన్నది కూడా అనుమానంగానే ఉంది. అయితే తెలంగాణ రాష్ట్ర మంత్రులు వారు సజీవంగా ఉండడం అనుమానమేనని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఇప్పటికే ఆర్మీ, ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాలు, అలాగే ర్యాట్ హెూల్ మైనర్లు కూడా రంగంలోకి దిగి రెస్క్యూ ఆపరేషన్ చేస్తున్నాయి. ప్రస్తుతం ఘటనస్థలి వద్ద నలుగురు మంత్రుల పర్యవేక్షణలో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతుంది. ఇక టన్నెల్లో చిక్కుకుపోయిన ఎనిమిది మంది 14వ కిలోమీటర్ వద్ద ఉంటారని నిపుణులు అంచనా వేస్తున్నారు. పూడికతో పుష్ కెమెరా టీంలు వైఫల్యం వారిని కనిపెట్టడానికి ఎండోస్కోపిక్ రోబోటిక్ పుష్ కెమెరాలు తీసుకువెళ్లిన పూడిక కారణంగా ప్రయోజనం కనిపించడం లేదని చెబుతున్నారు. లోపల బోరింగ్ మిషన్ దెబ్బ తినడంతో పుష్ కెమెరా టీంలు ముందుకు వెళ్లలేక అక్కడే ఆగిపోయిన పరిస్థితి ఉంది. నాగర్ కర్నూల్ జిల్లాలో సొరంగంలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు ఆర్మీ, నౌకాదళం, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ దళాలు గత మూడు రోజులుగా ఉమ్మడి బృందంగా ఏర్పడి సహాయక చర్యలు ముమ్మరం చేసింది. సొరంగంలో పెరుగుతున్న బురద ప్రవాహంతో సహాయక చర్యలకు ఆటంకం కేంద్ర, రాష్ట్ర

# ముగియనున్న కుంభమేళ



- ఇప్పటి వరకు 63.3 కోట్ల మంది పుణ్యస్నానాలు
- మరి కొద్దిరోజులు తప్పని భక్తుల రద్దీ
- చివరి రోజు కావడంతో పోటెత్తనున్న భక్తజనం
- ప్రపంచ వ్యాప్తంగా భక్తులు తరలిరాక
- ప్రయాగ్‌రాజ్‌లో వాహనాల రాకపోకలపై ఆంక్షలు

2



**లక్నో-నవభూమిబ్యూరో:** ప్రయాగ్ రాజ్ వేదికగా జరుగుతోన్న మహా కుంభమేళా మరికొన్ని గంటల్లో ముగియనుంది. 144 ఏళ్లకు ఒక్క సారి వచ్చే ఈ మహాకుంభ మేళ.. ఫిబ్రవరి 26వ తేదీ శివరాత్రి రోజు ముగియనుంది. మహాకుంభ మేళ చివరి రోజు కావడంతోపాటు అదే రోజు శివరాత్రి పర్వదినం కూడా కావడంతో.. గంగా స్నానానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చే అవకాశముంది. యాత్రికులు రాకపోకలు సజావుగా సాగేందుకు ఉన్నతాధికార యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపట్టింది. ఇక ప్రయాగ్ రాజ్‌లో వాహనాల రాకపోకలపై ఆంక్షలు అమలు చేయనున్నారు. ప్రపంచంలోని అతిపెద్ద ఆధ్యాత్మిక కుంభమేళ ముగియనున్న నేపథ్యంలో బుధవారం భారీ ఎత్తున కార్యక్రమాలు జరగనున్నాయి. అయితే త్రివేణీ సంగమంలో ఇప్పటి వరకు 63.3 కోట్ల మందికిపైగా పుణ్యస్నానం ఆచరించారు. దేశ విదేశాల నుంచి ఈ కుంభమేళకు కోట్లాది మంది భక్తులు తరలి

# స్కూళ్లలో తెలుగు తప్పనిసరి



- తెలంగాణలోని అన్ని పాఠశాలలలో తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరిగా బోధించాలని ప్రభుత్వం నిర్ణయం
- సిబిఎస్‌సి, ఐసిఎస్సి, ఐబి సహా ఇతర బోర్డు పాఠశాలలలో కూడా తెలుగును తప్పనిసరిగా బోధించాలి

2

హైదరాబాద్-నవభూమిబ్యూరో

రోజు రోజుకి తెలుగు భాషను మాట్లాడేవాళ్లు తగ్గిపోతున్నారు. తెలుగు నేర్చుకోవాలని ఆసక్తి కూడా విద్యార్థులలో కనిపించడం లేదు. తెలుగు వాళ్ళుగా పుట్టిన ప్రతి ఒక్కరు తెలుగు మాట్లాడవలసిన అవసరం ఉన్నచోట తెలుగు రానట్టుగా ఇంగ్లీష్ మీడియంలో చదువుతున్న తీరు తెలుగు వాళ్ళ మనుగడను ప్రశ్నిస్తోంది. తెలుగు భాష విషయంలో తెలంగాణా ప్రభుత్వం సంచలన నిర్ణయం ప్రస్తుతం మన తెలుగు రాష్ట్రాలలోనే తెలుగు రానివాళ్ళు, తెలుగులో మాట్లాడలేని వాళ్ళు చాలా మంది ఉన్నారు. కనీసం బస్సు మీద రాసిన ఊరిపేరు కూడా చదవలేని దారుణమైన పరిస్థితిలో

# టీడీపీలోకి తీన్మార్ మల్లన్న..!?

- తెలంగాణలో టీడీపీని బలోపేతం చేసే దిశగా యత్నాలు
- బీసీ నేతలకు ప్రాధాన్యత ఇచ్చే ఛాన్స్
- తీన్మార్ మల్లన్నకు ఆహ్వానించేందుకు టీడీపీ వ్యూహకర్త యత్నాలు
- కాంగ్రెస్‌లో ఒదగలేకపోతున్న మల్లన్న


2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

ఇప్పుడు తెలంగాణలో టీడీపీకి కొత్త శక్తిని, యుక్తిని కలిపిఅక్కడా పార్టీని బలోపే తం చేసే దిశగా మాస్టర్ ప్లాన్ వేసినట్టు సమా చారం. తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తన సొంత పార్టీపై అసంతృప్తిని వ్యక్తం

# డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే ఏపీ అభివృద్ధి



- డీఎస్సీపై సీఎం చంద్రబాబు కీలక ప్రకటన
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్ నిర్మాణమే లక్ష్యం
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రం అన్ని విధాలా సాయం
- వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని గాడిన పెడుతున్నాం
- ప్రతిపక్ష హెూదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తాననే వ్యక్తిని ..నా రాజకీయ జీవితంలో ఇదే ప్రథమన్న చంద్రబాబు

2

**అమరావతి-నవభూమిబ్యూరో:** ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిం దని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. మంగళ వారం అసెం బ్లీలో సీఎం చంద్రబాబు మాట్లాడు తూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్ నిర్మాణమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ తోనే అభివృద్ధి జరుగుతోందని ఆయన స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రం అన్ని విధాలా సాయం చేస్తోందన్నారు. కేందమే సాయం చేసి ఉండకపోతే.. మనకు మరిన్ని ఇబ్బందులు వచ్చి ఉండేవన్నారు.

ఈ నేపథ్యంలో ప్రధాని మోదీని సీఎం చంద్రబాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వెంటిలేటర్‌పై ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గాడిన పెడుతున్నామని చెప్పారు. గతంలో కౌరవ సభ.. ఇప్పుడు గౌరవ సభ అంటూ సీఎం చంద్రబాబు అభివర్ణించారు. అసెంబ్లీ అంటే దేవాలయంతో సమానమని తెలిపారు. అసెంబ్లీలో సోమవారం జరిగిన పరిణామాలు ఒక చీకటి రోజు అని తెలిపారు. ప్రతిపక్ష హెూదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తాననే వ్యక్తిని.. తన రాజకీయ జీవితంలో చూడటం ఇదే తొలిసారిని సీఎం చంద్రబాబు వ్యంగ్యంగా అన్నారు.

ప్రతిపక్ష హెూదా డిమాండ్ ఏ విధంగా సబబు అనేది ప్రజలు

# పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణ టాప్



- త్వరలో సరళీకృత పారిశ్రామిక విధానం: సీఎం రేవంత్
- ఔటర్‌రింగ్ రోడ్ - రీజియనల్ రింగ్ రోడ్ మధ్య ఫార్మా విలేజెస్‌ను అభివృద్ధి
- తద్వారా 5 లక్షల ఉద్యోగాల కల్పనకు కృషి
- త్వరలోనే నూతన లైఫ్ సైన్సెస్ పాలసీలను ప్రకటిస్తామన్న సీఎం
- త్వరలో 3వేల విద్యుత్ వాహనాలను టీఎస్ఆర్టీసీలో ప్రవేశపెడతాం
- బైయో ఏషియా సమ్మిట్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి

2

హైదరాబాద్-నవభూమిబ్యూరో

ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు కింద గ్రీన్ ఫార్మా సిటీ నిర్మాణం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాదులో బైయో ఏషియా సమ్మిట్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఆయన మాట్లాడారు. ఔటర్ రింగ్ రోడ్ - రీజియనల్ రింగ్ రోడ్ మధ్య ఫార్మా విలేజెస్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పిన రేవంత్ రెడ్డి.. తద్వారా 5 లక్షల ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. రాజధానిగా హైదరాబాదు కొన్నేళ్ల క్రితం జీనోమ్ వ్యాలీని నిర్మించామని చెప్పిన రేవంత్ రెడ్డి త్వరలోనే నూతన లైఫ్ సైన్సెస్ పాలసీలను ప్రకటిస్తామని చెప్పారు. దేశంలోనే ఇప్పటి వరకు ఏ రాష్ట్రం ఇలాంటి పాలసీని ప్రకటించలేదని అన్నారు. రానున్న పదేళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు కృషి చేస్తున్నామని సీఎం తెలిపారు. ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీతో పాటు ఇతర ప్రాజెక్టులను త్వరతగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని సీఎం వివరించారు. హైదరాబాదు సిటీ ఎలక్ట్రానిక్ వెహికల్స్ రాజధానిగా అవతరించిందని చెప్పుకొచ్చారు. దేశం మొత్తం మీద చూస్తే హైదరాబాదులోనే అత్యధిక ఈవీ వాహనాల అమ్మకాలు జరిగాయని గుర్తుచేశారు. త్వరలో 3వేల విద్యుత్ వాహనాలను ప్రజారవాణా సంస్థ టీఎస్ఆర్టీసీలో ప్రవేశపెడతామని చెప్పారు. నాకు అన్నీ ఆయనే.. విదేశాలకు వెళ్తున్నాం: మోసాలిసా సంచలన పోస్ట్ హెల్త్ కేర్, లైఫ్‌సైన్సెస్,ఫార్మా రంగాల్లో ప్రపంచ వ్యాప్తంగా పేరుగాంచిన బడా కంపెనీలు హైదరాబాదు నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని సీఎం రేవంత్ గుర్తు చేశారు. పరిశోధనలు నిర్వహిస్తున్న పలు కంపెనీలను రాష్ట్ర ప్రభుత్వం ప్రమోట్ చేసేలా చర్యలు తీసుకుందని

# జోగి రమేశ్,దేవినేని అవినాష్‌లకు ముందస్తు బెయిల్

- వీరిద్దరితో పాటు మరో 18 మందికి ముందస్తు బెయిల్
- చంద్రబాబు నివాసం, తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడి కేసుపై సుప్రీంలో విచారణ
- నిందితులు దేశాన్ని విడిచి వెళ్లొద్దని సుప్రీం ఆదేశం

2





**దిల్లీ-నవభూమిబ్యూరో:** చంద్రబాబు నివాసం, తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడి కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. వైకాపా నేతలు జోగి రమేశ్, దేవినేని అవినాష్ సహా 20 మంది దాఖలు చేసిన' పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం విచారణ ముగించింది. దేవినేని అవినాష్, జోగి రమేశ్ సహా 20 మందికి సర్వోన్నత న్యాయస్థానం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది..

విచారణ సందర్భంగా ప్రభుత్వం తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. "నిందితులు మూడేళ్లుగా బెయిల్, ముందస్తు బెయిల్ కోరలేదు. ప్రభుత్వం మారిన తర్వాతే కోర్టు మెట్లు ఎక్కారు. నిందితులకు తాము తప్పు చేశామని తెలుసు. ప్రభుత్వం మారాక తప్పు బయటపడుతుందని తెలిసి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. జడ్ ప్లస్

# విచారణలో నోరు విప్పని వంశీ

**విజయవాడ-నవభూమి:** టీడీపీ కార్యాలయంపై దాడి, సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో అరెస్టయిన వల్లభనేని వంశీ రిమాండ్‌ను కోర్టు మరోసారి పొడిగించింది. వంశీని మరో 14 రోజు పాటు...అంటే మార్చి 11వ తేదీ వరకు రిమాండ్ పొడిగిస్తున్నట్లు ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి స్పష్టం చేశారు. గతంలో విధించిన రిమాండ్ గడువు నేటితో అంటే మంగళవారంతో ముగియనుంది. ఈ నేపథ్యంలో విజయవాడలోని జైలు నుంచి వంశీని వర్చువల్‌గా జడ్జి ఎదుట పోలీసులు హాజరుపరిచారు. దీంతో వంశీకి 14 రోజులు రిమాండ్‌ను న్యాయమూర్తి విధించారు.

మరోవైపు సత్యవర్ధన్‌ను అపహరించిన కేసులో వల్లభనేని వంశీని కస్టడీకి తీసుకున్న పోలీసులు తొలి రోజు.. రెండున్నర గంటలపాటు విచారించినట్లు సమాచారం. కిడ్నాప్ కేసులో పలు ఆధారాలను ఈ సందర్భంగా వంశీ ముందు పోలీసులు ఉంచి.. ఆ క్రమంలో 20కి పైగా ప్రశ్నలు వంశీకి పోలీసులు సంధించినట్టు తెలుస్తోంది. పలు కీలక ప్రశ్నలకు తనకు ఏమీ తెలియదంటూ వంశీ.. వాటిని దాట వేసినట్లు ఓ ప్రచారం సాగుతోంది. అయితే సత్యవర్ధన్ స్టేట్‌మెంట్ ఆధారంగా వంశీని పలువురు పోలీస్ ఉన్నతాధికారులు విచారించినట్లు సమాచారం.

# కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయం స్వాధీనం

- నిర్మల్ కోర్టు సంచలన తీర్పు..
- కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయం
- స్వాధీనం చేసుకోవాలని ఆదేశం
- భూములుకోల్పోయిన బాధితులకు
- నష్టపరిహారం జాప్యంపై కోర్టు ఆగ్రహం



2

నిర్మల్-నవభూమిబ్యూరో

నిర్మల్ కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. నిర్మల్ కలెక్టర్, ఆర్డీవో ఆఫీసులను స్వాధీనం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ సంచలన తీర్పు వెల్లడించారు. భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించడంలో కలెక్టర్, ఆర్డీవో జాప్యం చేసిన నేపథ్యంలో నిర్మల్ కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది.

1999లో గడ్డెన్న, శ్రీరాంసాగర్ జలాశయంలో భూములు కోల్పోయిన బాధితులకు పరిహారం చెల్లించాల్సి ఉంది. కలెక్టర్ రూ.6.79 కోట్లు, ఆర్డీవో కార్యాలయం 1.45కోట్ల పరిహారం ఇవ్వాల్సి ఉంది. కానీ

# కొత్త బిల్లుతో టెన్షన్

- జనగణన తర్వాత అమల్లోకి రానున్న మహిళ బిల్లు
- 2027 తర్వాత మహిళా రిజర్వేషన్లు అమలయ్యే అవకాశం
- నియోజకవర్గాల పునర్విభజన జరిగితే 153 నియోజకవర్గాలుండొచ్చు
- మహిళా రిజర్వేషన్లు అమలైతే 51 సీట్లు మహిళలకే..
- ఈ బిల్లు అమల్లోకి వస్తే..ఈ సీట్లలో నేతలకు ముప్పు

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు కొత్త చర్చ మొదలు మొదలైంది. రాజకీయ ఉద్దండుల నుంచి కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేల వరకు అందరికీ ఈ కొత్త టెన్షన్ కలవరపెడుతుంది. అయితే ఈ టెన్షన్ ఓన్లీ ఫర్ మెన్స్.. పురుష రాజకీయ నాయకులను కలవర పెడుతున్న ఆ అంశమే మహిళా రిజర్వేషన్ బిల్లు. గత ఏడాది ఉభయ సభల్లో ఆమోదం పొంది రాష్ట్రపతి వద్ద ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లు జన గణన తర్వాత అమల్లోకి రానుంది. కొద్ది రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సంకేతం మేరకు 2027 తర్వాత మహిళా రిజర్వేషన్లు అమలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆ లెక్కన తెలంగాణ అసెంబ్లీలో ఇప్పటికే 119 సీట్లు ఉన్నాయి. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ఆ సంఖ్య 153 కు పెరిగే అవకాశం ఉంది. ఆ తర్వాత మహిళా రిజర్వేషన్లు అమల్లోకి వస్తే అందులో 51 సీట్లు మహిళలకు కేటాయిస్తారు. అంతా బాగానే ఉంది కదా ఇందులో టెన్షన్ పడే విషయం ఏంటి అనుకుంటున్నారా!

# ఏపీ ఫైబర్ నెట్‌కు కొత్త ఎండీగా ప్రవీణ్ ఆదిత్య




## ఆగమేఘాల మీద 24 గంటల్లోనే నియామకం

**విజయవాడ-నవభూమి:** ఏపీ ఫైబర్ నెట్ ఎండీగా ఐఏఎస్ అధికారి ప్రవీణ్ ఆదిత్యను ప్రభుత్వం నియమించింది. ఏపీ ఫైబర్ నెట్ ఎండీగా ఐఏఎస్ అధికారి ప్రవీణ్ ఆదిత్యను ప్రభుత్వం నియమించింది. ఏపీ ఫైబర్ నెట్ లో చైర్మన్, ఎండీల మధ్య వివాదం రేగడంతో నిన్న ఇద్దరినీ తప్పించిన విషయం తెలిసిందే. ఫైబర్ నెట్ చైర్మన్ హెూదాలో జీవీ రెడ్డి గత ఎండీ దినేశ్ కుమార్ పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అయితే ప్రభుత్వ క్రమశిక్షణ కట్టుతప్పారనే కోణంలో జీవీ రెడ్డితో రాజీనామా చేయించిన ప్రభుత్వం ఆ వెంటనే ఎండీ దినేశ్ కుమార్‌పై వేటు వేసింది. నాలుగు శాఖల నుంచి ఆయనను తప్పించడమే కాకుండా ఎక్కడా పోస్టింగు ఇవ్వకుండా జీఏడీలో రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశించింది.స్ట్ ఇక కొత్త ఎండీగా ప్రవీణ్ ఆదిత్యను ఆగమేఘాలపై నియమించిన ప్రభుత్వం ఫైబర్ నెట్ ప్రక్షాళనకు నడుంబిగించింది. గత ప్రభుత్వంలో ఫైబర్ నెట్ లో అనేక అవకతవకలు జరిగాయని ప్రభుత్వానికి ఫిర్యాదులు వచ్చాయి. అదేవిధంగా అడ్డగోలుగా నియమాకాలు జరిగాయని, వాట్సాప్ సూచనలతో ఉద్యోగాలు ఇచ్చేశారని ఫిర్యాదులు ఉన్నాయి. ఈ అంశాలపైనే గత చైర్మన్, ఎండీ మధ్య విభేదాలు తలెత్తాయి. అయితే ఇద్దరూ క్రమశిక్షణ తప్పారనే కోణంలో చర్యలు తీసుకున్న ప్రభుత్వం ఫైబర్ నెట్ ను సంస్కరించాల్సిందిగా కొత్త ఎండీ ప్రవీణ్ ఆదిత్యను సూచించింది.



# ఎల్ఆర్ఎస్ ఆదాయం.. 500 కోట్లు

హైదరాబాద్-నవభూమి: లే అవుట్ క్రమబద్ధీకరణ పథకం(ఎల్ఆర్ఎస్)లో భాగంగా ప్లాట్ల క్రమబద్ధీకరణకు పురపాలక శాఖ సవరణ మార్గదర్శకాలు విడుదల చేసిన నేపథ్యంలో దరఖాస్తుల పరిశీలనపై జీహెచ్ఎంసీదృష్టి సారించింది. తాజా ఉత్తర్వుల ప్రకారం దరఖాస్తుల పరిశీలనను ముమ్మరం చేయాలని అధికారులు భావిస్తున్నారు. జీహెచ్ఎంసీకి 1,06,920 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 40వేల దరఖాస్తులను ఇప్పటి వరకు పరిశీలించగా, 3 వేల వరకు తిరస్కరించారు. 28 వేల మంది దరఖాస్తుదారులకు మరిన్ని ధ్రువపత్రాలు సమర్పించాలని(షార్ట్ ఫాల్), కొంత మందికి రుసుము చెల్లించాలని సందేశం పంపారు. వాటి ద్వారా సంస్థకు సుమారు రూ.450 కోట్ల నుంచి రూ.500 కోట్ల మేర ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నారు. ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో ఇది ఎంతో ఉపశమనంగా ఉంటుందని రెవెన్యూ విభాగం వర్గాలు చెబుతున్నాయి. సవరణ మార్గదర్శకాల ప్రకారం చెరువులు, కుంటల ఎఫ్టీఎల్, బఫర్ జోన్, ప్రభుత్వ స్థలాల పక్కనున్న లే అవుట్/ప్లాట్ల విషయంలో క్షేత్రస్థాయి పరిశీలన అనంతరమే నిర్ణయం తీసుకోనున్నారు. సర్వే నంబర్ల ఆధారంగా లే అవుట్/ప్లాట్ ఎక్కడున్నది గుర్తించి.. ఆ వివరాలు సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్(సీజీజీ)కుపంపుతారు. అక్కడి నుంచి ఇరిగేషన్, రెవెన్యూ విభాగాలకు దరఖాస్తులు వెళ్తాయి. ఆయా విభాగాల అధికారుల సిఫారసు ఆధారంగా దరఖాస్తులను మునిసిపల్/ పంచాయతీరాజ్ విభాగాలు ప్రాసెస్ చేస్తాయి. ఆ రెండు కేటగిరీల్లో లేని భూములకు సంబంధించి ఆటోమేటిక్‌గా ఫీజు జనరేట్ అయి దరఖాస్తుదారుడికి సందేశం వెళ్తుంది. మార్చి 31వ తేదీలోపు 25 శాతం రాయితీతో రుసుము చెల్లించే అవకాశముంది. క్షేత్రస్థాయిలో యంత్రాంగం పరిశీలించిన అనంతరం క్రమబద్ధీకరణకు సంబంధించి ఫైనల్ ప్రొసిడింగ్స్ ఇవ్వనున్నారు.



## హైదరాబాద్‌లో చిన్న పిల్లల విక్రయం.. వీరితో జాగ్రత్త, పోలీసుల హెచ్చరిక



హైదరాబాద్-నవభూమి:రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల కిడ్నాప్ ఘటనలు కలకలం రేపాయి. చిన్న పిల్లల్ని కిడ్నాప్ చేస్తున్న కొన్ని ముఠాలు వేరే రాష్ట్రాల్లో పిల్లలు లేని దంపతులకు వారిని విక్రయిస్తున్నారు. ఇక వేరే రాష్ట్రాల్లోనూ పిల్లల్ని కిడ్నాప్ చేస్తున్న కొన్ని ముఠాలు తెలుగు రాష్ట్రాలకు తీసుకొచ్చి విక్రయిస్తున్నారు. తాజాగా.. హైదరాబాద్ నగరంలో చిన్న పిల్లల్ని విక్రయిస్తున్న ముఠాను మాల్కాజ్‌గిరి ఎస్ఓటీ పోలీసులు పట్టుకున్నారు. కేసు సంబంధించిన వివరాలను రాచకొండ సీపీ సుధీర్‌బాబు వెల్లడించారు. సీపీ తెలిపిన వివరాల ప్రకారం.. నిందితులు గుజరాత్ నుంచి చిన్నారులను హైదరాబాద్ తీసుకొస్తున్నారు. ఇక్కడకు తీసుకొచ్చి నగరంలో పిల్లలు లేని దంపతలుకు వారిని విక్రయిస్తున్నారు.

ఈ మేరకు హైదరాబాద్ పోలీసులకు సమాచారం అందింది. ఎస్ఓటీ పోలీసులు రంగంలోకి దిగి నలుగురు చిన్నపిల్లల్ని రక్షించారు. వారిని గుజరాత్ నుంచి నగరానికి తీసుకొచ్చిన 11 మందిని అరెస్ట్ చేశారు. ఈ కిడ్నాప్ గ్యాంగ్‌లో ప్రధాన నిందితులుగా.. శ్రవణ్‌కుమార్, ఆమ్ గోత్ శారదా, కోలాక కృష్ణవేణి, దీప్తి, గౌతం సావిత్రి దేవి, సంపత్‌కుమార్‌లను గుర్తించారు. వారి వద్ద నుంచి పిల్లల్ని కొనుగోలు చేసిన నాగ వెంకట పవన్ భగవాన్, రమా శ్రావణి, రమేశ్, వినయ్ కుమార్, స్వాతిలను కూడా అదుపులోకి తీసుకున్నారు. వీరు రెండు తెలుగు రాష్ట్రాల్లో చిన్నారులను విక్రయించినట్లు గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. చిన్న పిల్లలు ఉన్న తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, పార్కులు, సినిమా థియేటర్లు వంటి జన సంచారం ఎక్కువగా ఉండే పబ్లిక్ ప్లేసుల్లో ఈ ముఠాలు తిరుగుతుంటాయని తెలిపారు. ఒంటరిగా ఉండే చిన్న పిల్లల్ని టార్గెట్ చేసి ఎత్తుకుపోతుంటారని.. వేరే రాష్ట్రాల్లో ఆ పిల్లల్ని విక్రయిస్తుంటారని తెలిపారు. కాబట్టి పిల్లల్ని ఒంటరిగా వదలొద్దని.. వారిపై ఓ కన్నేసి ఉంచాలని సూచిస్తున్నారు. మరీ ముఖ్యంగా జన సంచారం ఎక్కువగా ఉండే పబ్లిక్ ప్లేసుల్లో అపరిచత వ్యక్తులకు పిల్లల్ని ఆడించేందుకు ఇవ్వొద్దని పోలీసులు చెబుతున్నారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు.


## హైదరాబాద్ వాసులకు మహా శివరాత్రి కానుక.. పండుగ రోజే కొత్త ఫ్లైఓవర్ ప్రారంభం



హైదరాబాద్-నవభూమి: హైదరాబాద్ నగరవాసులకు మహా శివరాత్రి కానుక సిద్ధమైంది. పండుగ రోజునే కొత్త ఫ్లైఓవర్ ప్రారంభించనున్నారు. ఈ మేరకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. గత కొన్నేళ్లుగా రకరకాల కారణాలతో నిర్మాణ దశలోనే ఉన్న ఫ్లైఓవర్.. ఎట్టకేలకు పూర్తయింది. కాగా.. ఈరోజు(ఫిబ్రవరి 25న) కిషన్ రెడ్డి ఫ్లైఓవర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా.. శివరాత్రి సందర్భంగా అంబర్ పేట ఫ్లైఓవర్ ప్రారంభిస్తున్నట్టు కిషన్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ వాసులకు మహా శివరాత్రి కానుక అందించనున్నట్టు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. నగరంలో గత కొన్నేళ్లుగా నిర్మాణ దశలో ఉన్న అంబర్ పేట ఫ్లైఓవర్ ఎట్టకేలకు పూర్తయిన నేపథ్యంలో.. రేపటి (ఫిబ్రవరి 26) నుంచి అందుబాటులోకి రానున్నట్టు కిషన్ రెడ్డి ప్రకటించారు. అంబర్ పేట ఫ్లైఓవర్‌పై రేపటి నుంచి రాకపోకలు ప్రారంభించనున్నట్టు తెలిపారు. ఈరోజు (ఫిబ్రవరి 25న) ఉదయం అంబర్‌పేట ఫ్లైఓవర్‌ను కిషన్ రెడ్డి పరిశీలించారు. గోల్నాక నుంచి అంబర్‌పేట ఇరానీ హోటల్ వరకు ఈ ఫ్లైఓవర్‌ను నిర్మించిన విషయం తెలిసిందే. అంబర్‌పేట ఫ్లైఓవర్‌ను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడిన కిషన్ రెడ్డి.. చాదర్ ఘట్ నుంచి వరంగల్ వెళ్లే జాతీయ రహదారికి.. గతంలో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రోడ్డు విస్తరణ చేశారని.. కానీ అంబర్‌పేట ఛే నెంబర్ వద్ద రెండు వైపులా శ్మశాన వాటిక ఉండటం వల్ల రోడ్డు విస్తరణ కుదరలేదని తెలిపారు. తాను అంబర్ పేట శాసనసభ్యుడిగా, ఎంపీగా చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి.. శ్మశాన వాటిక ఉన్నందున ఫ్లైఓవర్ నిర్మాణం చేయాలని కోరానని చెప్పుకొచ్చారు. ఈ మార్గంలో విపరీతమైన రద్దీ ఉంటుందని.. స్థానిక ప్రజలు కూడా నిత్యం ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడుతుంటారని తెలిపారు. ఈ జాతీయ రహదారి గుండా వెళ్లే వరంగల్, ఖమ్మం ప్రజలు కూడా అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలోనే ఫ్లైఓవర్ మంజూరు చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని అడగ్గా.. ఆయన వెంటనే ఒప్పుకొని మంజూరు చేశారని కిషన్ రెడ్డి తెలిపారు. మరోవైపు.. ఫ్లైఓవర్ కింద రెండు వైపులా స్మశాన వాటికలు ఉండటం వల్ల.. రోడ్డు విస్తరణ ఇబ్బందిగా మారిందని కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భూసేకరణ పూర్తి చేయాలని కోరారు. అంబర్‌పేట ప్రజలు అన్ని విధాలుగా సహకరించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చి మిగతా ఐదు చోట్ల భూసేకరణ చేసి రోడ్డు విస్తరణకు సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. ఒకచోట భూసేకరణకు సంబంధించి రూ.2 కోట్ల 51 లక్షలు చెక్కు తీసుకున్న తర్వాత కూడా స్థలం నేషనల్ హైవే అథారిటీకి అప్పగించలేదని గుర్తుచేశారు. దాన్ని త్వరగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కిషన్ రెడ్డి కోరారు.

జీహెచ్ఎంసీ, నేషనల్ హైవే అధికారులతో ఇటీవల తాను ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించినట్టు కిషన్ రెడ్డి తెలిపారు. ఫ్లైఓవర్ కింద మంచి రోడ్డు వేయడంతో పాటు, గ్రీనరీ, బ్యూటిఫికేషన్ చేయాలని అధికారులను సూచించినట్టు తెలిపారు. అయితే.. ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా సాధ్యం కాదని చెప్పారని వెల్లడించారు. ఫ్లైఓవర్ పనులు పూర్తి చేసి ట్రాఫిక్‌ను పైనుంచి పంపిస్తూ.. కింద రోడ్డు, బ్యూటిఫికేషన్ పనులు చేయాలని అధికారులకు సూచించినట్టు వివరించారు. కాబట్టి మిగిలిపోయిన చోట్ల కూడా రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేసి నేషనల్ హైవే అథారిటీకి అప్పగిస్తే ఫ్లైఓవర్ పనులు త్వరగా పూర్తి చేస్తామని చెప్పుకొచ్చారు. ఈ శివరాత్రి నుంచి ఫ్లైఓవర్ మీనుంచి ట్రాఫిక్ వదిలి.. కింద రోడ్డు నిర్మాణం, బ్యూటిఫికేషన్ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. ఈ ఫ్లైఓవర్కు సంబంధించి తాను గతంలో కేసీఆర్‌కు, ఇప్పుడు రేవంత్ రెడ్డికి అనేక ఉత్తరాలు రాసినట్టు తెలిపారు. భూసేకరణను వేగవంతం చేయాలని ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశానన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి.. మిగిలిపోయిన ఆరు చోట్ల భూసేకరణను చేపట్టాలని కోరారు. ఈ ఫ్లైఓవర్ కోసం ఇప్పటి వరకు రూ.338 కోట్లు ఖర్చు చేసినట్టు కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# రంజాన్ కానుక.. వ్యాపారులకు రేవంత్ సర్కార్ గుడ్‌న్యూస్



హైదరాబాద్-నవభూమి:రంజాన్ మాసం వచ్చిందంటే చాలు హైదరాబాద్ నగరంలో ఉండే సందడే వేరు. రంజాన్ మాసంలో హైదరాబాద్ సరికొత్త శోభను సంతరించుకుంది. రకరకాల వస్త్రాలు, తినుబండారాలు, బిర్యాని ఘుమఘుమలు, ఇరానీ చాయ్, అత్తరు సువాసనలు ఇలా ఒక్కటేమేటి నగరంలో ఆ హడావుడే వేరు. ఇక వివిధ రకాల వస్తువులు, దుస్తులకు నెలవైన చార్మినార్ రాత్రి బజార్ నగరవాసులను ఎంతగానో ఆకర్షిస్తోంది. కేవలం ముస్లింలే కాకుండా నగర నలుమూలలు, పలు జిల్లాలు, రాష్ట్రాల నుంచి కూడా వచ్చి ఇక్కడ చార్మినార్ వద్ద షాపింగ్ చేస్తారు. ఒక్క షాపింగే కాదు.. రంజాన్ నెలంతా వివిధ రకాల వంటకాలు ఘుమఘుమలు నగరవాసులను రారమ్మంటూ పిలుస్తాయి. గాజుల తయారీ, అమ్మకాల్లో హైదరాబాద్ పాతబస్తీకి ప్రత్యేక స్థానం ఉంది. ముత్యాలు, గాజులకు నగరం ప్రసిద్ధి కావడంతో వాటిని ఖరీదు చేసేందుకు ఇతర రాష్ట్రాలు, విదేశాల నుంచి కూడా కొనుగోలుదారులు ఇక్కడకు వస్తుంటారు. సుగంధ ద్రవ్యాలు, అత్తరులు, ప్రత్యేక దుస్తుల షాపింగ్‌తో దుకాణాలు కళకళలాడుతుంటాయి. ఒక్క రంజాన్ మాసంలోనే కోట్ల బిజినెస్ జరుగుతుంటుంది. ఏడాదంతా జరిగే బిజినెస్ ఒకెత్తయితే.. రంజాన్ మాసంలో జరిగే వ్యాపారం మరో ఎత్తు. ఈ నేపథ్యంలో రంజాన్ పర్వదినం పురస్కరించుకొని వ్యాపారలుకు రేవంత్ సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. రంజాన్ మాసం వేళ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రంజాన్ మాసంలో వ్యాపారులకు ప్రత్యేక అనుమతి ఇచ్చింది. మార్చి 2 నుంచి 31 వరకు 24 గంటల పాటు వ్యాపార, వాణిజ్య సముదాయాలు కొనసాగించుకునేందుకు అవకాశం ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో వచ్చే నెలలో 24 గంటల పాటు నగరంలోని వ్యాపార సముదాయాలు తెరిచి ఉండనున్నాయి. ఈ నిర్ణయం వ్యాపారులకు వరం కానుంది. బిజినెస్ చేసుకునేందుకు వారికి మంచి అవకాశం దక్కింది. ప్రభుత్వ నిర్ణయంపై వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. కొద్ది రోజుల క్రితమే రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం ఉద్యోగుల పనిగంటలు వేళల్లో ప్రభుత్వం వెసులుబాటు కల్పించిన సంగతి తెలిసిందే.

# రేషన్ కార్డు ఉన్నవారికి గుడ్‌న్యూస్



హైదరాబాద్-నవభూమి:తెలంగాణలో రేషన్ కార్డులు ఉన్నవారికి నిజంగా ఇది గుడ్‌న్యూసే. డబ్బులు కూడా ఆదా అవుతాయి. ఎందుకంటే రేషన్ కార్డు ఉన్నవారికి సన్నబియ్యం ఇచ్చేందుకు సర్కార్ సిద్ధమవుతోంది. ప్రస్తుతం రేషన్ కార్డుపై దొడ్డు బియ్యం ఇస్తున్నారు. చాలా మంది పేదలు వాటినే తింటున్నా.. ఇంటికి ఎవరైనా బంధువులు, స్నేహితులు వచ్చినప్పుడు లేదా పండగల సమయంలో దుకాణానికి వెళ్లి సన్నబియ్యం కొనుక్కొని తింటున్నారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో సన్నబియ్యం కేజీ రూ. 50 నుంచి రూ.70 మధ్య పలుకుతోంది. ఇక నుంచి అంత డబ్బు పెట్టి బయట కొనకుండా ఉచితంగానే రేషన్ కార్డుపై సన్నబియ్యం ఇవ్వాలని సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఒక్కో సభ్యుడికి 6 కేజీల చొప్పున ఎంత మంది ఉంటే అన్ని ఆరు కేజీల ఉచిత సన్న బియ్యం ఇవ్వనున్నారు. అందుకు రేవంత్ సర్కార్ ఏర్పాట్లు చేస్తుంది. ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుంచి తెలంగాణ పౌర సరఫరాల సంస్థ 53.95 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసింది. కొనుగోలు చేసిన వడ్లను మిల్లర్లకు కేటాయించగా.. ప్రస్తుతం అక్కడ కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) జరుగుతోంది. గతంలో కంటే ఈసారి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు సన్న ధాన్యం అధిక పరిమాణంలో వచ్చింది. సన్న, దొడ్డు వడ్లను వేర్వేరుగా నిల్వచేసిన పౌరసరఫరాల అధికారులు వాటిని విడివిడిగా మిల్లింగ్ చేయిస్తున్నారు. సన్న, దొడ్డు రకం వడ్లను వేర్వేరుగా మిల్లింగ్ చేయడం ఇదే మొదటిసారి అని అధికారులు చెబుతున్నారు. మిల్లింగ్‌లో సన్న ధాన్యానికే అధిక ప్రాధాన్యమిస్తున్నారు. రేషన్‌కార్డుదారులకు పంపిణీ చేసేందుకు రేవంత్ సర్కార్ ఈ సన్న బియ్యాన్ని తీసుకుంటోంది. వడ్ల సీఎంఆర్ ఫిబ్రవరి 20 వరకు 22 శాతం పూర్తయ్యింది. మొత్తం 7.90 లక్షల టన్నుల బియ్యం రాగా.. ఇందులో 5.37 లక్షల టన్నుల బియ్యం సన్న రకంగా అధికారులు తెలిపారు. ఈ సన్న బియ్యాన్ని రేషన్ కార్డుల ద్వారా పేదలకు పంపిణీ చేయనున్నారు. ఈ ఏడాది ఉగాది నుంచి రేషన్ కార్డులపై సన్నబియ్యం ఇచ్చేందుకు సర్కార్ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. అదే జరిగితే పేదలు డబ్బులు పెట్టి బయట సన్నబియ్యం కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఉండదు.

# ముగియనున్న కుంభమేళ

(1వపేజీ తరువాయి)వచ్చారు. ప్రధాని మోదీతో సహా రాజకీయ, సినీ, క్రీడాలతోపాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పుణ్య స్నానం ఆచరించారు. 2025, జనవరి 13వ తేదీన ఈ మహాకుంభమేళ ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఇంకోవైపు మౌని అమవాస్య సందర్భంగా జనవరి 30వ తేదీన ప్రయాగ్ రాజ్‌లో పుణ్య స్నానం ఆచరించేందుకు కోట్లాది మంది భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో పదుల సంఖ్యలో భక్తులు మరణించగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై న్యాయ విచారణకు ఆదేశించింది.

అలాగే ప్రయాగ్ రాజ్‌లోని ఈ కుంభమేళకు హాజరయ్యేందుకు ఢిల్లీలోని రైల్వే స్టేషన్‌కు భారీ ఎత్తున యాత్రికులు చేరుకున్నారు. ఆ సమయంలో సైతం తొక్కిసలాట జరిగి.. పలువురు మరణించిన విషయం విధితమే. ఇక మహా శివరాత్రి కూడా కావడంతో.. దాదాపు కోటి మందికి పైగా భక్తులు అమృత స్నానం ఆచరించే అవకాశమున్నట్లు జిల్లా అధికారులు అంచనా వేస్తున్నారు.

**గిన్నిస్ రికార్డ్ దిశగా కుంభమేళా...** భక్తుల విషయంలో కాదు! చివరిరోజు కూడా కావడంతో తాకిడి ఎక్కువగానే ఉండొచ్చని చెబుతున్నారు. మరోపక్క.. గిన్నిస్ రికార్డ్ దిశగా ఇక్కడ ఓ కార్యక్రమం జరగనుంది. ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో జనవరి 13 నుంచి మహా కుంభమేళా జరుగుతున్న సంగతి తెలిసిందే. మానవ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో అన్నట్లుగా ఈ మహా కుంభమేళాకు ప్రపంచ వ్యాప్తంగా భక్తులు, పర్యాటకులు తరలి వస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పటివరకూ పవిత్ర త్రివేణి సంగమంలో సుమారు 60 కోట్ల మందికి పైగా పుణ్యస్నానాలు ఆచరించినట్లు చెబుతున్నారు. ఈ నెల 26వరకూ ఈ మహాకుంభమేళా కార్యక్రమం కొనసాగనున్న సంగతి తెలిసిందే. ఈ సమయంలో ఈ నెల 26న మహాశివరాత్రి పర్వదినం రావడంతో భక్తుల రాక మరింత ఎక్కువగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. దీంతో.. చివరిరోజు కూడా కావడంతో తాకిడి ఎక్కువగానే ఉండొచ్చని చెబుతున్నారు. మరోపక్క.. గిన్నిస్ రికార్డ్ దిశగా ఇక్కడ ఓ కార్యక్రమం జరగనుంది. ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న కుంభమేళాకు ప్రపంచ వ్యాప్తంగా భక్తులు పెద్దఎత్తున తరలివస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇప్పటివరకూ సుమారు 60 కోట్ల మందికి పైగా భక్తులు పవిత్ర త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది! ఈ నేపథ్యంలోనే గిన్నీస్ రికార్డ్ లక్ష్యంగా పారిశుధ్య కార్మికులు క్లీన్ డ్రైవ్ ను నిర్వహించారు. ఇందులో భాగంగా... సుమారు 15 వేల మంది కార్మికులు చీపురు పట్టి ఈ క్లీన్ డ్రైవ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు, ప్రయాగ్ రాజ్ మేయర్, మహా కుంభమేళా ప్రత్యేక ఈవో పర్యవేక్షించారు. రికార్డుకు సంబంధించిన తుది నివేదిక మూడు రోజుల్లో వెలువడనున్నట్లు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. కాగా... 2019లో ప్రయాగ్ రాజ్ లో జరిగిన కుంభమేళాలో 10వేల మంది పారిశుధ్య కార్మికులు క్లీన్ డ్రైవ్ కార్యక్రమంలో పాల్గొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈసారి 15వేల మంది పారిశుధ్య కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు!

# డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే ఏపీ అభివృద్ధి

(1వపేజీ తరువాయి)ఆలోచించాలన్నారు. ప్రతిపక్ష హోదా మేం ఇచ్చేది కాదు.. ప్రజలు ఇవ్వాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మా స్వార్థ ప్రయోజనాల కోసం తాము కలవ లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసమే కూటమిగా ఏర్పాడ్డామన్నారు. గత ప్రభుత్వ హయాంలో పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లు సైతం మూసివేశారని గుర్తు చేశారు. కానీ తాము 204 అన్న క్యాంటీన్లు పునః ప్రారంభించామన్నారు. హామీల అమలుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా వివరించారు. అలాగే హామీల అమలుకు చిత్తశుద్ధితో పని చేస్తున్నామన్నారు. పెన్షన్లను రూ.4 వేలకు పెంచామని.. అదే దివ్యాంగులకు పెన్షన్ రూ.6 వేలకు పెంచామని సీఎం చంద్రబాబు తెలిపారు. గత వైసీపీ పాలనలో గ్రోత్ రేట్ ఎలా తగ్గిందో స్లైడ్స్‌తో సోదాహరణగా సీఎం చంద్రబాబు వివరించారు. 2024-25లో 12.94 శాతం గ్రోత్ వచ్చిందన్నారు. వైసీపీకి ఎన్డీఏకు ఓ ఏడాది సంపదలో తేడా రూ. 62 వేల కోట్లని ఆయన పేర్కొన్నారు. రూ. 9,54,576 కోట్లు అప్పులు పెట్టారని తెలిపారు. గ్రోత్ రేట్‌ను డబుల్ చేయగలిగితే.. నాలుగున్నర రెట్ల ఆదాయం పెరుగుతోందని చెప్పారు. దేశంలో అత్యధి కంగా తలసరి ఆదాయం ఎక్కడా అంటే తెలంగాణలో అని తేలిందని సీఎం వెల్లడించారు.

## జోగి రమేశ్,దేవినేని అవినాష్‌లకు ముందస్తు బెయిల్

(1వపేజీ తరువాయి)సెక్యూరిటీ ఉన్న మాజీ సీఎం ఇంటిపై దాడి చేశారు. అంతేకాక ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టించారు. తెదేపా కార్యాలయంపై దాడిలో దేవినేని అవినాష్ ప్రధాన సూత్రధారి, పాత్రధారి, అవినాష్ దర్యాప్తునకు ఏమాత్రం సహకరించడం లేదు" అని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

ఈ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.. "మూడేళ్లుగా దర్యాప్తు జరపకుండా తాత్సారం చేశారు. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ను పూర్తిగా ఉల్లంఘించారు. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ నిందితులు పిటిషన్లు దాఖలు చేశారు. ఈ కేసులో జోక్యం చేసుకునేందుకు కారణాలు కనిపించలేదు. జోగి రమేశ్, దేవినేని అవినాష్ దేశం విడిచి వెళ్లొద్దు. వీరిద్దరూ దర్యాప్తునకు సహకరించాల్సిందే" అని సుప్రీంకోర్టు ఆదేశించింది.

## పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణ టాప్

(1వపేజీ తరువాయి)చెప్పారు. ఉన్నత విద్యపై ఫోకస్ చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో విద్యా సంస్థల ద్వారా పెద్ద సంఖ్యలో శాస్త్రవేత్తలు,సాంకేతిక నిపుణులను ఇంజినీర్లను ఆయా రంగాల్లో తయారు చేసిన ఘనత తెలంగాణకు దక్కుతుందని చెప్పారు

. డ్రైపోర్టుల నిర్మాణం వేగవంతం.. తెలంగాణ భూ పరివేష్టిత రాష్ట్రమని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ఒక మెగా డ్రై పోర్టును అభివృద్ధి చేసి.. ఇక్కడి నుంచి ఏపీలోని సీ పోర్ట్‌కు అనుసంధానం ఉండేలా ప్రత్యేక రైలు,రోడ్డు రవాణా సదుపాయాలు మెరుగుపరుస్తామన్నా రు. అమెరికాకు చెందిన యాంజెన్ కంపెనీ హైదరాబాదు కేంద్రంగా తన కార్యకలాపాలను విస్తరించిందని చెప్పిన రేవంత్ రెడ్డి.. లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ ప్రభుత్వానికి ఉన్న కమిట్‌మెంట్‌కు ఇదే నిదర్శనమని పేర్కొన్నారు.

## అంతా బురదమయం!

(1వపేజీ తరువాయి)ప్రభుత్వాల ఆదేశాలతో సొరంగంలో చిక్కుకున్న ఇంజినీర్లు, కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చేందుకు సైన్యం, నౌకాదళం సహా ఇతర సహాయక బృందాలు అహర్నిశలు శ్రమిస్తున్నాయి. సొరంగంలో పెరుగుతున్న బురద ప్రవాహంతో సహాయక చర్యలకు ఆటం కం కలుగుతోంది. పైకప్పు పూర్తిగా విరిగి పడటంతో డ్రిల్లింగ్ చేసే టన్నెల్ బోరింగ్ మెషీన్ భాగాలు చెల్లాచెదురుగా పడిపోయాయి. ఎన్‌జీఆర్ఐ, జియోలాజికల్ సర్వే నిపుణులను రప్పిస్తున్న అధికారులు టన్నెల్ బోరింగ్ మెషిన్‌ను తొలగిస్తే పైకప్పు మరింత కూలే ప్రమాదం ఉందని అధికారులు భావిస్తున్నారు. దీంతో అక్కడి పరిస్థితులను అంచనా వేసేం దుకు ఎన్‌జీఆర్ఐ, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా నుండి నిపుణులను రప్పిస్తున్నారు. సొరంగం నుంచి వస్తున్న బురద నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించారు. ఊటల ద్వారా ఏర్పడిన నీటిని భారీ మోటర్లతో పంపింగ్ చేసున్నారు.

## స్కూళ్లలో తెలుగు తప్పనిసరి

(1వపేజీ తరువాయి)కొందరు ఉన్నారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం తాజాగా తెలుగు భాష విషయంలో ఒక సంచలన నిర్ణయం తీసుకుంది. తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరిగా బోధించాలని ప్రభుత్వం నిర్ణయం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాఠశాలలలో తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరిగా బోధించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సిబిఎస్‌సి, ఐసిఎస్సి, ఐబి సహా ఇతర బోర్డు పాఠశాలలలో కూడా తెలుగును తప్పనిసరిగా బోధించాలని ఆదేశాలు జారీ చేసింది. ఇక తొమ్మిదవ తరగతి వారికి 2025 2026 విద్యా సంవత్సరం నుంచి అమలు చేసేలా చూడాలని విద్యాశాఖకు సూచనలు కూడా చేసింది. అమలుకు నిర్ణయం పదో తరగతికి 2026 - 2027 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయాలని ఉత్తర్వులలో పేర్కొంది. ఈ మేరకు విద్యాశాఖకు మార్గదర్శకాలను జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వం. ఇక ఈ నిర్ణయంతో తప్పనిసరిగా ప్రతి ఒక్కరు తెలుగు చదవాలని చెప్పడంతో తెలుగు భాషకు కొంత జవసత్వాలు వచ్చే అవకాశం ఉందని తెలుగు పండితులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## టీడీపీలోకి తీన్మార్ మల్లన్న.!?

(1వపేజీ తరువాయి)చేస్తూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ పరిణామాలు ఆయన భవిష్యత్తు రాజకీయ ప్రయాణంపై అనేక అనుమానాలను రేకెత్తిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఈ విషయంలో తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీసు కూడా జారీ చేసింది. దీంతో, ఆయన తదుపరి రాజకీయ అడుగులు ఎటువైపు ఉంటాయన్నది హాట్ టాపిక్‌గా మారింది. టీడీపీ వ్యూహకర్త ఎంట్రీ.. తీన్మార్ మల్లన్నకు ఆహ్వానం? ఇటీవల, తెలంగాణలో తెలుగు దేశం పార్టీ (టీటీడీపీ) తన రాజకీయ పునరుద్ధరణ కోసం వ్యూహాలను సిద్ధం చేస్తోందని విశ్వసనీయ సమాచారం. ప్రత్యేకించి బీసీ వర్గాలపై టీడీపీ దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది. గతంలో బీసీ నాయకుడు ఆర్. కృష్ణయ్యను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించినా.. ఆ వ్యూహం పెద్దగా ఫలించలేదు. ఇప్పుడు అదే తరహాలో బీసీ నేత తీన్మార్ మల్లన్నను తెలంగాణ టీడీపీ పగ్గాలు అప్పగించాలని టీడీపీ వ్యూహకర్త రాబిన్ శర్మ ఆలోచిస్తున్నట్టు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. తెలంగాణలో బీసీ ఉద్యమం మరోసారి ఊపందుకోవచ్చనే అంచనాలు ఉన్నాయి. ఈ క్రమంలో బీసీ ఓటర్లను ఆకర్షించేందుకు టీడీపీ ప్రత్యేక వ్యూహాన్ని రచిస్తోంది. బీసీ వర్గాల్లో టీడీపీకి కొంతమేర సానుభూతి ఉండటం, అదే అదనుగా తీసుకుని మల్లన్నకు ముఖ్యమంత్రి అభ్యర్థిత్వం ఇవ్వాలనే ఆలోచన కూడా హైకమాండ్ పరిశీలనలో ఉన్నట్టు సమాచారం. ఇది ఎంత వరకు నిజం అన్నది రాబోయే రోజుల్లో తేలనుంది. - తీన్మార్ మల్లన్న రాజకీయ భవిష్యత్తుపై ఉత్కంఠ.తీన్మార్ మల్లన్న కాంగ్రెస్‌లో కొనసాగుతారా? లేదా కొత్త పార్టీ స్థాపిస్తారా? లేక టీడీపీలో చేరి భవిష్యత్తు రాజకీయ ప్రయాణం సాగిస్తారా? అన్నది ఆసక్తికరంగా మారింది. ఒకవేళ మల్లన్న టీడీపీలో చేరితే అది తెలంగాణ రాజకీయ సమీకరణాలను మార్చే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఎందుకంటే ఏపీలో అధికారంలో ఉన్న టీడీపీకి తెలంగాణలో బలపడేందుకు కావాల్సిన ఆర్థిక వనరులు, పరపతి, బలం ఉంది. సో తీన్మార్ మల్లన్న ఓకే అంటే మాత్రం తెలంగాణలోనూ టీడీపీ బలోపేతం అవుతుంది.

## కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయం స్వాధీనం

(1వపేజీ తరువాయి)నిర్మల్ కోర్టు సంచలన తీర్పు.. కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయం స్వాధీనం చేసుకోవాలని ఆదేశం నిర్మల్ కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. నిర్మల్ కలెక్టర్, ఆర్డీవో ఆఫీసులను స్వాధీనం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ సంచలన తీర్పు వెల్లడించారు. భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించడంలో కలెక్టర్, ఆర్డీవో జాప్యం చేసిన నేపథ్యంలో నిర్మల్ కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది.

## కొత్త బిల్లుతో టెన్షన్

(1వపేజీ తరువాయి)మగ రాజకీయ నేతలకు కొత్త టెన్షన్.. ఇంట బయట రెచ్చగొట్టిస్తున్న కొత్త బిల్లు..!

అసలు ఏ నియోజకవర్గం మహిళలకు రిజర్వ్ అవుతుందో తెలియని పరిస్థితుల్లోనే ఇన్ని టెన్షన్స్ ఉంటే... రిజర్వేషన్ అమల్లోకి వచ్చేనాటికి ఎంతమంది రాజకీయ నాయకులు పొలిటికల్ స్క్రీన్ పైనుంచి మాయం అవుతారో చూడాలి. ఇదంతా ఒక్క ఎత్తు అయితే ఇప్పటికే ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్న మహిళ నేతలకు ఇది ఒక వరంగా మారనుంది.

మగ రాజకీయ నేతలకు కొత్త టెన్షన్.. ఇంట బయట రెచ్చగొట్టిస్తున్న కొత్త బిల్లు..!

## పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరిన తిరుపతి, ఒంగోలు వైసీపీ కార్పొరేటర్లు

ఒంగోలు-నవభూమి: వైసీపీకి భారీ ఎదురుదెబ్బలు తగిలాయి. ఒంగోలు, తిరుపతి నగరపాలక సంస్థలకు చెందిన వైసీపీ కార్పొరేటర్లు నేడు పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఒంగోలుకు చెందిన 20 మంది కార్పొరేటర్లు బాలినేని శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో పవన్ చేతుల మీదుగా జనసేన కండువాలు కప్పుకున్నారు. వారికి పవన్ జనసేన పార్టీలోకి సాదర స్వాగతం పలికారు. ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ లో గతంలో వైసీపీకి 43 మంది సభ్యుల బలం ఉంటే... ఇప్పుడది నాలుగుకి పడిపోయింది. ఇంతకుముందే మేయర్, డిప్యూటీ మేయర్ సహా 19 మంది కార్పొరేటర్లు జనసేనలో చేరారు. ఇప్పుడు మరో 20 మంది జనసేనలోకి రావడంతో ఒంగోలు కార్పొరేషన్ లో వైసీపీ ఉనికి నామమాత్రంనే ఉంది. ఇవాళ జరిగిన కార్యక్రమంలో బాలినేని శ్రీనివాసరెడ్డి తనయుడు బాలినేని ప్రణీత్ కూడా జనసేన పార్టీ కండువా కప్పుకున్నారు. ఇక, తిరుపతి జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు నేతృత్వంలో తిరుపతి కార్పొరేటర్లు కూడా పెద్ద సంఖ్యలో జనసేన పార్టీలోకి వచ్చారు. వారికి పవన్ కల్యాణ్ జనసేన కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.



## మహాకుంభమేళాలో గిన్నిస్ రికార్డు లక్ష్యంగా.. పారిశుద్ధ్య కార్మికుల క్లీన్ డ్రైవ్



**ప్రయాగ్‌రాజ్-నవభూమి:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ లో జరుగుతున్న ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం మహాకుంభమేళా చివరి దశకు చేరింది. రేపటితో ఈ మహాకుంభమేళా ముగియనుంది. ఈ నేపథ్యంలో పెద్ద సంఖ్యలో భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు తరలివెళ్తున్నారు. ఇదే సమయంలో గిన్నిస్ రికార్డు లక్ష్యంగా పారిశుద్ధ్య కార్మికులు కుంభమేళా ప్రాంతంలో క్లీన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.సుమారు 15,000 మంది పారిశుద్ధ్య కార్మికులు ఇక్కడ నాలుగు జోన్లలో క్లీన్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా చీపురుపట్టి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమాన్ని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్(%+బఱఅఅవంం ఔశీతీశ్రీ=వషతీశ్రీ%) రికార్డ్స్ ప్రతినిధులు, ప్రయాగ్‌రాజ్ మేయర్ గణేశ్ కేసర్వాని, మహాకుంభ్ ప్రత్యేక ఈవో ఆకాంక్ష రాణా పర్యవేక్షించారు. ఈ రికార్డుకు సంబంధించిన వివరాలను మూడు రోజుల్లో వెల్లడించనున్నట్లు గిన్నిస్ రికార్డు ప్రతినిధులు తెలిపారు. కాగా, 2019లో ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన కుంభమేళాలో 10 వేల మంది పారిశుద్ధ్య కార్మికులు పాల్గొని గిన్నిస్ రికార్డులో చోటు దక్కించుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ రికార్డును బ్రేక్ చేయబోతున్నారు.కాగా, పౌష్ పూర్ణిమ సందర్భంగా జనవరి 13న ప్రారంభమైన ఈ మహాకుంభమేళా.. ఫిబ్రవరి 26న శివరాత్రితో ముగియనుంది. దాదాపు 45 రోజుల పాటు సాగే ఈ కుంభమేళాకు ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు కోట్లాదిగా తరలివస్తున్నారు.

## భక్తుల రద్దీతో కుంభమేళాలో మరోసారి ఆంక్షలు



**ప్రయాగ్‌రాజ్-నవభూమి:**ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు దేశం నలుమూలల నుంచే కాకుండా విదేశాల నుంచి సైతం అనేక మంది ప్రముఖులు వచ్చి పుణ్య స్నానాలు ఆచరించారు. రేపటితో కుంభమేళా ముగుస్తుండగా.. భక్తుల సంఖ్య మరింత పెరిగింది. రేపే మహాశివరాత్రి పర్వదినం కావడం, అందులో కుంభమేళా చివరి రోజు కావడంతో.. అంతా స్నానాలు ఆచరించాలని చూస్తున్నారు. ఈక్రమంలోనే భక్తుల రద్దీ ఎక్కువ కాగా.. ప్రయాగ్‌రాజ్‌లో సీపీ కుంభమేళా ప్రాంతాన్ని నో వెహికల్ జోన్‌గా ప్రకటించారు. ఫిబ్రవరి 25వ తేదీ సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆ నింబధనలు అమల్లోకి వస్తాయన్నారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.జనవరి 13వ తేదీన ప్రారంభం అయిన మహా కుంభమేళా రేపటితో ముగియబోతుంది. ఇప్పటికే 60 కోట్లకు పైగా భక్తులు ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు వచ్చి గంగ, యమున, సరస్వతీ నదులు కలిసే త్రివేణీ సంగమం వద్ద పుణ్య స్నానాలు ఆచరించగా.. చివరి రోజు మరింత ఎక్కువ మంది రాబోతున్నట్లు తెలుస్తోంది. రేపే చివరి రోజు కావడం.. అందులోనూ మహాశివరాత్రి వస్తుండడంతో భక్తులు ఎక్కువగా ప్రయాగ్‌రాజ్ చేరుకుంటున్నారు. ఈ విషయం గుర్తించిన యూపీ సర్కారు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరక్కుండా ఉండేందుకు తగిన ఏర్పాట్లు చేస్తోంది.ముఖ్యంగా ఈరోజు సాయంత్రం నాలుగు గంటల నుంచి కుంభమేళా ప్రాంతాన్ని నో వెహికల్ జోన్‌గా మారుస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. సాయంత్రం 6 గంటల నుంచి ఈ ఆంక్షలు ప్రయాగ్‌రాజ్ మొత్తం అమల్లో ఉంటాయని కూడా వివరించారు. స్థానికుల కోసం నిత్యావసరాలను తీసుకొచ్చే వాహనాలను మాత్రమే అనుమతిస్తామని వెల్లడించారు. అంతేకాకుండా చివరి రోజు కుంభమేళాకు వచ్చే భక్తులు అందరికీ ఉచితంగా ఆహారం, వైద్య సదుపాయాలను అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని స్పష్టం చేశారు.అయితే భక్తులు అందరూ.. అధికారులకు సహకరించాలని, ఎలాంటి సమస్యా ఉత్పన్నం కాకుండా ఉండాలంటే సమీపంగా ఉన్న ఘాట్ల వద్దే పుణ్య స్నానాలు ఆచరించాలని తెలిపారు. అలాగే కుంభమేళాకు వచ్చే రోడ్లన్నీ వాహనాలతో నిండిపోగా.. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు 40 పోలీసు బృందాలు రంగంలోకి దిగాయన్నారు. ప్రయాగ్‌రాజ్‌ను కలిపే మొత్తం 7 ప్రధాన రహదారుల్లో అదనపు డైరెక్టర్ జనరల్, ఇన్‌స్పెక్టర్ జనరల్ స్థాయి అధికారులు విధులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

## చికెన్ గున్యా వ్యాక్సిన్ తయారీకి.. బవేరియన్ నార్డిక్ కంపెనీతో బయోలాజికల్-ఈ ఒప్పందం.. కొత్తగా 300 ఉద్యోగాలు



**హైదరాబాద్ - నవభూమి:** చికెన్ గున్యా వ్యాధి నివారణ కోసం బయోలాజికల్-ఈ(ఫార్మా సంస్థ నడుం బిగించింది. దీనిలో భాగంగా ఆ వ్యాక్సిన్ తయారీకి సిద్ధమైంది. ఈ నేపథ్యంలో బవేరియన్ నార్డిక్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకున్నది. పేద, మధ్య తరగతి ఆదాయం ఉన్న దేశాలకు.. చికెన్ గున్యా వ్యాక్సిన్‌ను అందించాలన్న ఉద్దేశంతో ఈ ప్రాజెక్టు చేపడుతున్నారు. బవేరియన్ కంపెనీతో కుదిరిన వ్యూహాత్మక ఒప్పందంపై .. హైదరాబాద్‌కు చెందిన బయోలాజికల్ కంపెనీ పత్రికా ప్రకటనలో పేర్కొన్నది. ఒప్పందంలో భాగంగా తొలుత టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ జరగనున్నది. ఆ తర్వాత వ్యాక్సిన్ ఉత్పత్తి ప్రక్రియ జరుగుతుంది. దిగువ, మధ్య ఆదాయ దేశాలకు వ్యాక్సిన్ సరఫరా చేయాలన్న టార్గెట్‌తో రెండు ఫార్మాల కంపెనీలు డీల్ చేసుకున్నాయి.

టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ తర్వాత.. రెగ్యులేటరీ ఆమోదం కోసం కంపెనీ ప్రయత్నించనున్నది. ఆ తర్వాత కమర్షియల్‌గా చికెన్ గున్యా వ్యాక్సిన్‌ను ఉత్పత్తి చేస్తారు. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో ఉన్న ఉత్పత్తి కేంద్రంలోనే వ్యాక్సిన్ తయారీ జరగనున్నది. బయోలాజికల్-ఈ సంస్థ దీని ద్వారా కొత్తగా 300 కొత్త ఉద్యోగాలను కల్పించనున్నది. చికెన్ గున్యా వ్యాక్సిన్‌ను ప్రపంచ దేశాలకు అందించాలన్న ఉద్దేశంతో ప్రాజెక్టును చేపట్టినట్లు బీఈ వెల్లడించింది. అమెరికాలో చికున్ గునియా వ్యాక్సిన్‌కు ఆమోదం దక్కింది. 12 ఏళ్ల వయసు పిల్లలు కూడా అక్కడ ఆ వ్యాక్సిన్ ఇస్తున్నారు.బవేరియన్ నార్డిక్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకోవడం సంతోషంగా ఉన్నట్లు బయోలాజికల్ ఈ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మహిమా ధాట్ల తెలిపారు. దిగువ, మధ్య ఆదాయ దేశాల ప్రజలకు చికెన్ గున్యా వ్యాక్సిన్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. వ్యాక్సిన్ ఉత్పత్తి విధానం, సక్సెస్‌ఫుల్ ట్రాక్ రికార్డు వల్ల.. బవేరియన్ నార్డిక్ కంపెనీతో ఒప్పందం కుదర్చినట్లు ఆమె తెలిపారు. తమ కంపెనీ వద్ద ఉన్న అడ్వాన్స్‌డ్, నిష్ణాత తయారీ టెక్నాలజీతో.. పేద దేశాల ప్రజలకు వ్యాక్సిన్‌ను అందించనున్నట్లు ఆమె వెల్లడించారు. తమ ప్రయత్నం ద్వారా ప్రపంచవ్యాప్తంగా చికెన్ గున్యా వ్యాధి నియంత్రణలోకి వస్తుందని, తద్వారా ప్రజా ఆరోగ్య వ్యవస్థ బలపడుతుందని ఆశిస్తున్నట్లు మహిమ పేర్కొన్నారు. చికెన్ గున్యా వ్యాక్సిన్‌కు గ్లోబల్ యాక్సెస్ దక్కేందుకు.. బీఈతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు బవేరియన్ నార్డిక్ కంపెనీ సీఈవో పౌల్ చాప్లిన్ తెలిపారు.చిక్ వీఎల్‌పీ పేరుతో వ్యాక్సిన్ రూపొందిస్తున్నారు. దీన్నే వీఎల్పీ రికాంబినాంట్ ప్రోటీన్ వ్యాక్సిన్‌గా పిలుస్తారు. చికెన్ గున్యా వైరస్‌ను ఆ ప్రోటీన్ వ్యాక్సిన్ అదుపులోకి తీసుకువస్తుంది. 12 ఏళ్లు దాటిన వారికి ఈ వ్యాక్సిన్ ఇస్తారు. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే అమెరికాకు చెందిన ఎఫ్‌డీఏ విమ్‌కునియా(చిక్ వీఎల్‌పీ) వ్యాక్సిన్‌కు ఆమోదం తెలిపింది. రెండు దశల్లో జరిగిన క్లినికల్ ట్రయల్స్ తర్వాత ఆ వ్యాక్సిన్‌కు క్లియరెన్స్ ఇచ్చారు.

## కాంగ్రెస్ రూ.18 కోట్ల రుణమాఫీ పోస్ట్

### బాలీవుడ్ నటి ప్రీతి జింటా దిమ్మదిరిగే కౌంటర్



**న్యూఢిల్లీ-నవభూమి:**కాంగ్రెస్ పార్టీపై బాలీవుడ్ హీరోయిన్, ఐపీఎల్‌లో పంజాబ్ జట్టు సహ యజమాని ప్రీతి జింటా (%ూతీవఙఎ అఱఅ%) తీవ్రంగా మండిపడ్డారు. తన సోషల్ మీడియా అకౌంట్లను బీజేపీకి అప్పగించినందుకు ఓ బ్యాంకులో ఆమె తీసుకున్న కోట్ల రుణంం మాఫీ అయ్యిందని ఆరోపిస్తూ కేరళ కాంగ్రెస్ యూనిట్ ఎక్స్ (ట్విట్టర్)లో ఓ పోస్ట్ పెట్టింది. న్యూఇండియా కో-ఆపరేటివ్ బ్యాంకులో ప్రీతి జింటా రూ.18 కోట్ల రుణం తీసుకున్నారని, ఆమె తన సోషల్ మీడియా ఖాతాలను బీజేపీకి అప్పగించడంతో ఆ మొత్తం మాఫీ అయ్యిందని, గత వారం ఆ బ్యాంకును మూసేయడంతో డిపాజిటర్లు రోడ్డునపడ్డారని కేరళ కాంగ్రెస్ విభాగం ఆరోపించింది.ఈ పోస్ట్‌పై నటి ప్రీతి జింటా స్పందిస్తూ.. కాంగ్రెస్ పార్టీకి దిమ్మదిరిగే కౌంటర్ ఇచ్చారు. 'సోషల్ మీడియా అకౌంట్లను తాను సొంతంగానే నిర్వహించుకుంటానని, ఎవరికీ వాటిని అప్పగించలేదని స్పష్టం చేశారు. ఇలాంటి తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటని ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. అంతేకాద**న్యూఢిల్లీ-నవభూమి**:, 10ఏ ళ్ల కిందటే ఆ బ్యాంకు నుంచి తాను తీసుకొన్న రుణాన్ని తిరిగి చెల్లించేశానని ఆమె వివరించారు."ఎక్స్‌లో కాంగ్రెస్ పార్టీ చేసిన పోస్ట్ చూసి విస్తుపోయాను.. నాకు ఎవరూ.. ఏ రుణాన్నీ మాఫీ చేయలేదు.. ఓ రాజకీయ పార్టీ నా పేరును వాడుకుని తప్పుడు సమాచారం ఎలా ప్రచారం చేస్తుంది? పదేళ్ల కిందట ఓ బ్యాంకు నుంచి రుణం తీసుకుని.. దానిని తిరిగి తీర్చేశాను.. వాస్తవం. తెలుసుకోకుండా అసత్య ప్రచారాలు చేయడం సిగ్గుచేటు.. భవిష్యత్తులో ఎటువంటి అపోహలు, అపార్థాలు రాకూడదనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ పెట్టిన పోస్ట్‌పై నేను స్పందిస్తున్నాను" అని ప్రీతిజింటా పేర్కొన్నారు.అటు, తాము చేసిన ఆరోపణలు ప్రీతి జింటా స్పష్టత ఇవ్వడంతో కాంగ్రెస్ పార్టీ తాము తప్పుడు పోస్ట్ చేసినట్టు అంగీకరించింది. 'ఇతర సెలబ్రిటీల మాదిరిగా కరుడగట్టిన ఐటీ విభాగాలకు అప్పగించకుండా మీ ఖాతాలను మీరే నిర్వహిస్తున్నట్టు తెలుసుకోవడం చాలా ఆనందంగా ఉంది.. మీడియా వార్తల ఆధారంగా మేము పోస్ట్ చేశాం.. మేము ఏదైనా తప్పు చేసుంటే దానిని ఒప్పుకుంటున్నాం' అని ట్వీట్ చేసింది.కాగా, మహారాష్ట్రలోని న్యూఇండియా కోఆపరేటివ్ బ్యాంక్ జనరల్ మేనేజర్, అకౌంట్స్ హెడ్ హితేష్ మెహతా రూ.122 కోట్ల బ్యాంకు సొమ్మును దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఆర్థిక నేరం ఆరోపణల కేసులో అరెస్టైన హితేశ్ ప్రస్తుతం ముంబయి పోలీసుల కస్టడీలో ఉన్నారు. ఈ క్రమంలో పంజాబ్ కింగ్స్ ఎలెవెన్ యజమాని ప్రీతి జింటాపై కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ ఆరోపణలు చేయడం గమనార్హం.

## పార్టీ మార్పు వార్తల వేళ.. కేంద్ర మంత్రి పియూష్ గోయల్‌తో సెల్ఫీ ఫొటో షేర్ చేసిన శశిథరూర్



**న్యూఢిల్లీ-నవభూమి:**కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ శశి థరూర్ హస్తం పార్టీకి గుడ్‌బై చెప్పే అవకాశాలు ఉన్నాయంటూ జోరుగా ప్రచారం జరుగుతోంది. పార్టీకి తన అవసరం లేదనుకుంటే చెప్పాలని.. తన ముందు చాలా ప్రత్యామ్నాయాలు ఉన్నాయంటూ ఆయన హైకమాండ్ కు సందేశం పంపడం రాజకీయ వర్గాల్లో తీవ్రంగా చర్చ నడుస్తోంది. ఆయన పార్టీ మారడం ఖాయం అంటూ మాట్లాడుకుంటున్నారు. ఈ క్రమంలో శశిథరూర్ తాజాగా పెట్టిన పోస్ట్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.కేంద్ర మంత్రి పియూష్ గోయల్ (తో సెల్ఫీ తీసుకున్న ఫొటోను శశిథరూర్ మంగళవారం ఉదయం ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ఆ ఫొటోలో బ్రిటీష్ వ్యాపార, వాణిజ్య శాఖ కార్యదర్శి జోనాథన్ రేనాల్డ్స్ కూడా ఉన్నారు. ఈ ఫొటో భారత్ యూకే వాణిజ్య ఒప్పందంపై చర్చ సందర్భంగా తీసుకున్నట్లు శశిథరూర్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు, కాంగ్రెస్ కార్యకర్తలు శశిథరూర్ బీజేపీలో చేరే అవకాశం ఉందంటూ మాట్లాడుకుంటున్నారు.ప్రధాని మోదీని, కేరళ లోని ఎల్డీఎఫ్ ప్రభుత్వాన్ని శశిథరూర్ పొగడటం వివాదాస్పదమైన విషయం తెలిసిందే. దీంతో ఆ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ శశిథరూర్‌పై గుర్రుగా ఉంది. ఈ నేపథ్యంలో శశిథరూర్ స్పందిస్తూ.. తాను ఇప్పటికీ పార్టీకి అందుబాటులోనే ఉన్నానని చెబుతూనే వార్నింగ్ ఇచ్చారు. తన అవసరం లేదని పార్టీ భావిస్తే తనకూ వేరే ఆప్షన్లు ఉన్నాయని హెచ్చరించారు. ఈ మేరకు 'ఐఈ మలయాళం' పాడ్‌కాస్ట్‌లో ఆయన మాట్లాడారు.'కేరళ కాంగ్రెస్‌లో నాయకత్వ శూన్యత ఉంది. ఈ విషయమై నా అభిప్రాయాలను పార్టీ ఇతర నేతలూ సమర్థించారు. కొత్త ఓటర్లను ఆకర్షించేందుకు కాంగ్రెస్ తన బేస్‌ను విస్తరించాల్సిన అవసరముంది. రాష్ట్ర నాయకత్వ రేసులో నేను అందరికంటే ముందున్నాను. కొన్ని సంస్థల పోల్‌లో ఈ విషయం స్పష్టమైంది. కాంగ్రెస్ తన ప్రాబల్యాన్ని విస్తరించకపోతే వచ్చే ఎన్నికల్లో మూడోసారి ప్రతిపక్షంలోనే కూర్చోవాల్సి వస్తుంద'ని స్పష్టం చేశారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని నరేంద్రమోదీ సమావేశం కావడాన్ని కూడా శశిథరూర్ ప్రశంసించారు. ఇది కూడా కాంగ్రెస్ పార్టీ నుంచి ఆయన విమర్శలు ఎదుర్కోవడానికి కారణమైంది. అయితే శశిథరూర్ మాత్రం తన వ్యాఖ్యలను సమర్థించుకున్నారు. రాష్ట్ర అభివృద్ధి గురించి తన అభిప్రాయాలను తెలియజేసే హక్కు తనకు ఉందని ఆయన చెప్పారు.'పార్టీ నేను కావాలని కోరుకుంటే పార్టీ కోసం పనిచేస్తా. వద్దనుకుంటే నేను చేసుకునే సొంత పనులు చాలా ఉన్నాయి. కాలం గడపడానికి నాకు ఎలాంటి వ్యాపకాలు లేవని మీరు అనుకోవద్దు. నాకు చాలా వ్యాపకాలు ఉన్నాయి. పుస్తకాలున్నాయి. ప్రసంగాలున్నాయి. నా స్పీచ్ కోసం ప్రపంచ దేశాల నుంచి ఆహ్వానాలు ఉన్నాయి.' అని శశిథరూర్ కాంగ్రెస్‌కు ఇచ్చిన సందేశంలో పేర్కొన్నారు.

## భారతీయులకు షాక్.. స్టడీ, వర్క్ వీసాలపై కెనడా కొత్త రూల్స్..!





**న్యూఢిల్లీ-నవభూమి:**వలసదారుల నిబంధనల్లో కెనడా ప్రభుత్వం భారీ మార్పులు తీసుకొచ్చింది. ఇమ్మిగ్రేషన్ అండ్ రెఫ్యూజీ ప్రొటెక్షన్ రెగ్యులేషన్స్ (ఐఆర్పీఆర్)పేరుతో రూపొందించిన సరికొత్త నిబంధనలు జనవరి 31 నుంచి అమల్లోకి వచ్చాయి. వీటి ద్వారా సరిహద్దుల్లోని అధికారులకు మరిన్ని అధికారాలు దఖలుపడ్డాయి. ఎలక్ట్రానిక్ ట్రావెల్ ఆథరైజేషన్స్ (ఈటీఏ), తాత్కాలిక నివాసా వీసా (టీఆర్‌వీ) వంటి డాక్యుమెంట్లను రద్దు చేసే అధికారం వీరికి ఉంటుంది. కెనడాకు విద్య, ఉద్యోగాలు, తాత్కాలిక బస కోసం వెళ్లే లక్షల మంది విదేశీయులు ముఖ్యంగా భారతీయులపై దీని ప్రభావం ఎక్కువగా ఉంటుంది. వివిధ కారణాలతో ఈటీఏ, టీఆర్వీ, వర్క్ పర్మిట్, స్టడీ పర్మిట్లను కెనడా ఇమ్మిగ్రేషన్, బోర్డర్ అధికారులు రద్దు చేయడానికి వీలుంటుంది.

తప్పుడు సమాచారం ఇవ్వడం, క్రిమినల్ రికార్డులు వంటి కారణాలను చూపి వీటిని రద్దు చేయవచ్చు. అంతేకదు, నిర్ణీత గడువు ముగిసిన తర్వాత కెనడా నుంచి వెళ్లిపోతానని వీసాదారు సంబంధిత అధికారికి నమ్మకం కలిగించేలా చెప్పలేకపోయినా రద్దు చేస్తారు. పర్మిట్లు రద్దయితే కెనడా నౌకాశ్రయాల్లోకి ప్రవేశించ కూడా అడ్డుకుని.. వెనక్కి పంపుతారు. అంతేకాదు, ఇప్పటికే చదువుతున్నా లేదా నివాసం ఉంటున్నా లేదా ఉద్యోగం చేస్తున్న వ్యక్తి పర్మిట్ రద్దయితే నిర్దిష్ట తేదీలోగా కెనడాను వీడాల్సి ఉంటుందని నోటీసు పంపుతారు.ఈ వర్గాలతో పాటు కెనడాకు పెద్ద సంఖ్యలో వెళ్లే భారతీయ పర్యాటకులకు వేర్వేరు కాల వ్యవధిలో తాత్కాలిక అనుమతులు ఉన్నాయి. గతేడాది మొదటి ఆరు నెలల్లో 3.6 లక్షలకు పైగా భారతీయులకు ట్రావెల్ వీసాలను కెనడా జారీ చేసింది. కెనడా అధికారులు విడుదల చేసిన సమాచారం ప్రకారం.. 2023 మొదటి ఆరు నెలల్లో 3.4 లక్షల మంది భారతీయ పర్యాటకులు ఆ దేశానికి వెళ్లారు. కొత్త నిబంధనలు వీరిపై కూడా ప్రభావం చూపనున్నాయి. అయితే, ఇప్పటికే పర్మిట్ల కోసం డబ్బు చెల్లించినవారి పరిస్థితి ఏంటి అనేది స్పష్టత లేదు.కాగా, కేవలం మూడు నెలల ముందు నవంబర్ 2024లో కెనడా స్టూడెంట్ డైరెక్ట్ స్ట్రీమ్ లేదా %ూణూ% వీసా ప్రోగ్రామ్‌ను ట్రూడో సర్కారు రద్దుచేసింది. ఈ ప్రోగ్రామ్ ద్వారా పెద్ద సంఖ్యలో భారతీయ విద్యార్థులు ప్రయోజనం పొందేవారు. విద్య కోసం ముందస్తు చెల్లింపులు చేసే వారికి దీని ద్వారా ప్రాధాన్యత కల్పించేవారు.

### తండ్రీ కొడుకులను తగులబెట్టిన కేసులో..

## మాజీ ఎంపీ సజ్జన్ కుమార్‌కు జీవితఖైదు





**న్యూఢిల్లీ-నవభూమి:**1984వ సంవత్సరంలో జరిగిన సిక్కు వ్యతిరేక అల్లర్లలో ఓ ఇద్దరు తండ్రీ కొడుకులను సజీవదహనం చేశారు. అయితే ఈ కేసులో కాంగ్రెస్ మాజీ ఎంపీ సజ్జన్ కుమార్‌ను ఇటీవలే ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు దోషిగా తేల్చింది. ఈక్రమంలోనే నేడు మరోసారి విచారణ చేపట్టి అతడికి జీవితఖైదు శిక్షను విధించింది. ఇప్పటికే ఓ కేసులో జీవితఖైదు శిక్ష పడగా జైల్లో ఉన్నసజ్జన్ కుమార్‌పై మరో రెండు కేసులు కూడా ఉన్నాయి. మొత్తం నాలుగు కేసుల్లో నిందితుడిగా ఉన్న ఇతడిని రెండు కేసుల్లో దోషిగా తేల్చారు. మరో రెండు కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఆ పూర్తి వివరాలు మీకోసం.1984వ సంవత్సరం అక్టోబర్ 31వ తేదీన అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ హత్యకు గురైన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఆమెను చంపింది సిక్కు వ్యక్తి కాగా.. కాంగ్రెస్ కార్యకర్తలు, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ మద్దతుదారులు అంతా ప్రతీకారంగా సిక్కులపై దాడులకు పాల్పడ్డారు. అనేక మందిని చంపేశారు. ఈక్రమంలోనే నవంబర్ 1వ తేదీన ఢిల్లీలోని సరస్వతీ విహార్ ప్రాంతంలో ఇద్దరు తండ్రీకొడుకులను సజీవ దహనం చేశారు.ముఖ్యంగా జస్వంత్ సింగ్, ఆయన కుమారుడు తరుణ్ దీప్ సింగ్ ఇంట్లో ఉండగా.. ఇంటిపై దాడి చేశారు. ఆపై ఇల్లును దోచేసి.. ఇంట్లో మనుషులను లాకే చేసి మరీ నిప్పు పెట్టారు. ఈ ఘటనలో తండ్రీకొడుకులు ఇద్దరూ సజీవ దహనం అయ్యారు.

అయితే ప్రమాద సమయంలో ఇంట్లో లేక ప్రాణాలతో బయటపడిన జస్వంత్ సింగ్ భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి.. కాంగ్రెస్ మాజీ ఎంపీ సజ్జన్ కుమార్‌ను అరెస్ట్ చేశారు. మొత్తం ఈయన నాలుగు కేసుల్లో నిందితుడిగా ఉండగా.. కోర్టులో హాజరుపరిచారు. ఇప్పటికే ఓ కేసులో దోషిగా తేలగా.. ఇతడికి జీవితఖైదు శిక్ష పడింది. ప్రస్తుతం సజ్జన్ కుమార్ తిహాడ్ జైల్లో శిక్షను కూడా అనుభవిస్తున్నారు.ఇదంతా ఇలా ఉండగా.. తండ్రీకుమారులు సజీవదహనం అయిన కేసుపై ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు విచారణ జరుపుతోంది. ఫిబ్రవరి 12వ తేదీనే ఈ కేసులో ఆయన్ను దోషిగా తేల్చిన న్యాయస్థానం నేడు శిక్షను ఖరారు చేసింది. జీవితఖైదును విధిస్తూ అతడికి షాక్ ఇచ్చింది. జస్వంత్ ఇంటిపై దారుణానికి పాల్పడ్డ అల్లరిమూకలో.. సజ్జన్ కుమార్ కేవలం ఓ సభ్యుడు కాదని చెప్పింది. ఆయనే ఈ గ్రూపుకు నాయకత్వం వహించారని వివరించింది. అతడు చేసిన నేరానికి గరిష్ఠ శిక్ష అయిన మరణదండను విధించాలని.. కానీ ఇప్పటికే శిక్ష అనుభవిస్తున్న అతడి సత్ప్రవర్తనను పరిగణలోకి తీసుకుని జీవితఖైదు విధిస్తున్నట్లు జస్టిస్ కావేరీ బవేజా వెల్లడించారు.

## త్రిభాషా సూత్రం తప్పు.. బీజేపీకి తమిళ నటి రాజీనామా



**చెన్నై- నవభూమి:** త్రిభాషా సూత్రం పై తమిళనాడుప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి మధ్య వార్ కొనసాగుతోంది. జాతీయ విద్యావిధానం -2020 ప్రకారం రాష్ట్రాలు తప్పనిసరిగా త్రిభాషా (హిందీ, ఇంగ్లిష్, ప్రాంతీయ భాష) సూత్రాన్ని అమలు చేయాలని కేంద్ర ఆదేశాలు జారీచేయడం.. ఆ ఆదేశాలను తమిళనాడు సర్కారు తిరస్కరించడం వివాదానికి కారణమైంది.జాతీయ విద్యావిధానం 2020 ప్రకారం పాఠశాలల్లో ఇంగ్లిష్, ప్రాంతీయ భాషతోపాటు హిందీ లాంగ్వేజ్‌ను కూడా తప్పనిసరి చేయాలని కేంద్రం ఆదేశించింది. అయితే హిందీ భాషను ప్రవేశపెట్టేందుకు తమిళనాడు సర్కారు ససేమిరా అంటోంది. అది భవిష్యత్తులో తమిళభాషను మరుగున పడేస్తుందని వాదిస్తోంది. హిందీ కారణంగానే ఉత్తరాదిలో ప్రాంతీయ భాషల పరిధి తగ్గిందని చెబుతోంది.అయితే తమిళ సర్కారు వాదనను కేంద్ర ఖండిస్తోంది. స్టాలిన్ ప్రభుత్వ వాదనలో పసలేదని అంటోంది. విద్యార్థులకు అదనంగా మరో భాషను నేర్పడంవల్ల నష్టం ఏముంటుందని ప్రశ్నిస్తోంది. త్రిభాషా సూత్రాన్ని అమలు చేయని రాష్ట్రాలకు విద్యానిధులు అందజేయబోమని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో తమిళనాడుకు చెందిన నటి, బీజేపీ నాయకురాలు రంజనా నచియార్ ఆ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. త్రిభాషా సూత్రాన్ని అమలు చేయాలని బలవంతపెట్టడం తప్పని, తమిళ భాష ప్రభను తగ్గించే ఆ సూత్రానికి తాను వ్యతిరేకమని ఆమె చెప్పారు. ఈ విషయంలో కేంద్రం నిర్ణయాన్ని నిరసిస్తూ తాను బీజేపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని ప్రకటించారు.

## పంజాబ్‌లో ఎన్‌కౌంటర్.. దుండగుల కాళ్లలోకి దూసుకెళ్లిన పోలీస్ బుల్లెట్‌లు..



**న్యూఢిల్లీ-నవభూమి:** పంజాబ్ లో పోలీసులకు, దుండగుల కు మధ్య ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఈ కాల్పుల్లో దుండుగులిద్దరికీ బుల్లెట్ గాయాలయ్యాయి. అనంతరం పోలీసులు ఆ ఇద్దరినీ అదుపులోకి తీసుకుని ముందుగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం నిందితులకు చికిత్స కొనసాగుతోందని, ఘటనపై కేసు నమోదు చేసి తుదపరి దర్యాప్తు చేపడుతామని పోలీసులు తెలిపారు.వివరాల్లోకి వెళ్తే.. పంజాబ్ రాష్ట్రం తారన్ తరన్ జిల్లాలో ఇటీవల చోటుచేసుకున్న రెండు వేర్వేరు కాల్పుల ఘటనల్లో నిందితులుగా ఉన్న దుండగుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ క్రమంలో ఖేమ్ కరన్ ఏరియాలో పోలీసులకు నిందితులు తారసపడ్డారు. దాంతో పోలీసులు వారిని లొంగిపోవాలని హెచ్చరించగా.. దుండగులు పోలీసులపై కాల్పులు జరుపుతూ బైక్‌పై పారిపోయేందుకు ప్రయత్నించారు.దాంతో పోలీసులు ఆ దుండగులను సినీ ఫక్కీలో వెంబడిస్తూ కాల్పులు జరిపారు. దుండగుల కాళ్లపై గురిపెట్టి కాల్చారు. దాంతో ఇద్దరి కాళ్లలోకి పోలీస్ బుల్లెట్‌లు దూసుకెళ్లాయి. దాంతో బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కన పడిపోయారు. అనంతరం పోలీసులు నిందితులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. చికిత్స అనంతరం నిందితులను కోర్టులో హాజరుపర్చనున్నారు.

## సీబీఎస్ఈ స్కూళ్లు ఎందుకు నడుపుతున్నారు..?

### సీఎం స్టాలిన్‌ను ప్రశ్నించిన తమిళిసై



**చెన్నై- నవభూమి:** హిందీ భాష వివాదంపై తమిళనాడు సీఎం స్టాలిన్‌ను బీజేపీ నేత సౌందర్యరాజన్‌నిలదీశారు. తిరుచీ రైల్వే స్టేషన్‌లో జరిగిన సైన్‌బోర్డు ఘటనను ఆమె ఖండించారు. డీఎంకే కార్యకర్తల ప్రవర్తను వ్యతిరేకిస్తున్నట్లు ఆమె చెప్పారు. ప్రజా ఆస్తులను ధ్వంసం చేయడం కరెక్టుకాదన్నారు. ఉత్తరాది రాష్ట్రాల నుంచి కూడా రాష్ట్రానికి జనం వస్తున్నారని, సైన్‌బోర్డుపై ఉన్న హిందీ భాషను తుడిచి వేయాల్సిన అవసరం ఏమివచ్చిందని ఆమె ప్రశ్నించారు.మంత్రుల పిల్లలు, మనవళ్లు, మనవరాళ్లు అందరూ సీబీఎస్ఈ స్కూళ్లలో చదువుతున్నారని, వాళ్లు మూడు భాషలను నేర్చుకుంటున్నారని, సీఎం స్టాలిన్‌కు ఓపెన్ సవాల్ చేస్తున్నానని, మీ పిల్లలు, మీ మంత్రుల కుటుంబాలకు చెందిన పిల్లలు ఎంత మంది కేవలం రెండు భాషలు మాత్రమే నేర్చుకుంటున్నారని ఆమె ప్రశ్నించారు.ఎందుకు మీ మంత్రులు, మీ కుటుంబసభ్యులు సీబీఎస్ఈ స్కూళ్లను నడిపిస్తున్నారని తమిళిసై అడిగారు. ప్రజల ఆసక్తిని ఎందుకు రాజకీయం చేస్తున్నారని అడిగారు. పంజాబ్, వారణాసికి మన పిల్లలు వెళ్లినప్పుడు, అక్కడ కమ్యూనికేషన్ సమస్య వచ్చిందని, తమిళనాడులో అనేక సమస్యలు ఉన్నాయని, వాటిని కప్పిపుచ్చేందుకు భాషపై ఎందుకు డీఎంకే రాజకీయం చేస్తుందని బీజేపీ నేత తమిళిసై ప్రశ్నించారు.

## తేజస్ ఆలస్యంపై ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు


**న్యూఢిల్లీ-నవభూమి:** తేజస్ యుద్ధవిమానాల తయారీలో ఆలస్యానికి కారణాలను గుర్తించి, పరిష్కారాలను సూచించేందుకు రక్షణ శాఖ ఐదుగురు సభ్యులతో ఉన్నతస్థాయి కమిటీని నియమించింది. రక్షణశాఖ కార్యదర్శి రాజేశ్‌కుమార్ సింగ్ ఈ కమిటీకి నేతృత్వం వహిస్తారు. తేజస్ యుద్ధ విమానాలను హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్(హాల్) తయారు చేస్తున్న విషయం తెలిసిందే..! ఇటీవల భారత వాయుసేన చీఫ్ ఎయిర్ మార్షల్ ఏపీ సింగ్ హాల్ తీరుపై బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేశారు.

## పాక్‌లో విదేశీయుల కిడ్నాపనకు ఉగ్ర యత్నాలు





**న్యూఢిల్లీ-నవభూమి:**పాకిస్థాన్ వేదికగా జరుగుతున్న ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లను వీక్షించేందుకు వచ్చే విదేశీ పర్యాటకులకు ఉగ్రవాదుల నుంచి ముప్పు పొంచి ఉందని ఆ దేశ ఇంటెలిజెన్స్ విభాగం హెచ్చరించింది. ఇస్లామిక్ స్టేట్ ఖొరాసాన్ ప్రావిన్స్ (ఐఎసకేపీ) సంస్థ విదేశీ అతిథులను కిడ్నాప్ చేసి డబ్బులు డిమాండ్ చేసే ప్రమాదముందని వెల్లడించింది. ముఖ్యంగా చైనీయులు, అరబ్ జాతీయులను లక్ష్యంగా చేసుకోవచ్చని తెలిపింది. ఐఎసకేపీకి చెందిన వ్యక్తులు నగర శివార్లలో ఇళ్లను అద్దెకు తీసుకుని... సీసీ కెమెరాలు లేని ప్రాంతాల్లో రిక్షా, బైకులు మాత్రమే వెళ్లే చోట విదేశీయుల కిడ్నాపలకు ప్లాన్ చేస్తున్నారని పేర్కొంది. ఇటు అఫ్గనిస్థాన్ నిఘా విభాగం (జీడీఐ) కూడా ఐఎసకేపీ దాడులు తెగబడే ప్రమాదముందని అధికారులను అప్రమత్తం చేసింది.



## రిజర్వేషన్లే సామాజిక న్యాయ మార్గమా?

ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించాలన్నది ఒక తప్పుడు ఆలోచన కాదు. ముస్లింల శ్రేయస్సుకు సానుకూల చర్య తక్షణమే తప్పనిసరిగా చేపట్టవలసి ఉన్నది... స్వీయ వైరుధ్యం కానప్పటికీ అసంగతంగా ఆలోచిస్తున్నవారుగా కనిపిం చవచ్చు. అయితే అది మీ తప్పు కాదు. వర్తమాన భారతదేశంలో సామాజిక న్యాయం గురించిన సంకుచితమైన భావనలే ఆ తప్పుడు ధోరణికి ఆస్కారమి స్తున్నాయి. తత్ఫలితంగా సానుకూల చర్య అనేది రిజర్వేషన్లకు అందునా ప్రభుత్వ విద్యా, ఉద్యోగ రంగాలలో సమానపదమై పోయింది. సామాజిక న్యాయం కోసం జరుగుతున్న పోరాటాలు అన్నీ కోటా లేదా ఉప కోటాకు వ్యతిరేకంగా పరిణమిస్తున్నాయి. ప్రతికూలతలు లేదా వివక్ష లేదా తీరని అవసరాలతో సతమతమవుతున్న సామాజిక సమూహాలన్నీ రిజర్వేషన్లను గట్టిగా కోరుతున్నాయి. మాజీ సైనికులు, లైంగిక మైనారిటీలు, నిర్వాసితులు మొదలైన బాధిత వర్గాలు రిజర్వేషన్లను డిమాండ్ చేస్తున్నాయి. రోగికి శస్త్రచికిత్స చేసేందుకు ఒక పెద్ద కత్తితో ఆపరేషన్ టేబుల్ వద్ద నిలబడిన సర్జన్‌లా భారత రాజ్య వ్యవస్థ ఉంది.మరి ముస్లిం మతస్థులు అందరికీ విద్యా ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్ సదుపాయం కల్పించాలన్న డిమాండ్ ఒకటి ఉండడంలో ఆశ్చర్యమేముంది? ముస్లింలను ఒక 'సామాజిక మత సమూహం'గా సచార్ కమిటీ నివేదిక (ఎస్‌సిఆర్) గుర్తించినప్పటి నుంచీ ఈ డిమాండ్ గట్టిగా వినిపిస్తోంది. ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించాలని సిఫారసు చేయనప్పటికీ వారు విద్యా రంగంలో బాగా వెనుకబడి ఉన్నారని, పైగా అపరిమితమైన ఆర్థిక ప్రతికూలతలనెదుర్కొం టున్నారని ఎస్‌సిఆర్ గుర్తించింది. ముస్లిం సమాజపు ఈ కఠోర వాస్తవాలను సమగ్రంగా గుర్తించిన మొట్ట మొదటి అధికారిక నివేదిక అది.ఇటీవల విడుదలైన ఒక నివేదిక సంప్రదాయ ఆలోచనా రీతులను దాటి భిన్నమైన కొత్త ఆలోచనలకు మనలను పురిగొల్పింది. **'Rethinking Affirmative Action For Muslims in Contemporary India** అన్న ఆ నివేదికను హిలాల్ అహ్మద్, మొహద్ సన్జీర్ ఆలం, నజిమా పర్వీన్‌లు రూపొందించారు. ముస్లింలకు రిజర్వేషన్ల విషయమై చర్చను ఈ నివేదిక మూడు విధాలుగా ముందుకు తీసుకు వెళ్లింది. తొలుత ముస్లింల శ్రేయస్సుకు సానుకూల చర్య తీసుకోవల్సిన అవ సరం ఎందుకు ఉన్నదో విపులంగా, సహేతుకంగా వాదించిందిబీ (2) ముస్లిం మతస్థులు అందరికీ రిజర్వేషన్ల సదుపాయం కల్పించడం మంచి ఆలోచన కాదని అంగీకరించిందిబీ (3) వివిధ ముస్లిం సామాజిక సమూహాలు ఎదుర్కొంటున్న వివిధ ప్రతికూల తలను తొలగించేందుకు పలు విధానాలను సూచించింది. ముస్లింల వెనుకబాటుతనం సమస్య పరిష్కారానికి ఒక సరైన ఆలోచనా చట్రాన్ని ఈ నివేదిక సమకూర్చిందనడంలో సందేహం లేదు. అది ప్రస్తావించిన అంశాలపై మరింత పరిశోధన అవశ్యం జరగవలసి ఉన్నది.భారతీయ సమాజం గురించి ప్రాథమిక అవగాహన ఉన్న వారందరికీ ఆ నివేదిక ప్రస్తావించిన మొదటి అంశం స్పష్టమే. ప్రస్తుత దేశ పాలకుల నుంచి ముప్పు ఎదుర్కొంటున్న మైనారిటీ మత వర్గం వారు మాత్రమే కాకుండా విద్య, ఆర్థిక రంగాలలో తీవ్ర ప్రతికూలతలతో సతమతమవుతున్న సామాజిక సమూహం కూడా ముస్లింలే. సచార్ కమిటీ నివేదిక నమోదు చేసిన వాస్తవాలను ఈ నివేదిక తాజాపరిచింది. సరికొత్త అధికారిక సమాచారం ఆధారంగా విద్యారంగంలో ముస్లింల పరిస్థితి దళితుల, గిరిజనుల స్థాయితో పోల్చదగినదిగా ఉన్నదని, ఆదాయం, సంపద విషయంలో ఇతర వెనుకబడిన వర్గాల (ఓబీసీ)తో తుల్యంగా ఉందని ఈ కొత్త నివేదిక వెల్లడించింది. విద్యారంగంలో యువ ముస్లింలు ఎదుర్కొంటున్న ప్రతికూలతలు వారి ఆర్థిక స్థితిగతుల లేదా తల్లిదండ్రుల విద్యాస్థాయితో సంబంధం లేనివి. కుటుంబ ఆదాయం, తల్లిదండ్రుల విద్యాస్థాయికి సంబంధించి సమస్థాయిలో ఉన్న ముస్లింలతో పోల్చినప్పుడు 'అగ్రకుల' హిందువులు రెట్టింపు సంఖ్యలో ఉన్నత విద్యను పొందతున్నారని, ప్రైవేట్ విద్యా సంస్థలలో విద్యాభ్యాసం చేస్తున్నారని, ఇంజినీరింగ్, ఇతర వృత్తి విద్యా కోర్సులలో చేరుతున్నారని ఈ కొత్త నివేదిక వెల్లడించింది. కుటుంబ ఆదాయం, తల్లిదండ్రుల విద్యార్హతలు సమంగా ఉన్నప్పటికీ అగ్రకుల హిందువులు, ముస్లింలకు లభిస్తున్న అవకాశాలలో అసమానతలు చాలా ఎక్కువగా ఉంటున్నాయి. దక్షిణాది, పశ్చిమ భారత రాష్ట్రాలలో పరిస్థితులు ఇటీవల మెరుగు పడినప్పటికీ ముస్లింల అభ్యున్నతికి సానుకూల చర్యలు తక్షణమే చేపట్టవలసి ఉందనేది స్పష్టం. ఇటువంటి ప్రతికూలతలు నెదుర్కొంటున్న ముస్లింలకు సామాజిక న్యాయం సమకూర్చేందకు రిజర్వేషన్ల సదుపాయం కల్పించడమే సరైన సానుకూల చర్య కాదు, కాబోదు. ఇందుకు మూడు కారణాలు ఉన్నాయి. మొదటిది%-% ఈ విషయంలో రాజ్యాంగ పరమైన సమస్య ఒకటి ఉన్నది. ఒక మతానికి చెందిన వారని 'సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడినవారు'గా గుర్తించేందుకు రాజ్యాంగం అనుమతించదు. అటువంటి అనుమతికి ఆస్కారం లేదని న్యాయవ్యవస్థ స్పష్టం చేసింది. రెండోది సామాజిక పరమైనది. ముస్లిం మతస్థులు అందరూ ఒక సజాతీయ సమూహానికి చెందినవారు కాదు. హిందూ కులాలలో మాదిరిగానే ముస్లింలలో కూడా సామాజిక హోదా, విద్యాస్థాయి, ఆర్థిక అంతస్తుల విషయం లో చాలా అంతరాలు ఉన్నాయి. మూడోది రాజకీయ పరమైనది ఇప్పుడుగానీ, సమీప భవిష్యత్తులో గానీ ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడం జరిగితే అందుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జనసమీకరణకు రాజకీయ శక్తులు తప్పక ప్రయత్నిస్తాయి. నేటి భారతదేశంలో ముస్లింల శ్రేయస్సుకు ఇటువంటి పరిస్థితి దాపురించకుండా ఉండడం చాలా అవసరం.మరి ముస్లింలు ఎదుర్కొంటున్న సామాజిక ఆర్థిక ప్రతికూలతలు, వివక్షలను రూపుమాపేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు ఏమిటి? ముస్లింలు ఎదుర్కొంటున్న భద్రత, అస్తిత్వ పరమైన సవాళ్లను పరిగణనలోకి తీసుకుని హిలాల్ అహ్మద్ ప్రభృతుల నివేదిక ఒక ప్రత్యామ్నాయ 'కోటా పద్ధతి'ని సూచించింది. సమస్త ముస్లింలకూ రిజర్వేషన్లు కల్పించడం లేదా ముస్లింలు అందరినీ ఓబీసీలుగా పరిగణించడం కాకుండా వెనుకబడిన ముస్లిం సామాజిక సమూహాలు అన్నిటినీ ఓబీసీ జాబితాలలో చేర్చాలి. ప్రస్తుతం ముస్లింలలో సగం మంది ఓబీసీ ప్రయోజనాలు పొందడానికి అర్హులుగా ఉన్నారు. ముస్లింలలో నాలుగింట మూడు వంతుల మంది విద్యా స్థాయి, ఆర్థిక పరిస్థితులు వారిని ఓబీసీలుగా పరిగణించేందుకు అర్హులను చేస్తున్నాయి.¬ ఒండోది ముస్లింలు అందరినీ ఒకే ఓబీసీ జాబితాలో చేర్చడం కాకుండా ఆ జాబితాను కనీసం 'బాగా వెనుకబడిన', 'వెనుకబడిన' అనే రెండు జాబితాలుగా విభజించాలి. కేరళ, కర్ణాటకలో మాదిరిగా ముస్లిం ఓబీసీలను ఒక ప్రత్యేక ఉప కోటా వర్గంగా పరిగణించడాన్ని ఈ నివేదిక వ్యతిరేకించింది. భిన్న ముస్లిం సామాజిక సమూహాలను వాటి వాటి వెనుకబడినతనం ప్రాతిపదికన వేర్వేరు ఓబీసీ జాబితాలలో చేర్చాలి. మూడోది 'అస్పృశ్య' ముస్లిం సామాజిక సమూహాలను ఎస్సీలుగా వర్గీకరించడంపై ప్రస్తుతమున్న నిషేధాన్ని ఎత్తివేయాలి.

# దక్షిణ కాశీ శ్రీముఖలింగం



**ఫిబ్రవరి 26 మహాశివరాత్రి సందర్భంగా:**

కాశీలో లింగం, గంగలో స్నానం, శ్రీశైలంలో శిఖర దర్శనం, శ్రీముఖలింగంలో ముఖదర్శనం ' చేసుకుంటే మోక్షం సిద్ధిస్తుందని భక్తులు నమ్ముతారు. దక్షిణ కాశీగా పిలువబడే శ్రీముఖలింగం శ్రీకాకుళం జిల్లాలో ఉంది. విశాఖపట్నానికి సుమారు నూట ఇరవై కిలో మీటర్ల దూరంలో జీవనది వంశధార ఒడ్డున ఉంది. శ్రీ ముఖలింగంలో మహా శివరాత్రికి గొప్ప ఉత్సవం జరుగుతుంది. మహాశివరాత్రి మూడురోజుల జాతర మహాశివరాత్రి మొదలుకుని నాలుగో రోజు చక్రతీర్థ స్నానముతో ముగుస్తుంది. కలియుగంలో స్వామి దర్శన భాగ్యం వలన కూడా మోక్షము ప్రాప్తిస్తుందని భక్తుల విశ్వాసం. ఆలయానికి పక్కనే ఆంజనేయస్వామి ఆలయం ఉంది. భక్తులు శ్రీముఖలింగేశ్వరుని దర్శించుకున్న తరువాత ఆంజనేయస్వామిని దర్శించుకోవడం ఇక్కడి ఆనవాయితీ.

**చెట్టు మొదలే లింగం:**

శ్రీ ముఖలింగేశ్వరస్వామి దేవాలయము గల ఈ ఊరు 'పంచపీఠ' స్థలముగా ప్రసిద్ధం. దీనినే ముఖలింగ క్షేత్రమని పిలుస్తారు. ఇక్కడ లింగం రాతితో చెక్కింది కాదు. ఇప్పచెట్టు మొదలను నరికి వేయగా అదే ముఖలింగంగా ప్రసిద్ధి చెందింది. ఆ చెట్టు మొదలుపై ' ముఖం ' కనిపిస్తుంది అని, ఆ చెట్టు మొదలే క్రమంగా లింగంగా మారిందని చెబుతారు. ఇప్పచెట్టును సంస్కృతంలో 'మధుకం' అంటారని అందువల్ల ఈ గుడికి మధుకేశ్వరస్వామి ఆలయంగా పేరొచ్చిందని అని కూడా అంటారు. ఇక్కడ శివలింగం ముఖముతో పుట్టడం వలన ముఖలింగేశ్వరుడు అని, మధు వృక్షములో పుట్టుట వలన మధుకేశ్వరుడు అని, ఇలా నాలుగు యుగములలో నాలుగు నామములతో స్వామి కొలవబడుచున్నారు. కృత యుగములో గోవింద ఈశ్వర స్వామిగా, త్రేతా యుగములో మధుకేశ్వర స్వామిగా, ద్వాపర యుగములో జయంతీశ్వర స్వామిగా, కలియుగములో శ్రీ ముఖలింగేశ్వర స్వామిగా పిలువబడుచున్నారు. ఈ



క్షేత్రానికి శ్రీ మహావిష్ణువు పద్మనాభగిరిపై క్షేత్రపాలకులుగా ఉన్నారు. శ్రీముఖలింగేశ్వరంలో మూడు చోట్ల ముక్కోణపు ఆకారంలో మూడు ఆలయాలు ఉన్నాయి. వాటిలో ప్రధాన ఆలయం మధుకేశ్వర ఆలయం. దీనికి అభిముఖంగా కొంత దూరంలో భీమేశ్వర ఆలయం ఉంది. ఈ రెండు ఆలయాలకు కాస్త దూరంగా ఊరి ప్రథమార్థంలో అధునాతన వాస్తు పద్ధతిలో అద్భుత సోయగాలు కురిపిస్తూ సోమేశ్వర ఆలయం భక్తులకు ఆహ్వానం పలుకుతున్నట్లుగా ఉంటుంది.

**అద్భుత శిల్ప కళాసంపద:**

ఈ మూడు ఆలయాల్లోనూ శిల్ప కళాసంపద చూపరులకు కనువిందు చేస్తుంది. ఈ ఆలయం కళింగ శిల్పకళా వైభవానికి దర్పణం పడుతుంది. ఆలయ ప్రాంగణంలో శిల్ప సంపద ఏక రాతిపై కనిపించి చూపరులను ఆకట్టుకుంటాయి. అరుణాచలంలో నిర్మాణమైవున్న శిల్ప సంపదను తలపించే విధంగా ఆలయంలో పార్వతీ పరమేశ్వరుని శిల్పాలు కనిపిస్తాయి. ఈ సన్నివేశం అక్కడ అరుణాచలంలోను, శ్రీముఖ లింగంలోను తప్ప మిగిలిన ప్రాంతాల్లో ఎక్కడా కనిపించవు. శివపార్వతులు ఎరుపు రంగు రాతిపై ఉత్తర ముఖంగా ఉండడం విశేషం. గర్భగుడిలో ఒక చోట కూర్చుని చూస్తే గణపతి, సూర్యనారాయణ, అమ్మవారు, విష్ణుమూర్తి, శివుడు కనిపిస్తారు. అందుకే దీనిని పంచాయతన క్షేత్రమని పురాణాలు తెలియజేస్తున్నాయి. ఈ ఆలయంలో గర్భాలయంకాక ఎనిమిది వైపుల ఎనిమిది లింగాలున్నాయి. ఇక్కడి అమ్మవారు వరాహిదేవి, సప్త మాతృకలలో ఆమె ఒకరు . మిగిలివారు బ్రాహ్మి, మహేశ్వరి, కౌమారి, వైష్ణవి, ఇంద్రాణి. వీరు పార్వతీదేవి అవతారాలు. ఇక్కడి శిల్పాలలో వరాహావతారం, వామనావతారం, సూర్య విగ్రహం వుండటం విశేషం. భీమేశ్వరాలయం శిథిలావస్థలో ఉంది. ఇక్కడ కుమారస్వామి, దక్షిణామూర్తి నాలుగు ముఖాలతో బ్రహ్మ, గణపతి విగ్రహాలున్నాయి. సోమేశ్వరాలయానికి గర్భగుడి మాత్రమే ఉంది. ముఖమండపం లేదు. ఎత్తయిన శిఖరంపై బ్రహ్మాండమైన రాతితో కప్పు వేశారు. ఇక్కడ ఏడు నాలికల అగ్ని విగ్రహం, వినాయకుడు, కాశీ అన్నపూర్ణ, నటరాజు, కుమారస్వామి, హరిహరదేవుల విగ్రహాలు ఎంతో అందంగా ఉన్నాయి. కొన్ని శృంగార శిల్పాల్ని కూడా ఇక్కడ చెక్కారు.

**స్థల పురాణం:**

ద్వాపర యుగంలో వాసుదేవ మహరుషి వైష్ణవయాగం చేయ సంకల్పించి సర్వదేవతలకు పిలుపునివ్వగా గంధర్వులనే దేవతలు మార్గమధ్య స్థలంలో నగ్నదేహులైన శబరి కన్యలను చూసి కామందులై యజ్ఞంను విస్మరించారు. అందుకు వాసుదేవ మహాబుషి గంధర్వులపై కోపగించి ' మీరు భూమియందు శబరులై పుడుదురుగాక ! ' అని శపించారు. శాప విమోచనం కోరి గంధర్వులు వాసుదేవుని ప్రార్థించారు. అప్పుడు వాసుదేవుడు 'కలియుగంలో పరమేశ్వరుడు వంశధార నదీప్రాంతమున మధు వృక్షం (విప్పచెట్టు)అందు ముఖం దాల్చి ఆవిర్భవించునని, ఆ స్వామి దర్శన భాగ్యం వలన మీకు శాప విముక్తి కలుగునని ' శాపాంతమును తెలియజేశారు. గంధర్వులు శబరులై గోవిందారణ్యమున జన్మించారు. వీరికి రాజుగా ఉన్న చిత్కసేనుడుకు మొదటి భార్యగా చిత్తి (శబరి), రెండవ భార్యగా చిత్కల (జంగమ)లు ఉండేవారు.

వీరిలో చిత్కల గొప్ప శివ భక్తురాలు. వీళ్ళకు జీవనాధారంగా ఒక విప్ప చెట్టు ఉండేది. విప్ప చెట్టుకు రెండు కొమ్మలు ఉండేవి. ఆ రెండు కొమ్మలను చిత్కసేనుడు తన ఇద్దరు భార్యలకు చెరొక కొమ్మను పంచిపెట్టాడు. పెద్ద భార్యకు ఇచ్చిన కొమ్మకు ఇప్ప పుష్పములు, రెండవ భార్యకు ఇచ్చిన కొమ్మకు తన భక్తి ప్రభావంచే బంగారు పుష్పాలు రాలుతూ ఉండేవి. ఈ పుష్పాలకు ఇద్దరు భార్యలు నిత్యం కలహాలు పడేవారు. ఇది చూసిన రాజుకు కోపం కలిగి ఆ విప్పచెట్టు రెండు రకాలైన పుష్పాలు పూయడం వలన నిత్యము కలహాలు జరుగుచున్నవని విప్ప చెట్టును నరికివేశాడు. అప్పటికి ద్వాపర యుగం అంతం కలియుగం ప్రారంభంలో ఉన్నది. కలియుగంలో వృక్ష మొదలి భాగము ముఖముతో లింగ రూపముగా దాల్చి దర్శనము ఇచ్చెను. తరువాత సదరు ముఖ దర్శనము వలన శబరులకు శాప విముక్తి కలిగి గంధర్వులుగా రూపాలు వచ్చాయి. అనంతరం గంధర్వులు తమలోకమునకు వెళ్లి అక్కడ గల కోటి మంది దేవతలకు వంశధార నది తీరమున గోవింద అరణ్యములో ఉన్న మధు వృక్షము మొదలు భాగము నందు శంకరుడు ముఖముతో పుట్టెనని కోటి మంది దేవతలకు చెప్పగా ఆ దేవతలు భూలోకమునకు వచ్చి స్వామివారి ముఖ దర్శనము చేసి పంచ క్రోష మద్యస్థమునందు ఒకటి తక్కువ కోటి లింగాలను స్థాపించారు. అందుచే ఈ క్షేత్రమును దక్షిణ కాశీగా కూడా పిలువబడుచున్నది. అనంతరం అశ్వనీ దేవతలు వచ్చి స్వామి ముఖ దర్శనం చేసి అష్ట తీర్థ రాజా మహాయోగం నిర్మించారు.

**క్రీ.పూ 8వ శతాబ్దం నాటిది:**

ఇక్కడ లభించిన ఆధారాలను బట్టి ఈ గ్రామం ఒకప్పుడు రాజధానికి ఉన్నత దశననుభవించిందని తెలుస్తుంది. ఆయా కాలాలలో ఇక్కడ బౌద్ధ, జైన, హిందూ మతాలు వర్ధిల్లాయనికూడా తేలింది. ఇక్కడ దొరికిన ఏశాసనంలోనూ ఈ పూరిపేరు శ్రీ ముఖలింగం అని పేర్కొనలేదు. నగరం, కళింగనగరం, కళింగదేశ నగరం, కళింగవాని నగరం, నగరపువాడ, త్రికళింగనగరం మొదలైన పేర్లతో ఉంది. ఇక్కడ త్రవ్వకాలలో వీణాపాణి అయిన సరస్వతి విగ్రహం, జైనమత ప్రవక్త మహావీరుని విగ్రహం లభించాయి. ఇక్కడ అనేక శాసనాలు కూడా దొరికాయి.

ఈ ఆలయ నిర్మాణం క్రీ.పూ 8వ శతాబ్దములో చోడ గంగ దేవర త్రికళింగాధిపతి అనంత వర్మచే నిర్మాణం జరిగినది. కాలక్రమం లో పర్లాకిమిడి మహారాజా వారు ఆలయ పునరుద్ధరణ చేస్తూ స్వామివారికి కొంత భూమిని ఇచ్చి ధర్మకర్తలుగా ఉన్నారు.

జనక మోహన రావు దుంగ
ఫోన్: 8247045230

# నమ్మశక్యం కాని నిజాలు!
# సైన్యంలోని మూడో వంతు మంది ముస్లింలే...



శివాజీ ముస్లింలకు వ్యతిరేకం అని చాలా మంది అనుకుంటారు. కానీ.. అది వాస్తవం కాదు.. ప్రతాప్‌ఘడ్‌లోని అఫ్జల్‌ఖాన్ సమాధిని కూలగొట్టేందుకు హిందూ కార్యకర్తలు గతంలో ప్రయత్నించారు. అయితే, శివాజీనే స్వయంగా దాన్ని నిర్మించాడన్న విషయం వెలుగులోకి రావడంతో వారు ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నారు. అన్ని మతాలను గౌరవించిన రాజుల్లో శివాజీ ఒకరు. తన హయాంలోని సైన్యం, పరిపాలన, వివిధ శాఖల్లోని ఉద్యోగుల కూర్పు చూస్తే ఈ విషయం స్పష్టమవుతుంది. మతం ప్రతిపాదికన కాకుండా మానవీయ విధానాలతో శివాజీ పరిపాలన సాగించాడు. సైన్యం, అధికారుల నియామకాల్లో మతాన్ని ప్రతిపాదికగా తీసుకోలేదు. లిఅతని సైన్యంలోని మూడో వంతు మంది ముస్లింలే!లి శివాజీ నావికా దళ అధిపతి సిద్ధీ సంబాల్. అందులో ఎక్కువ మంది సైనికులు కూడా ముస్లింలే.

**ఇతర మతాలపై గౌరవం**

ఇతర మతాల పెద్దలను శివాజీ గౌరవించేవాడు. హజ్రత్ బాబా యాకుత్ బహుత్ తొర్వాలే పట్ల శివాజీకి చాలా గౌరవభావం ఉండేది. ఆయనకు జీవితాంతం పింఛను అందేలా ఏర్పాటు చేశాడు. అలాగే ఫాదర్ అంబోస్ పట్ల కూడా ఆయనకు అదే విధమైన గౌరవం ఉండేది. గుజరాత్ దాడిలో ధ్వంసమైన చర్చి పునర్ నిర్మాణానికి శివాజీ సాయం అందించాడు. తన రాజధాని రాయగఢ్‌లో ముస్లింలు నమాజ్ చేసుకునేందుకు ప్రత్యేకంగా మసీదు నిర్మించాడు. యుద్ధ సమయంలో చేతికి చిక్కే ముస్లిం మహిళలు, పిల్లల పట్ల దురుసుగా ప్రవర్తించవద్దని తన సైన్యానికి శివాజీ ఆదేశాలిచ్చాడు. అలాగే, తన రాజ్యంలోని మసీదులు, దర్గాలకు రక్షణ కల్పించాడు. ఎవరికైనా ఖురాన్ దొరికితే దాన్ని చాలా గౌరవంగా తీసుకొని ముస్లింలకు అప్పగించాలని సైనికులను కోరారు. బసేన్ నవాబ్ కోడలి పట్ల శివాజీ చూపిన గౌరవం అందరికి తెలిసిందే. దోపిడీలో భాగంగా ఆమెను సైనికులు శివాజీకి అర్పించేందుకు ప్రయత్నించారు. అప్పుడు శివాజీ ఆమెను ఎంతో గౌరవంగా చూసి క్షమించాలని కోరాడు. అలాగే ఆమెను ఇంటి వరకూ సురక్షితంగా దిగబెట్టిరావాలని తన సైనికులను ఆదేశించాడు.

**అఫ్జల్ ఖాన్‌ను చంపిన శివాజీ..**

అఫ్జల్ ఖాన్‌ను శివాజీ హత్య చేయడాన్ని చరిత్ర వక్రీకరించి చూపింది. అదిల్షా రాజులకు, శివాజీకి ఏళ్ల తరబడి యుద్ధం కొనసాగుతోంది. అఫ్జల్ ఖాన్ అదిల్షా రాజ్యానికి ప్రతినిధిగా శివాజీతో పోరాడాడు. చర్చల పేరుతో శివాజీని తన గుడారానికి ఆహ్వానించి చంపడానికి అఫ్జల్ ఖాన్ కుట్ర పన్నాడు. అయితే, ఈ విషయం కూడా ఒక ముస్లిం ద్వారానే శివాజీకి తెలిసింది. రస్తీం జమాన్ సూచన మేరకే శివాజీ ఇనుప పంజాలు ధరించి అఫ్జల్ ఖాన్‌ను వధించాడు. శివాజీని కుట్రతో చంపాలని అఫ్జల్ ఖాన్‌కు సూచించింది హిందూ అయిన కృష్ణాజీ భాస్కర్ కులకర్ణి. కానీ, ఈ విషయం పెద్దగా వెలుగు చూడలేదు.

లిరాజుల మధ్య జరిగిన యుద్ధాన్ని మత ఘర్షణలుగా.. బ్రిటిష్ కాలంలో మొదలైన చరిత్ర రచన.. రాజుల మధ్య జరిగిన యుద్ధాన్ని హిందూ, ముస్లింల మధ్య మత గొడవలుగా చిత్రీకరించింది. రాజకీయ ఉద్దేశాలతోనే శివాజీని ముస్లిం వ్యతిరేకిగా చిత్రీకరించారు. చాలా చరిత్ర పుస్తకాలు కూడా అదే ధోరణిలో వచ్చాయి.లి ప్రసిద్ధ మరాఠా నాటక రచయిత పురంధరే రాసిన 'జాణ్తా రాజా' (జగమెరిగిన రాజు) నాటకం మహారాష్ట్ర అంతటా పేరొందింది. ఈ నాటకం శివాజీని ముస్లిం ద్వేషిగా చిత్రీకరించింది. 'న్యూ హిస్టరీ ఆఫ్ మరాఠాస్' పుస్తకంలో చరిత్రకారుడు సర్దేశాయి, శివాజీ గురించి రాస్తూ, లి'ముస్లింల పట్ల, వారి మతం పట్ల శివాజీ ఎప్పుడూ ద్వేష భావం చూపలేదు'లి అని పేర్కొన్నారు.


**నా వ్యాఖ్య!**

ఇలాంటి అనేక నిజాలతో లిఎవరీ శివాజీ? అనే పుస్తకం రాసిన గోవిందరావు పన్సారేను (ట్రేడ్ యూనియన్ నాయకుడు అడ్వకేట్) మతం పేరిట హత్యలు కావించే ముఠా 2014లో దారుణంగా చంపేశారు. అబద్ధాల ఫ్యాక్టరీలో వంటకమైన అన్యమత విద్వేష పూరిత చరిత్రలను నిజమేనని నమ్మే వారి చర్యలు ఇలాగే ఉంటాయి . ఉన్మాదులు ఏ మతానికీ ప్రాతినిధ్యం వహించరని, వారికి మత గౌరవాన్ని కల్పించకూడదని అర్థం చేసుకోవాలి...

-దివి కుమార్

## సకల సంపదలనిచ్చే ఏకైక అభిషేకం ఇదే.. శివరాత్రి రోజున ఈ ఒక్కటి మరువకండి..

భక్తి



శివుడి ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదంటారు. అలాంటి పరమశివుడికి ఎంతో ఇష్టమైన రోజు శివరాత్రి. ఆ దేవదేవుడి దర్శించుకునేందుకు దేవాలయాలు కిటకిటలాడుతుంటాయి. మహాశివరాత్రి నాడు చేసే అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. అయితే, వివిధ పదార్థాలు ఉపయోగించి చేసే అభిషేకాలు గ్రహ బాధలతో పాటు సకల దరిద్రాలను తొలగిస్తాయని భక్తులు నమ్ముతారు. ఎలాంటి ఫలితాలు పొందడానికి ఏ రకమైన అభిషేకం చేయాలో తెలుసుకోండి..

%హాస్త్రఅఝుతీఫ్‌తీఅ% 2025: సకల సంపదలనిచ్చే ఏకైక అభిషేకం ఇదే.. శివరాత్రి రోజున ఈ ఒక్కటి మరువకండి..శివుడు భోళా శంకరుడు.. చెంబెడు నీళు నెత్తిమీద పోసినా చాలు ఆయన అనుగ్రహానికి పాత్రులం కావొచ్చు. శివుడిని అర్చించడంలో ముఖ్యమైనది అభిషేకమే. శిరస్సుపై గంగను ధరించిన ఆ లయకారుడు అభిషేక ప్రియుడు. కానీ, శివరాత్రి పర్వదినం గురించి యోగులు, బుుషులు ఎన్నో రహస్య విషయాలను మనకందించారు. అందులో ఒకటి ఈ రోజున చేసే అభిషేకం. శివుడిని శివరాత్రి రోజున ఎవరైతే కొన్ని ప్రత్యేక పదార్థాలతో అభిషేకిస్తారో వారికి ఇహపర సుఖాలన్నీ లభిస్తాయనేది అనాదిగా వస్తున్న విశ్వాసం కూడా. మరి ఏ ద్రవ్యంతో శివుడిని పూజిస్తే ఎలాంటి ఫలితం వస్తుందో మీరే తెలుసుకోండి..

ఆవుపాలు.. శివుడిని ఈ రోజున ఆవుపాలతో అభిషేకిస్తే.. వారు సర్వ సుఖాలు అనుభవించువారవుతారని శాస్త్రం చెప్తోంది.

ఆవు పెరుగు.. స్వచ్ఛమైన ఆవుపెరుగునను శివుడి అభిషేకంలో వాడితే వారు పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా మారతారు. బలం చేకూరుతుంది.

ఆవు నెయ్యి.. ఆవునెయ్యితో అభిషేకించిన వారు ఐశ్వర్యాభివృద్ధితో తులతూగుతారు.

చెరకు రసం.. జీవితం దుఃఖమయంగా మారి ఎటు చూసినా అవమానాలే ఎదురవుతున్నాయా.. మీరు శివుడిని చెరకు రసంతో అభిషేకించండి.

తేనె.. తేనెతో చేసే అభిషేకం మీలో తేజస్సును పెంచుతుంది.

భస్మజలం.. భస్మాన్ని ఒంటికి రాసుకుని తిరిగే పరమశివుడిని అదే భస్మ జలాలతో అభిషేకిస్తే ఎంతటి పాపాలైనా నశిస్తాయి.

సుగంధోదకం.. పుత్రుల కోసం ఎదరుచూస్తున్నావారు ఇలా అభిషేకిస్తే వారింట త్వరలోనే శుభవార్త వింటారని చెప్తారు.

పుష్పోదకం.. భూమి కొనుగోలు, స్థిరాస్తి కొనుగోలు వంటివి కోరుకునే వారు.. పుషాలతో శివుడిని అభిషేకించాలి.

బిల్వజలం.. భోగభాగ్యాలు కలిగించే ఏకైక అభిషేకం బిల్వ ఆకుల నీటితో చేసేది.

నువ్వుల నూనె.. అపమృత్యు దోషాలు లేకుండా చేసేది నువ్వుల నూనెతో చేసే శివాభిషేకం.

రుద్రాక్షోదకం.. ఐశ్వర్యం పెరగాలని కోరుకునే వారు రుద్రాక్షలతో శివుడిని పూజించాలి.

సువర్ణజలం.. దరిద్రాలన్నీ తరిమికొట్టే శక్తి సువర్ణ జలానికి ఉంది.

అన్నాభిషేకం.. అన్నంతో స్వామివా ... ఖ జీవనం ప్రాప్తిస్తుంది.

ద్రాక్షరసం.. సకల కార్యాల్లోనూ విజయం సాధించాలనుకునే వారు ద్రాక్షరసంతో అభిషేకం చేయాలి.


నారికేళ జలం.. సర్వ సంపదలు వృద్ధి చెందాలని కోరుకునేవారు నారికేళ జలంతో స్వామివారిని అభిషేకించాలి.

ఖర్జూర రసం.. శత్రుపీడతో బాధపడేవారు శివుడికి ఖర్జూర రసంతో అభిషేకం చేస్తే ఈ భయాల నుంచి విముక్తులవుతారు.

గరిక జలం.. గరిక జలంతో శివుడిని అభిషేకిస్తే ఆర్థిక అభివృద్ధి పొందుతారు.

ధవళోదకమ్.. శివ సాన్నిధ్యం పొందాలనుకునే వారు ఇలా అభిషేకించండి.గందోదకమ్.. సర్వ సమఈద్, సంపదలను ప్రాప్తింపజేసుకునేందుకు గందోదకమ్ తో అభిషేకించండి.

## క్లీన్ బ్యూటీ చర్మం కావాలంటే ఈ క్రీమ్స్ వాడి చూడండి..



ఆడవారి అందాన్ని పెంచడానికి మేకప్ అద్భుతమైన మార్గం. అయితే అస్తమానూ మేకప్ వేసుకోవడం వల్ల చర్మం పాడయ్యే ఛాన్స్ చాలా ఉంటుంది. అంతేకాదు త్వరగా ముసలితనం వచ్చేసినట్టుగా ఉంటుంది. ఈ సమస్యను దాటాలంటే.. మేకప్ వేసుకోవాలంటే వెనకడుగువేసే చాలా మందికి ఫేస్ క్రీమ్స్ వాడటం వల్ల మేకప్ తో కలిగే నష్టం చాలా వరకూ తగ్గుతుంది. ఫేస్ క్రీమ్స్ వల్ల చాలా అందంగా కనిపిస్తారు. మేకప్ కి చెక్ పెట్టి క్రీమ్స్ తో అందంగా కనిపించవచ్చు.బ్యూటీ ఇండస్ట్రీలో క్లీన్ బ్యూటీ అనే పదం మరింత ప్రాచుర్యం పొందింది. ఇది హానికరమైన రసాయనాలు, సంకలనాలతో, విషరహితంగా, సహజ పదార్థాలతో తయారు చేసే ఉత్పత్తులు. అందం ఆత్మ విశ్వాసాన్ని పెంచుతుంది. క్లీన్ బ్యూటీ అనేది సహజమైన నాన్ టాక్సిక్ పదార్థాలతో తయారు చేసిన ఉత్పత్తులను ఉపయోగించడాన్ని ప్రచారం చేసే ఉద్యమం. క్లీన్ అంటే కఠినమైన రసాయనాలు, సింథటిక్ సువాసనలు కానీ, పారాబెన్, సల్ఫేట్లు, థాలేట్స్ వంటి కాకుండా సహజమైన పదార్థాలు, మొక్కల, ఖనిజాలు, ఇతర సహజ వనరుల నుంచి తీసుకోబడ్డాయి. ఇవి చర్మానికి సురక్షితమైనవి.

**సరైన నిద్రకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవే..!**

క్లీన్ బ్యూటీగా కనిపించాలంటే సహజమైన పదార్థాలతో తయారు చేసే క్రీమ్స్ ఎంచుకోవడమే. క్రీమ్స్ రాసుకోవడం వల్ల వయసు మీద పడుతున్న ఫీలింగ్ తగ్గుతుంది. యాంటీ ఏజింగ్ క్రీమ్ రాసుకోవడం వల్ల యవ్వనంగా కనిపిస్తారు. ఈ క్రీమ్లలో విటమిన్ బి6 తో పాటుగా ఇతర విటమిన్లు కూడా ఉంటాయి.

## పాత రాగి, ఇత్తడి పాత్రలను ఈజీగా క్లీన్ చేయాలంటే..!





ఏవైనా పూజలు, పండు గలు, ప్రత్యేక దినాలు వస్తున్నాయంటే ఇక ఇంట్లో దైవారాధనకు ఉపయోగించే పూజా సామాన్లు పెద్ద పెద్ద బిందులు, చంబులు అన్నీ తీసి కడగాలనుకుంటాం. ఇత్తడి, రాగి వస్తువులు శుభ్రం చేయడం అనేది విపరీతమైన కష్టంతో కూడుకున్న పని. అయితే వీటిని శుభ్రం చేసేందుకు చింతపండు, ఇసుక, నిమ్మకాయ వాడేవాళ్ళు కొందరైతే.. ఇంకొందరు ఇప్పటి రోజుల్లో వస్తున్న క్లీనింగ్ పౌడర్స్ ని ఉపయోగిస్తున్నారు. అయితే వీటితో శుభ్రపరచడం కాస్త టైం టేకింగ్ పనే.. వీటికి పట్టే సమయాన్ని తగ్గించాలంటే మాత్రం కొత్త టెక్నిక్స్ పాటించాల్సిందే. ముఖ్యంగా...

ఇంట్లో పాత వస్తువులను ఎలా శుభ్రం చేయాలో చూద్దాం. సాధారణంగా వీటిని క్లీన్ చేయడానికి నిమ్మ, ఉప్పు, స్క్రబ్, వెనిగర్, బేకింగ్ సోడా, కెచప్ ఇలాంటివి వాడుతుంటాం. పాత ఇత్తడి వస్తువులకు మెరుగు తేవాలంటే..







దీనికోసం నిమ్మరసం, ఉప్పు, డిష్ వాష్ మూడింటినీ కలిపి ఇత్తడి పాత్రలను శుభ్రం చేయడం వల్ల మంచి షైన్ వస్తుంది. ఈ పదార్థాలు కలిపిన మిశ్రమాన్ని పదినిమిషాల పాటు పాత్రలపై రుద్ది ఉంచి తర్వాత శుభ్రం చేయడం వల్ల మకిలి అంతా పోయి మంచి రంగు వస్తుంది.

**వెనిగర్, బేకింగ్ సోడా..**ఇత్తడి పాత్రలను శుభ్రం చేయడానికి మరొక సులభమైన మార్గం వెనిగర్, బేకింగ్ సోడా సమాన భాగాలుగా తీసుకుని పేస్ట్ లా చేసి దీనిని ఇత్తడి వస్తువులపై పూయడం వల్ల కెమికల్ రియాక్షన్ టార్నిష్‌ని తొలగించి 10- 15 నిమిషాల్లో శుభ్రం చేయాలి. ఇప్పుడు పూర్తిగా తళతళలాడతాయి.



**టొమాటో కెచప్ పోలిష్**

ఇత్తడి పాత్రలకు టొమాటో కెచప్‌ను నేరుగా వేసి రుద్ది,. మెత్తని స్పాంజ్ ఉపయోగించి కెచప్‌ను రుద్దండి. కెచప్‌ను 10-15 నిమిషాలు ఉంచి, కడిగి ఆరనివ్వండి.

**పిండి, వెనిగర్ పేస్ట్**

పాత, మురికిగా ఉన్న ఇత్తడి పాత్రలను శుభ్రం చేయడానికి ఒక తెలివైన మార్గం ఏమిటంటే పిండి, వెనిగర్ సమాన భాగాలుగా కలపడం ఈపేస్ట్ తయారు చేసి, ఇత్తడి పాత్రలకు అప్లై చేసి 1-2 గంటలు అలాగే ఉండనివ్వండి. ఇత్తడిపై పేస్ట్‌ను నీటితో కాక వస్త్రాన్ని ఉపయోగించండి, పాత్రలు మెరుస్తూ కనిపిస్తాయి.





**నిమ్మరసం, బేకింగ్ సోడా..**

సమాన భాగాలుగా నిమ్మరసం, బేకింగ్ సోడా తీసుకుని, దీనితో ఇత్తడి పాత్రలను శుభ్రం చేయడం వల్ల మంచి రంగుతో మెరుస్తాయి.





**ఆలీవ్ ఆయిల్, వెనిగర్ పోలిష్..**

స్ప్రే బాటిల్‌లో సమాన భాగాలుగా ఆలివ్ ఆయిల్, వెనిగర్ తీసుకోవాలి. వెనిగర్ మచ్చలను తొలగించడంలో ముందుంటుంది. పాత్రలు మెరిసేలా చేయడంలోనూ వెనిగర్ పనిచేస్తుంది.







## ఫిలిగ్రీకి ఫిదా!



ఆధునిక కాలంలోనూ సంప్రదాయ ఆభరణాలు అత్యంత ఆదరణ పొందుతున్నాయి. తళుకుబెళుకుల మెరుపులకంటే సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా తయారైన పురాతన ఆభరణాలపైనే మక్కువ చూపుతున్నారు నేటి మగువలు. అలా ఈతరం మహిళలను మెప్పిస్తున్న ప్రాచీన నగల్లో ఒకటి ఫిలిగ్రీ జువెలరీ. తాతమ్మల నాటి ఆభరణాల్లో ఒకటైన ఫిలిగ్రీ నగల విశేషాలేంటో తెలుసుకుందాం..



ఫిలిగ్రీ పురాతనమైన ఆభరణాల తయారీ పద్ధతి. ఇందులో చాలా సన్నని, మెలితిప్పిన బంగారం, వెండి తీగలను ఉపయోగించి సున్నితమైన లేస్ లాంటి నమూనాలను రూపొందిస్తారు. ఈ అధునాతన కళారూపాలను తయారు చేసేందుకు అసాధారణ నైపుణ్యం, కచ్చితత్వం, సహనం అవసరం. 5000 సంవత్సరాల క్రితం మెసపటోమియాలో ఈ ఫిలిగ్రీ కళ పుట్టింది. ఈజిప్టు, గ్రీస్, భారత్, ఐరోపా దేశాలు సహా అనేక నాగరికతల్లో వ్యాపించింది. మనదేశంలో తెలంగాణ, రాజస్థాన్, గుజరాత్, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలలో ఈ కళ విస్తృతంగా ఉంది. తెలంగాణలోని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఫిలిగ్రీ కళకు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచింది.



**రేఖా గణితం%ూ**

%ఈ నగల తయారీకి స్వచ్ఛమైన బంగారం లేదా స్టెర్లింగ్ సిల్వర్‌లను ఉపయోగిస్తారు. నమూనాల తయారీకి అనువైన మెత్తదనం, మన్నిక ఆధారంగా ఈ లోహాలను ఎంచుకుంటారు. లోహాన్ని చాలా సన్నని, ఏకరీతి దారాలుగా తీసి గుండ్రని, సంక్లిష్టమైన డిజైన్లుగా మలుస్తారు. ఈ నగల తయారీకి ప్రత్యేక పరికరాలు, వారసత్వ హస్తకళ అవసరం. సంక్లిష్ట రేఖాగణిత, పుష్ప నమూనాలను సృష్టించి అందమైన ఆభరణాలుగా మలుస్తారు. ఎనామిల్‌ను జతచేసి ఆభరణాలు అనేక రంగుల్లో మెరిసిపోయేలా సొబగులు అద్దుతారు. హస్తకళలను ఇష్టపడేవారికి ఇవి మంచి ఎంపిక. అందమైన అల్లికతో కూడిన కంఠాభరణాలు, హారాలు, చెవి కమ్మలు, గాజులు, చోకర్లు, బ్రేస్లెట్లు.. ఇలా అన్ని రకాల నగలు అందుబాటులో ఉన్నాయి.



ఫిలిగ్రీ నగల తయారీకి ఉపయోగించిన లోహం, సంక్లిష్టత ఆధారంగా రూ.5,000 నుంచి లక్షల రూపాయల ఖరీదు చేసే వాటి వరకు రకరకాల డిజైన్లు అందుబాటులో ఉన్నాయి. మనిషి సృజనాత్మకతకు, సహనానికి, సునిశితంగా రూపొందించే ఫిలిగ్రీ ఆభరణాలు నిదర్శనంగా నిలుస్తాయి. సంప్రదాయ కళాత్మకతను సమకాలీన సౌందర్య సున్నితత్వంతో కలబోసి తయారుచేసిన అనేకరకాల ఆధునిక డిజైన్లు ఇప్పుడు అందుబాటులో ఉన్నాయి. ఇంకెందుకు ఆలస్యం.. మీరూ ఓసారి ట్రై చేసేయండి!

## హద్దులు చెరిపి.. ఆటో నడిపి!

జీవితమే ఓ ప్రయాణం. అందులో ఎన్నో మలుపులూ మైలురాళ్లూ ఉంటాయి. ఈ ప్రయాణాన్ని సౌకర్యవంతంగా మార్చుకునేందుకు కొందరు పేద మహిళలు తమ బండిని తామే నడుపుకొనే ఆలోచనలు సాగిస్తున్నారు. కోరుకున్న గమ్యానికి మనల్ని చేర్చే ఆటో, బైక్‌ల డ్రైవింగ్ నేర్చుకుని జీవనోపాధి సాధించాలని ఆశపడుతున్నారు. ఆంధ్రమహిళా సభ ప్రాంగణంలో 'మూవింగ్ బౌండరీస్' పేరుతో మోవో సంస్థ ఉచితంగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో భాగమవుతూ తమ లక్ష్యాలకు బాటలు వేసుకుంటున్నారు.'ఈ శిక్షణ మా జీవితంలో ఓ మలుపు.. రేపు మాదే గెలుపు' అంటూ ఉత్సాహంగా చెబుతున్న ఈ మహిళలతో మాటా మంతీ!





ఇంటిపట్టున ఉండి పిల్లల్ని చూసుకోవడం ఒక బాధ్యత. ఇల్లు గడవడానికి సాయంగా ఉండటం మరో బాధ్యత. తొలిదాన్ని విజయవంతంగా పూర్తిచేస్తూనే సంపాదనకు సాయంగా ఉండాలని ఆశపడుతున్న చాలామంది మహిళలు డ్రైవింగ్ వైపు మొగ్గు చూపుతున్నారు. తమ స్తోమతకు అవసరాలకు తగ్గట్టు పనులు పూర్తిచేసుకునేలా ఆటో, బండి నేర్చుకుంటున్నారు. జరీన, నవీన, ఫర్హాద్ %ూ% ఇలా ఎందరో ఈ దోవలో తమ విజయాన్ని వెతుకుతున్నారు. ఆశలే వీళ్ల ఇంధనం. ఆశయమే వీరి గమ్యస్థానం. 'డ్రైవింగ్ నేరుస్తాం.. సాధికారత సాధిస్తాం' అంటూ ఈ కొత్త డ్రైవరమ్మలు మునుముందుకు సాగుతున్నారు.

తోడుగా ఉండాలని..%పరదాలు దాటి రహదారులవైపు నడుస్తున్నది పాతబస్తీ జీవితం. ఇరుకైన వీధులు, శిథిలమైన ఇళ్లు, బ్యాంక్ బ్యాలెన్స్ లేని బతుకులు మారాలని పాతబస్తీ ఆడబిడ్డ జరీనా బేగం కలలు కంటున్నది. చార్మినార్‌కు మూడు కిలోమీటర్ల దూరంలోని డబీర్‌పురాలో ఉంటున్నదామె. తనకు ఇరవై ఏండ్ల క్రితం పెండ్లయ్యింది. ఇంటిపట్టునే జీవితం. ఇద్దరు పిల్లలు. వాళ్లాయన ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని నడుపుకొస్తున్నాడు. పిల్లలు పెద్దవాళ్లవుతున్నారు. పై తరగతులకు పోతున్నకొద్దీ చదువుల భారం పెరుగుతున్నది. చన్నీళ్లకు వేన్నీళ్లు తోడైనట్టు సాయిబు సంపాదకు బూబమ్మ ఆదాయం తోడైతేనే పిల్లల చదువులు గట్టెక్కుతాయనుకున్నది.

పిల్లలు తమలా పేదరికంలో ఉండొద్దని కోరుకున్నది. మంచి చదువుతో వాళ్ల భవిష్యత్‌ని తీర్చిదిద్దడం కోసం తాను ఏదో ఒక పని చేయాలనుకున్నది. చిన్న వ్యాపారం చేయడానికి కావాల్సిన పెట్టుబడైనా ఆమెకు పెద్ద మొత్తమే. పెట్టుబడి లేనప్పుడు ఉద్యోగమైనా చేయాలి. ఆ ఉద్యోగానికి కూడా ఏ స్కిల్ లేదు. అందుకే ఆటో డ్రైవింగ్ నేర్చుకుని సంపాదించాలనుకుంది. 'కార్ డ్రైవింగ్ నేర్పేవాళ్లు ఉన్నారు. కానీ, ఆటో డ్రైవింగ్ నేర్పేవాళ్లు ఉన్నారా?' అని ఆరాతీస్తే 'మూవింగ్ బౌండరీస్' గురించి తెలిసింది. ఆ అడ్రస్ పట్టుకుని కూకట్‌పల్లి హౌజింగ్ బోర్డ్ కాలనీలోని ఆంధ్రమహిళా సభ ప్రాంగణానికి వచ్చింది. ఆటో డ్రైవింగ్ నేర్పడమే కాదు, ఫీజుగా పైసా కూడా తీసుకోమని మూవింగ్ బౌండరీస్ నిర్వాహకులు చెబితే ఆమె సంతోషంగా చేరిపోయింది.

**ఆటోమేటిక్ లైఫ్..**'ఆడవాళ్లు ఆటో నడపడం నేర్చుకుని ఏం చేస్తారు?' అని అడుగుతారు. అలాంటి వాళ్లకు 'మగవాళ్లతో పోటీపడకపోయినా మాకు అవకాశం ఉన్నంతవరకు ఆటోని ఆదాయ వనరుగా మార్చుకుంటాం' అని సమాధానం చెబుతున్నది ఫర్హాద్ బేగం. గోల్కొండలో ఉండే తాను ఇంటి పనులు పూర్తి చేసుకుని, పిల్లల్ని స్కూల్‌కి పంపిన తర్వాత డ్రైవింగ్ స్కూల్‌కి బయలుదేరుతుంది. ఆటో డ్రైవింగ్ నేర్చుకున్న తర్వాత ఏం చేస్తావంటే?%ూ% 'నా ఇద్దరు పిల్లల్ని ఆటోలో తీసుకుపోతాను. వాళ్ల ఫీజు మిగులుతుంది. ఇంకో నలుగురు పిల్లల్ని కూడా ఎక్కించుకుపోతాను. ఆదాయం వస్తుంది' అని భవిష్యత్ ప్రణాళిక చెప్పింది. ఆటో ఎందుకు నేర్చుకోవాలనిపించింది అని అడిగితే%ూ% 'మా మరిది స్కూల్ ఆటో నడుపుతాడు. మా ఆయన బైక్ మీద కూరగాయలు అమ్ముతాడు. నాకు డ్రైవింగ్ రాకపోబట్టే కదా ఏ పనీ చేయలేకపోతున్నాను. సంపాదించలేకపోతున్నా. అందుకే ఆటో నేర్చుకోవాలనుకున్నా' అని చెబుతుందామె. తనలా ఆటో నేర్చుకోవడం కోసం వచ్చిన మహిళలతో కలిసి సరదాగా డ్రైవింగ్ నేర్చుకుంటున్నది.



**నవీన 'పథం'..**డాక్టర్ భార్య డాక్టర్, లాయర్ భార్య లాయర్‌గా పని చేస్తున్నారు. డ్రైవర్ భార్య డ్రైవర్‌గా ఎందుకు పని చేయకూడదు?%ూ% ఆ పని చేసి చూపిస్తానంటున్నది బాన్సువాడ ఆణిముత్యం ముత్యపు నవీన. వైశ్య కుటుంబంలో పుట్టిన నవీనకు వ్యాపారం వెన్నతో పెట్టిన విద్య. పెళ్లికి ముందు కిరాణాషాప్ నడిపింది. పెళ్లయిన తర్వాత లేడీస్ ఎంపోరియం పెట్టింది. హోల్‌సేల్ షాపుల నుంచి సరుకు తెచ్చుకోవడానికి ట్రాన్స్‌పోర్ట్ సమస్యలు పడలేక ఆటో కొనుక్కుందామనుకుంది. తన భర్త డ్రైవరే. కానీ, ఆయన కారు ఊళ్లమీదకు పోతే ఎప్పుడో వస్తుంది. అప్పటిదాకా ఎదురుచూడకుండా తానే సరుకులు తెచ్చుకోవాలని ఆటో నేర్చుకుంటున్నది. 'ఆటో కొన్న తర్వాత చీరల వ్యాపారం కూడా మొదలుపెట్టి బస్తీలకు పోయి అమ్ముతా. మాకు నలుగురు ఆడపిల్లలు ఉన్నారు. ఇద్దరం రెండు చేతులా సంపాదించి, వాళ్లని ప్రయోజకులయ్యేలా చదివిస్తాం' తన ఆలోచనలను పంచుకుంటున్నది నవీన.


**తొలి అడుగు నుంచీ%ూ**

%'డ్రైవింగ్ చేయడానికి డ్రైవింగ్ లైసెన్స్ కావాలని చాలామందికి తెలుసు. కానీ, నేర్చుకోవడానికి లెర్నింగ్ లైసెన్స్ ఉండాలని కొంతమందికి తెలియదు. మా దగ్గరికి వచ్చినవాళ్లకు మొదట డ్రైవింగ్ లైసెన్స్‌కి అర్హతలు, రోడ్లపక్కన ఉండే సూచికలు, హెచ్చరిక చిహ్నాల గురించి అవగాహన ఉండాలని చెబుతాం. లెర్నింగ్ లైసెన్స్ తెచ్చుకోమంటే పోయినవాళ్లు మళ్లీ తిరిగి వస్తారో? రారో? ఇంట్లో వాళ్ల సహకారం లేకపోవడం, బయటివాళ్ల మాటలు వాళ్లకు ఆటంకాలు కావచ్చు. తొలి ప్రయత్నమే డెడ్ ఎండ్‌గా మారకుండా, లెర్నింగ్ లైసెన్స్ కోసం అయిదు రోజులపాటు అవగాహన కల్పిస్తాం. కావాలంటే లెర్నింగ్ లైసెన్స్ కోసం సహకరిస్తాం. అది చేతికి వచ్చిన తర్వాత డ్రైవింగ్ సీట్లో కూర్చోబెట్టి లెర్నింగ్ లెసన్స్ మొదలుపెడతాం. 15 నుంచి 50 రోజుల్లో ఆటో రివర్స్ డ్రైవింగ్ కూడా నేర్చుకుంటారు. ఆ తర్వాత లైసెన్స్ తెచ్చుకుంటారు' అని మూవింగ్ బౌండరీస్ ఇన్‌స్ట్రక్టర్ శ్వేత చెబుతున్నది. జరీనా లాగే ఆటో నడపడం నేర్చుకోవడం కోసం వచ్చినవాళ్లంతా భయంలేకుండా సరదాగా డ్రైవింగ్ నేర్చుకుంటున్నారు.ఇన్‌స్ట్రక్టర్ చెప్పినట్లు ఒకరి తర్వాత ఒకరు ట్రయల్స్ వేస్తున్నారు. హైదరాబాద్ రోడ్ల మీద కార్ నడిపే ఆడవాళ్లు కనిపిస్తారు. ఆటో నడిపేవాళ్లు, ఆటో డ్రైవింగ్ నేర్చుకుంటామనేవాళ్లు చాలా తక్కువ. అయినా ఆటో డ్రైవింగ్ ఎందుకు నేర్పిస్తున్నారని అడిగితే.. 'కార్ కొనే స్తోమత ఉన్నవాళ్ల కోసం డ్రైవింగ్ స్కూల్స్ ఉన్నాయి. విడిగా నేర్చుకోవాలనుకున్నా అవి అందుబాటులో ఉంటాయి. కానీ పేదవాళ్ల కోసం మేం పనిచేస్తున్నాం. తమకాళ్ల మీద తాము నిలబడాలనుకునే దిగువ మధ్యతరగతి వాళ్లు ఆటో స్టీరింగ్ పట్టాలని ఆసక్తిగా ఉన్నారు. వాళ్ల ఉత్సాహానికి మా ప్రోత్సాహం తోడై ఎంతోమంది సక్సెస్‌ఫుల్‌గా ఆటోలు నడుపుతున్నారు' అని మోవో వ్యవస్థాపకురాలు జై భారతి అన్నారు. హైదరాబాద్‌లో మొదలైన మూవింగ్ బౌండరీస్ తెలంగాణలోని పట్టణాలు దాటి, భారతదేశంలోని మెట్రో సిటీల దాకా విస్తరించింది.

**ఆలుమగల అనుబంధం!**

మొగుడే చక్రం తిప్పాలనుకుంటే చాలా తిప్పలుంటాయి. కాబట్టి ఆడవాళ్లకు కూడా చక్రంపై సవారీ నేర్పిస్తే మగవాళ్ల జీవితం కూడా హ్యాపీగా ఉంటుందంటున్నారు అశోక్. ఓ ఎఫ్ఎంసీజీ కంపెనీలో మార్కెటింగ్ మేనేజర్‌గా పనిచేస్తున్న ఆయన తరచుగా ప్రయాణాలు చేస్తూ ఉంటారు. 'ఇంట్లో అవసరం అనగానే క్షణాల్లో వాలిపోలేను. పిల్లల్ని స్కూల్ దగ్గర దింపడం, తీసుకురావడం నా ఉద్యోగానికి కొంచెం ఇబ్బంది. అయినా సర్దుకుంటున్నాం. ఏదైనా ఫంక్షన్ ఉంటే పిల్లలు, భార్యని తీసుకుపోవడం కోసం డ్యూటీ పక్కన పెట్టి రావాల్సి వస్తుంది. అదే తనకు డ్రైవింగ్ వచ్చి ఉంటే పిల్లలతో తను ఫంక్షన్లకు పోతుంది. నేను ఇంటికి చేరకముందే వాళ్లు ఇంటికి చేరుకుంటారు. నా మీద ఆధారపడకుండా తనే షాపింగ్‌కి పోవచ్చు. బైక్ డ్రైవింగ్ నేర్చుకుంటానంటే పోదాం పదా అంటూ బైక్ మీద తీసుకొచ్చాను' అని అశోక్ అంటే.. 'మొదట్లో మా ఆయనే నన్ను బైక్ మీద తీసుకువచ్చారు.

## చల్లచల్లగా.. ఆరోగ్యంగా!





మండే ఎండకాలం మొదలైంది. వేడి వాతావరణంలో శరీరాన్ని చల్లగా ఉంచడానికి చాలామంది కూల్ డ్రింక్స్‌ను ఆశ్రయిస్తుంటారు. రసాయనాలు, ప్రిజర్వేటివ్స్, గ్యాస్ కలిసిన వీటిని తాగితే.. ఆరోగ్యం దెబ్బతింటుంది. కాబట్టి, ఈ సమ్మర్‌లో వాటి జోలికి వెళ్లకుండా.. ఇంట్లో లభించే పదార్థాలతోనే ఆరోగ్యకరమైన పానీయాలు చేసుకోండి. ఇవి.. ఎండల నుంచి రక్షణను ఇవ్వడమే కాదు, ఆరోగ్యానికి మంచి చేస్తాయి. ఒంట్లో వేడిని తగ్గించి.. శరీరానికి కొత్త శక్తిని అందిస్తాయి.

**పైనాపిల్- నిమ్మరసం**

వేసవి వేడితో అలసటకు గురయ్యే వారికి.. పైనాపిల్ - నిమ్మరసం డ్రింక్ ఎంతో మేలుచేస్తుంది. నాలుగు నుంచి ఐదు పైనాపిల్ ముక్కలను నిమ్మరసంతో కలిపి బ్లెండ్ చేసుకోవాలి. దీనికి కొద్దిగా చల్లని నీటిని జోడించి తాగితే.. శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. తీపి కోసం కొద్దిగా తేనెను కలుపుకోవచ్చు.

**అల్లం - నిమ్మకాయ**

లీటర్ నీటిలో ఒక నిమ్మకాయను పూర్తిగా పిండండి. అంగుళం అల్లం ముక్క, పుదీనా ఆకులను మెత్తగా దంచి నీటిలో బాగా కలపండి. ఈ మిశ్రమానికి చిటికెడు నల్ల మిరియాల పొడి కలిపి తాగితే.. జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. నానబెట్టిన చియా విత్తనాలను కూడా జోడిస్తే.. ఒంటికి చలువ చేస్తుంది.

**-నిమ్మకాయ-పుదీనా**

ఒక లీటర్ నీటిని తీసుకొని.. ఒక టేబుల్ స్పూన్ నిమ్మరసం, నాలుగైదు పుదీనా ఆకులు వేయాలి. దీనికి కొద్దిగా ఉప్పు, తేనె జోడించి తాగితే.. శరీరానికి తక్షణ చల్లదనం లభిస్తుంది. చల్లచల్లగా తాగాలనుకుంటే.. ఐస్ క్యూబ్స్‌తో కలిపి కూడా తాగవచ్చు. నిమ్మకాయలో లభించే విటమిన్ సి శరీరాన్ని హైడ్రేట్ చేయడంతోపాటు పుదీనా ఆకులు జీర్ణ వ్యవస్థకు మేలుచేస్తాయి.

**జీలకర్ర - నిమ్మకాయ**

లీటర్ నీటిలో రెండు టేబుల్ స్పూన్ల జీలకర్ర వేసి.. స్టవ్ మీదపెట్టి బాగా మరగనివ్వండి. ఆ తర్వాత నీటిని వడగట్టి.. అందులో ఒక నిమ్మకాయ రసాన్ని పిండి.. కాసేపు ఫ్రిజ్‌లో పెట్టేయండి. ఈ నీటిని చల్లచల్లగా తాగితే.. ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తుంది. దీనికి దాల్చినచెక్క పొడి, తేనె కలిపితే మరిన్ని ప్రయోజనాలు అందుతాయి. ఈ డ్రింక్.. శరీరంలో వేడిని తగ్గించడంతోపాటు జీర్ణక్రియనూ మెరుగుపరుస్తుంది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
7
హైదరాబాద్
బుధవారం
26 ఫిబ్రవరి 2025



## ఢిల్లీ సీఎం ఆఫీసులో అంబేడ్కర్ ఫొటో తీసేశారు



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశ రాజధాని ఢిల్లీలో విపక్ష ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), పాలక బీజేపీ మధ్య తాజాగా ఫొటోల యుద్ధం మొదలైంది. సీఎం కార్యాలయంలో అంబేడ్కర్, భగత్‌సింగ్ ఫొటోలు తీసేశారంటూ మాజీ సీఎం, ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత ఆతిశీ సోమవారం ఆరోపించారు. వాటిస్థానంలో మహాత్మాగాంధీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ ఫొటోలు పెట్టారని సభలో అనడమే గాక.. 'ఎక్స్'లో ఆ ఫొటోలను పోస్టుచేశారు. బీజేపీ దళిత వ్యతిరేకి, సిక్కు వ్యతిరేకి అని మరోసారి రుజువైందన్నారు. ఈ ఆరోపణలను సీఎం రేఖా గుప్తా, బీజేపీ నేతలు తిప్పికొట్టారు. సీఎం ఆఫీసులో గాంధీజీ, రాష్ట్రపతి, ప్రధాని ఫొటోలతో పాటు ఉన్న అంబేడ్కర్, భగత్‌సింగ్ చిత్రాలున్న ఫొటోలను సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఆప్ సర్కారు అవినీతిని బహిర్గతం చేసే 'కాగ్' నివేదికలను మంగళవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టబోతున్నామని.. వీటి భయంతోనే ఆప్ అగ్ర నేతలు ఫొటోలపై రచ్చచేస్తున్నారని కమలనాథులు మండిపడ్డారు.

## మన దగ్గర హైపర్ లూప్ ప్రాజెక్ట్ .. 300 కి.మీ. దూరం 30 నిమిషాల్లోనే..



**న్యూఢిల్లీ-నవభూమి:**దేశంలో మొట్టమొదటి బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు ముంబై- అహ్మదాబాద్ నగరాల మధ్య సిద్ధమవుతోంది. దీనికోసం ట్రాక్ పనులు కూడా జరుగుతున్నాయి. మరోవైపు దేశంలో మొట్టమొదటి హైపర్‌లూప్ ట్రాక్ కూడా రెడీ అయింది. ఈ విషయాన్ని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అధికారికంగా వెల్లడించారు. ఐఐటీ మద్రాస్ సహకారంతో భారతీయ రైల్వే, ఈ హైపర్‌లూప్ ట్రాక్‌ను 422 మీటర్ల మేరకు సిద్ధం చేసినట్లు తెలిపారు. అంటే మీరు ఢిల్లీ నుంచి జైపూర్ వరకు దాదాపు 300 కి.మీ. దూరాన్ని కేవలం 30 నిమిషాల్లోనే ప్రయాణించవచ్చన్నారు. హైపర్‌లూప్ ట్రాక్‌లో గరిష్ట వేగం గంటకు 600-1200 కి.మీ. కావడం విశేషం.భారతదేశంలో ప్రజా రవాణాను మరింత సులభతరం చేసేందుకు ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే హైపర్ లూప్ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. హైపర్‌లూప్ ప్రాజెక్టులో ఓ రైలును ప్రత్యేకంగా రూపొందించిన ట్యూబ్‌లో నడిపిస్తారు. అది కూడా అధిక వేగంతో నడుస్తుంది. ఇది ప్రజా రవాణాను వేగవంతం చేయడంలో సహాయపడుతుంది. ఇప్పుడు దేశంలో మొట్టమొదటి హైపర్‌లూప్ రైలు ట్రాక్ సిద్ధమైనందున, త్వరలో దానిపై ట్రయల్ రన్స్ ప్రారంభమవుతాయి. దేశంలో వాక్యూమ్ ట్యూబ్ ఆధారిత హైపర్‌లూప్ రైలు ప్రయాణం మొదలవుతున్న నేపథ్యంలో, ఇది దేశంలో ఐదో వేగవంతమైన రవాణా విధానం కానుంది.

బుల్లెట్ ట్రైన్ ప్రయాణం ఎప్పుడు..హైపర్‌లూప్‌లో రైలు ప్రయాణ వేగం గంటకు 600-1200 కి.మీ. వరకు ఉంటుంది. నివేదికల ప్రకారం ఇండియన్ హైపర్‌లూప్ టెస్ట్ ట్రాక్‌ను గంటకు 600 కిలోమీటర్ల వేగంతో పరీక్షించనున్నట్లు తెలుస్తోంది. ఈ విధంగా 300 కిలోమీటర్ల ప్రయాణాన్ని కేవలం 30 నిమిషాల్లోనే చేరుకోవచ్చు. మరోవైపు దేశంలో ఇప్పటికే బుల్లెట్ రైలును ప్రారంభించేందుకు సన్నాహాలు పూర్తి స్థాయిలో జరుగుతున్నాయి. గత సంవత్సరం ఏప్రిల్ 2024లో రైల్వే మంత్రి సమాచారం ఇస్తూ, భారత రైల్వేలు 2026 నాటికి దేశంలో మొదటి బుల్లెట్ రైలును నడుపుతాయన్నారు. ఈ నేపథ్యంలో దేశంలో మొదలయ్యే హై స్పీడ్ బుల్లెట్ రైలు వేగం గంటకు 320 కిలోమీటర్ల వరకు ఉంటుంది. అలా చూసినా కూడా హైపర్‌లూప్ ద్వారా ఈ ప్రయాణ దూరాన్ని కేవలం 30 నిమిషాల్లోనే చేరుకోవచ్చు.

## శివరాత్రికి ముందే మహా కుంభమేళాకు పోటెత్తిన భక్తజనం.. ఇప్పటివరకు ఎంతమంది వచ్చారంటే..



**ప్రయాగ్‌రాజ్-నవభూమి:**ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళ చివరిదశకు వచ్చేసింది. 44వ రోజున భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఈ క్రమంలో మంగళవారం కూడా సంగమం వైపు వెళ్లే రహదారులు జనసమూహంతో కనిపిస్తున్నాయి. ఈరోజు సాయంత్రం 6 గంటల నుంచి మొత్తం కుంభమేళా ప్రాంతాన్ని నో వెహికిల్ జోన్‌గా ప్రకటించారు. అయితే ఇప్పటివరకు అంటే ఫిబ్రవరి 25న మధ్యాహ్నం 12 గంటల నాటికి 63.36 కోట్ల మందికిపైగా భక్తులు సంగమంలో స్నానాలు చేశారని ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఎక్స్ వేదికగా ప్రకటించారు.ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. రేపటి నాటికి దాదాపు 65 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేయగా, ప్రస్తుతం ఈరోజు చివరి నాటికే 65 కోట్ల మంది వచ్చేలా ఉన్నారు. చివరిరోజు రేపటి తర్వాత ఈ భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ క్రమంలో మహాశివరాత్రి కోసం ఇప్పటికే ప్రత్యేక ఏర్పాట్లు చేయగా, రేపు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మహా కుంభమేళాకు హాజరై ఈ వేడుకను ముగించనున్నారు. రేపు ప్రయాగ్‌రాజ్‌లో మహాశివరాత్రి చివరి అమృతస్నానం కోసం భక్తులు శ్రీరాముని తపస్సు స్థలమైన చిత్రకూట్ నగరానికి పెద్ద సంఖ్యలో చేరుకుంటున్నారు. దీంతో చిత్రకూట్ జిల్లా యంత్రాంగం కూడా అన్ని సన్నాహాలు చేసింది.ప్రతిరోజూ లక్షలాది మంది భక్తులు చిత్రకూట్ గుండా ప్రవహించే పవిత్ర మందాకినీ గంగానదిలో స్నానం చేసి, ఆపై ఆలయంలో స్వామిని సందర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఈ క్రమంలో భక్తులు లోతైన నీటిలోకి వెళ్లకుండా అధికార యంత్రాంగం జాగ్రత్తలు తీసుకుంది. దీంతో పాటు పలువురు భక్తులు మందాకినీ నదిలో పడవ ప్రయాణం కూడా ఆస్వాదిస్తున్నారు. ఇక మహా కుంభమేళా తర్వాత ఒకేసారి 15 వేల మంది పారిశుధ్య కార్మికులు శుభ్రత డ్రైవ్‌లో పాల్గొననున్నారు. ఇది సరికొత్త గిన్నిస్ ప్రపంచ రికార్డును సృష్టిస్తుందని ఆయా వర్గాలు చెబుతున్నాయి. ఈ రికార్డు ఫలితాలను ఫిబ్రవరి 27న ప్రకటించనున్నారు.

## బెంగళూరు-సత్యసాయి మెము రైలు రద్దు

**బెంగళూరు-వభూమి:**బెంగళూరు నుంచి ప్రతిరోజూ సంచరించే



సత్యసాయి, ధర్మవరం మెము రైలుమంగళవారం నుంచి రద్దు చేస్తున్నట్లు నైరుతి రైల్వే అధికారులు సోమవారం ప్రకటించారు. పెనుకొండ, మక్కాజిపల్లి మధ్య డబ్లింగ్ పనులు కొనసాగుతున్నందున మూడు రోజులు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే 25నుంచి 27వరకు గుంతకల్లు- హిందూపురం డెము రైలు, 26 నుంచి 28వరకు హిందూపురం, గుంతకల్లు రైలు రద్దు చేసినట్లు ప్రకటించారు. 25 నుంచి 28వరకు బెంగళూరు నుంచి ధర్మవరం వెళ్లే మెమూ రైలు హిందూపురం వరకే ప్రయాణించనుంది.

## వెయ్యి ఏళ్ల నిరీక్షణ ఫలించబోతోంది.. సోమనాథ్‌లో జ్యోతిర్లింగం ప్రతిష్టిస్తున్నాం



**న్యూఢిల్లీ-నవభూమి:**శివుడు వేల ఏళ్ల క్రితం ఈ భూమిపై ప్రత్యక్షమైన వ్యక్తి, యోగి కాదన్నారు ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండర్ గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్. శివుడిని 'కాలానికి' పరిమితం చేయకూడదని.. ఆయన్ను మహాకాళ్ అని పిలుస్తారని.. ఆయన కారణాలకు కారణం అన్నారు. శివుడు 'కైలాసం'లో నివసిస్తాడని చెబుతారని.. కైలాసం అంటే కేవలం వేడుక, ఆనందం ఉన్న ప్రదేశం అని వివరించారు. శివుని సారం ప్రతి ఒక్కరిలో వ్యక్తమైనప్పుడు.. జీవితం ఒక వేడుకగా మారుతుంది అన్నారు. ఎక్కడ ఉత్సవం ఉంటుందో అక్కడ శివుడు కొలువై ఉంటారన్నారు. శివ తత్వం ఈ సృష్టి అంతటా వ్యాపించి ఉందని.. అది అనంతమైనది, నిరాకరమైనదన్నారు.

'శివ తత్వాన్ని మనం ఎలా గుర్తించగలం? దాన్ని గుర్తించడానికి ఒక గుర్తు ఉండాలని మన పూర్వీకులు చెప్పారు. ఒక బిడ్డ పుటినప్పుడు.. ఆ బిడ్డ అబ్బాయి లేదా అమ్మాయి అని మీకు ఎలా తెలుస్తుంది? జననేంద్రియాలను చూడటం ద్వారా మీరు దీన్ని నిర్ధారిస్తారు. లింగం అంటే గుర్తింపు.. లింగం అనేది వాస్తవికతను గుర్తించడానికి ఒక చిహ్నం. మన పూర్వీకులు కూడా రూపరహిత చైతన్య శక్తిని శివలింగంగా వ్యక్తీకరించారు. శివుడు, శక్తి సృష్టి యొక్క రెండు ఆధారాలు. సృష్టి యొక్క మౌనమైన, నిర్మలమైన, ఉల్లాసమైన చైతన్యాన్ని శివ లింగం రూపంలో వ్యక్తం చేయవచ్చు. భారతదేశంలో 12 ప్రదేశాలలో శివ తత్వం జ్యోతి రూపంలో కొలువై ఉంది. జ్యోతి రూపంలో కొలువై ఉన్న శివ లింగాన్ని జ్యోతిర్లింగం అంటారు. వీటిలో అతి పురాతనమైన జ్యోతిర్లింగం సౌరాష్ట్రలో ఉన్న సోమనాథ్ ఆలయంలో ఉంది. భారతదేశ చరిత్రలో ఈ ఆలయానికి ప్రత్యేక స్థానం ఉంది' అన్నారు గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్

**పవిత్ర శివలింగం యొక్క సంరక్షణ**

'సోమనాథ్ ఆలయంలోని జ్యోతిర్లిగానికి ఉన్న ప్రత్యేకమైన అయస్కాంత శక్తి కారణంగా.. అది భూమిని తాకకుండా గాలిలో వేలాడుతుండేదని చెబుతారు. అది మూడు అడుగుల ఎత్తైన అద్భుతమైన శివలింగం. క్రీ.శ. 1026లో గజనీ మొహమ్మద్ సోమనాథ్ ఆలయంపై దాడి చేసి మొత్తం ఆలయాన్ని ధ్వంసం చేయడంతో పాటు ఈ జ్యోతిర్లింగాన్ని కూడా విచ్ఛిన్నం చేశాడు. దాడి జరిగిన తర్వాత విరిగిన శివలింగం శాశ్వతంగా పోయిందని చాలా మంది భావించారు, కానీ వాస్తవానికి, ఇది రహస్యంగా భద్రపరచబడింది. ఆ పవిత్రమైన శివలింగం ముక్కలను అగ్నిహోత్రి బ్రాహ్మణ కుటుంబం సౌరాష్ట్ర నుంచి తమిళనాడుకు తీసుకువెళ్లింది. సంప్రదాయాలను అనుసరిస్తూ ఈ శివలింగం శకలాలను పూజిస్తూ వచ్చారు. శివ లింగం యొక్క ప్రాముఖ్యతను అర్థం చేకుని.. ఈ ముక్కలను తరతరాలుగా భద్రపరుస్తూ వచ్చారు. వెయ్యి సంవత్సరాల వరకు దానిని గోప్యంగా ఉంచారు'అని రవిశంకర్ వివరించారు.

**శ్రీశ్రీ రవిశంకర్**

'1924లో అగ్నిహోత్రి కుటుంబం మార్గదర్శకత్వం కోసం కంచి శంకరాచార్య చందశేఖరేంద్ర సరస్వతి మహాపెరియావర్ గారిని సంప్రదించింది. రాబోయే 100 సంవత్సరాల పాటు శివలింగాన్ని గోప్యంగా ఉంచాలని ఆయన వారికి సూచించారు. ఈ ఆదేశాన్ని పాటిస్తూ అగ్నిహోత్రి శ్రీ సీతారాం శాస్త్రి గారి కుటుంబం ఈ శివలింగాలను గోప్యంగా సంరక్షిస్తూ వచ్చింది. సీతారాం శాస్తి గారికి ఆయన తండ్రిగారు అయోధ్య రామ మందిర నిర్మాణం తర్వాతే ఈ శివలింగాలను వెలుగులోకి తీసుకురావాలని చెప్పారు. 100 సంవత్సరాల నిరీక్షణ తర్వాత సీతారాం శ్యాస్తి గారు తమ పూర్వీకుల ఆదేశం ప్రకారం కంచి శంకరాచార్య గారిని సంప్రదించారు. శంకరాచార్య పవిత్ర శివలింగాలను నా దగ్గరకు తీసుకురమ్మని సీతారాం శాస్త్రిగారికి చెప్పారు. జనవరి 2025లో 1000 సంవత్సరాల నిరీక్షణ తర్వాత నా వద్దకు సీతారాం శాస్త్రిగా గారు 11 చిన్న శివలింగాలను తీసుకుని వచ్చారు. (సోమనాథ్ జ్యోతిర్లింగం యొక్క విరిగిన శకలాలకు వీరి పూర్వీకులు శివ లింగం రూపాన్ని ఇచ్చారు.)' అంటూ వివరించారు.పురాతన సోమనాథ్ జ్యోతిర్లింగం రహస్య లక్షణాలు

'కొన్ని సంవత్సరాల క్రితం భూగర్భ శాస్త్రవేత్తలు ఈ శివలింగాలను విశ్లేషించి.. వీటికి అద్భుతమైన అయస్కాంత లక్షణాలు ఉన్నాయని తెలుసుకున్నారు. సాధారణ అయస్కాంతానికి భిన్నంగా ధృవాలలో కాకుండా ఈ శివలింగాలకు కేంద్రంలో అయస్కాంత శక్తి ఉందని తెలుసుకొని శాస్త్రవేత్తలు ఆశ్చర్యపోయారు. సాధారణంగా అయిస్కాంతంలో లోహ తత్వం ఎక్కువగా ఉంటుంది. ఈ శివలింగాలలో లోహ తత్వం తక్కువగా ఉంది. అంతేకాదు.. వీటిలో మెగ్నీషియం, సిలికా, బేరియం వంటి ధాతువులు కూడా ఉన్నాయి. ఇటువంటి శిలలు భూమి మీద ఎప్పుడూ చూడలేదని శాస్త్రవేత్తలు కూడా ఆశ్చర్యపోయారు'అంటూ వివరించారు శ్రీశ్రీ రవిశంకర్.

జ్యోతిర్లింగం

**భక్తికి నమ్మకానికి నిలువెత్తు నిదర్శనం**

'ఈ శివలింగంపై ఎన్నో దాడులు జరిగాయి. అన్నింటిని ఎదుర్కొని ఈ శివలింగం భక్తికి నమ్మకానికి నిదర్శనంగా నిలిచింది. 500 సంవత్సరాల తరువాత అయోధ్యలోని రామాలయం పునర్‌నిర్మించినట్లే.. 1,000 సంవత్సరాల తరువాత వాస్తవిక సోమనాథ్ లింగం యొక్క పునఃస్థాపన శాస్త్రోక్తంగా జరగబోతుంది. ఈ అద్భుత ఘట్టం దేశానికి ఎంతో గర్వకారణం, ఆధ్యాత్మిక మేల్కొలుపు' అంటూ వివరించారు.

**భారత యాత్ర, పునఃస్థాపన**

'ఈ అద్భుతమైన, పవిత్రమైన శివలింగం వెలుగులోకి రావటంతో దీని యాత్ర ముగియలేదు. ఈ శివలింగాన్ని రామేశ్వరం తీసుకుని వెళ్లి.. అక్కడ నుంచి దేశంలో అన్ని జ్యోతిర్లింగ స్టానాలకు వెళ్లి.. చివరగా దీని యథార్థ స్థానమైన సోమనాథ్‌లో ప్రతిష్టించాలని అనుకుంటున్నాము. ఇలా చేయటం వల్ల దేశ ప్రజలందరూ ఈ వాస్తవిక జ్యోతిర్లింగాన్ని దర్శించుకోవచ్చు. ఈ ప్రక్రియలో ముఖ్యమైన భాగం.. ఈ శివలింగాలకు కళాకర్షణ చెయ్యటం. దీని కోసం 40 రోజుల పాటు వీటికి పూజలు చేస్తాం. కళాకర్షణ అయ్యాక వీటిని తిరిగి యథార్థ స్థానమైన సోమనాథ్‌లో పునఃస్థాపన చేస్తాం. 1000 సంవత్సరాల నిరీక్షణ తర్వాత ఈ పవిత్ర శివలింగాలు తమ యథార్థ స్థానాన్ని చేరుకోబోతున్నాయి' అని గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్ తెలిపారు.

## ఢిల్లీ మద్యం పాలసీతో రూ.2 వేల కోట్ల నష్టం.. కాగ్ సంచలన నివేదిక



**న్యూఢిల్లీ-నవభూమి:**దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ మద్యం పాలసీపై కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) సంచలన నివేదికను బయటపెట్టింది. గత ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ పాలసీతో ప్రభుత్వ ఖజానాకు రూ.2 వేల కోట్ల మేర నష్టం వాటిల్లినట్టు పేర్కొంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నిలకు ముందు కాగ్ నివేదిక బయటకు రాగా.. తాజాగా బీజేపీ ప్రభుత్వం దీనిని అసెంబ్లీ ముందుంచింది. నిపుణుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోలేదని, ఫిర్యాదులు వచ్చినా బిడ్డింగును అనుమతించారని కాగ్ ఆరోపించింది. ఉల్లంఘనలపై జరిమానా విధించలేదని, పాలసీ రూపకల్పనలో పారదర్శకత పాటించకపోవడం వంటి చోటుచేసుకున్నాయని కాగ్ తూర్పారబట్టింది.

ఢిల్లీ కొత్త మద్యం విధానం కారణంగా ప్రభుత్వం రూ.941.53 కోట్ల ఆదాయం కోల్పోయిందని కాగ్ తన నివేదికలో పేర్కొంది. అలాగే, లైసెన్సు ఫీజుల కింద మరో రూ.890.15 కోట్లు నష్టపోయినట్టు తెలిపింది. అంతేకాదు, లైసెన్సుదారులకు మినహాయింపుల రూపంలో మరో రూ.144 కోట్ల పోగొట్టుకోవాల్సి వచ్చిందని వివరించింది. మొత్తంగా ఈ పాలసీ వల్ల రూ.2002.68 కోట్ల మేర ప్రభుత్వం ఆదాయాన్ని కోల్పోయిందని కాగ్ దర్యాప్తులో వెల్లడైనట్టు నివేదిక స్పష్టం చేసింది.కాగా, కేజ్రీవాల్ సర్కారు 2021లో తీసుకొచ్చిన నూతన మద్యం పాలసీపై అప్పట్లో విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో ఆప్ ప్రభుత్వం దీనిని వెనక్కి తీసుకుంది. లెఫ్టినెంట్ గవర్నర్ ఫిర్యాదుతో ఈ వ్యవహారంపై ఈడీ, సీబీఐ రంగంలోకి దిగాయి. కేసులు నమోదుచేసి దర్యాప్తులో భాగంగా అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా సహా పలువురి నేతలను అరెస్ట్ చేశాయి. సౌత్ గ్రూప్‌కి లబ్ధి చేకూర్చేలా నిబంధనలు తీసుకొచ్చి, క్రిడ్ ప్రోకోకు పాల్పడ్డారనీ, ఈ వ్యవహారంలో వచ్చిన రూ.100 కోట్లను గోవా ఎన్నికల కోసం ఆప్ ఖర్చుచేసిందనేది ప్రధాన ఆరోపణ. మద్యం కుంభకోణం కేసులో జైలుకెళ్లిన కేజ్రీవాల్, సిసోడియాలు బెయిల్‌పై విడుదలైన సంగతి తెలిసిందే.మరోవైపు, కొత్త ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత అసెంబ్లీ సమావేశాల తొలిరోజే అధికార బీజేపీ, ప్రతిపక్ష ఆప్ మధ్య మాటల యుద్ధం కొనసాగింది. ఇప్పటికే అసెంబ్లీలో అంబేడ్కర్, భగత్ సింగ్ ఫొటోలను తొలగించారని ఆప్ ఆరోపిస్తోందది. ఈ క్రమంలో మొదటి రోజు లెఫ్టినెంట్ గవర్నర్ ప్రసంగాన్ని ఆప్ ఎమ్మెల్యేలు అడ్డుకునే ప్రయత్నం చేశారు. పోడియం వద్దకు వచ్చి నినాదాలు చేస్తూ ఆటంకం కల్పించారు. దీంతో 15 మంది ఆప్ ఎమ్మెల్యేలను స్పీకర్ సస్పెండ్ చేశారు.

## పూరీ సమీపంలోని బంగాళాఖాతంలో భూకంపం




**న్యూఢిల్లీ-నవభూమి:**బంగాళాఖాతంలో మంగళవారం ఉదయం భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 5.1 తీవ్రతతో భూకంపం వచ్చినట్టు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ (ఎన్‌సీఎస్) వెల్లడించింది. ఒడిశాలోని పూరీ తీరానికి సమీపంలో 91 కి.మీ లోతున ఉదయం 6.10 గంటలకు భూకంపం సంభవించినట్టు తెలిపింది. దీని ప్రభావంతో పశ్చిమ్ బెంగాల్, ఒడిశాలోని పలు ప్రాంతాల్లో ప్రకంపనలు చోటుచేసుకున్నట్లు ఎన్‌సీఎస్ పేర్కొంది. కోల్‌కతా, భువనేశ్వర్ సహా చాలాచోట్ల ప్రకంపనలు వచ్చినట్టు తెలిపింది. కోల్‌కతా నగరంలో రిక్టర్ స్కేల్‌పై 5.3 తీవ్రతగా నమోదయినట్టు తెలుస్తోంది. భూకంపం వల్ల ఎటువంటి నష్టం జరిగిందా? అనేది? స్పష్టత లేదు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

కాగా, సోషల్ మీడియాలో చాలా మంది యూజర్లు భూకంపం గురించి పోస్ట్‌లు పెడుతున్నారు. ఎక్స్ (ట్విట్టర్)లో హ్యాష్ ట్యాగ్ ట్రెండ్ అవుతోంది. తీవ్రత గురించి, ఆ ప్రాంతాల్లోని వ్యక్తుల భద్రత గురించి ఆరా తీస్తున్నారు."భూకంప హెచ్చరిక! కోల్‌కతాలో ఉదయం 6:10 గంటలకు గూగుల్‌లో భూకంప హెచ్చరిక వచ్చింది.. ఒడిశా నుంచి 175 కి.మీ దూరంలో భూకంప కేంద్రం ఉండొచ్చని నివేదికలు సూచిస్తున్నాయి... మరెవరైనా ప్రకంపనలను అనుభవించారా? అధికారిక నిర్ధారణ కోసం వేచి చూస్తున్నాను.. అప్రమత్తంగా ఉండండి.. సురక్షితంగా ఉండండి!" అని ఓ నెటిజన్ ట్వీట్ చేశారు.కాగా, కోల్‌కతా భూకంపాలు సంభవించే మూడో జోన్‌లో ఉంది. అంటే, భూకంపాల ముప్పు మధ్యస్థంగా ఉంటుంది. ఈశాన్య భారతదేశం, హిమాలయాలు లేదా గుజరాత్ వంటి ప్రదేశాల మాదిరిగా భారీ భూకంపాలకు గురయ్యే అవకాశం లేనప్పటికీ.. అప్పుడప్పుడు నగరాన్ని ప్రకపంనలు కుదిపేస్తున్నాయి. బంగాళాఖాతం, నేపాల్ లేదా ఈశాన్య భారత్ వంటి సమీప ప్రాంతాలలో భూకంప కార్యకలాపాల వల్ల ప్రకంపనలు చోటుచేసుకుంటు న్నాయి.హిమాచల్ ప్రదేశ్‌లోని మండిలో ఆదివారం ఉదయం స్వల్ప భూకంపం సంభవించింది. మండి జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రకంపనలు నమోదయినా.. ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టం మాత్రం వాటిల్లలేదు. రిక్టర్ స్కేల్‌పై 3.7 తీవ్రతగా నమోదయిన ఈ భూకంప కేంద్రాన్ని సుందర్‌నగర్ సమీపంలో కియార్గీ వద్ద 7 కిలోమీటర్ల లోతున ఉన్నట్టు గుర్తించారు.

## రైతుల కోసం ఈ పథకాలు.. వీటి వల్ల ఎన్నో లాభాలు.. ఇదే అర్హత..



**న్యూఢిల్లీ-నవభూమి:**దేశ ప్రజల కోసం కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఎన్నో పథకాలను తీసుకు వచ్చింది. విద్యార్థులు, మహిళలే కాకుండా.. వ్యాపారస్థులతోపాటు రైతుల కోసం పలు పథకాలను కేంద్రం ప్రవేశపెట్టింది. ఈ పథకాల ద్వారా రైతులు పలు ప్రయోజనాలు పొందుతున్నారు. ఈ పథకాల వల్ల వ్యవసాయ రంగం పురోగతి సాధించడమే కాకుండా.. రైతులకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారికి వెన్నుదన్నుగా ఉంటుంది. అందులోభాగంగా పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా పెట్టుబడి సాయాన్ని కేంద్రం అందిస్తోంది.ఈ పథకంలో భాగంగా రైతుల ఖాతాల్లో కేంద్రం నగదు జమ చేస్తోంది. అలాగే పంటల నష్ట పరిహారం కోసం పీఎం ఫసల్ బీమా యోజనను సైతం అందిస్తోంది. వీటితో పాటు నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్ స్కీమ్, సీడ్ విలేజ్ స్కీమ్, ప్రధాన మంత్రి క్రిషి సంచాయ్ యోజన, పీఎం కుసుమ్ స్కీమ్, సాయిల్ హెల్త్ కార్డ్ స్కీమ్, అగ్రికల్చర్ ఇన్‌ఫ్రా ఫండ్ స్కీమ్ తదితర పథకాలను రైతులకు ప్రభుత్వం అందిస్తోంది.పీఎం ఫసల్ బీమా యోజన:ఈ పథకం ద్వారా రైతులకు నష్టం వచ్చిన సందర్భంలో కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది. ముఖ్యంగా రైతులు... పలు విపత్తులు ఎదుర్కొంటారు. అందులోభాగంగా పంటకు తెగుళ్లు సోకడం లేకుంటే.. కరువు సంభవించడం జరుగుతోంది. దీంతో రైతుల పంటలు దెబ్బతింటాయి. అలాంటి వేళ.. పీఎం ఫసల్ బీమా యోజన పథకం ద్వారా రైతులకు కేంద్రం ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది.

పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన:ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం ద్వారా రైతుల పెట్టుబడి కోసం ప్రతి ఏడాది రూ. 6 వేలు.. అది కూడా రూ. 2 వేలు చొప్పున మూడు విడతలగా వారికి అందిస్తోంది. ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలంటే పీఎం కిసాన్ అధికారిక వెబ్ సైట్‌లోకి వెళ్లి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది. ఈ పథకంలో భాగంగా రూ. 11 కోట్ల రూపాయలకు పైగా కేంద్ర ప్రభుత్వం రైతులకు సహాయంగా అందిస్తోంది. ఈ పథకం వల్ల కోట్లాది మంది రైతులకు లబ్ధి చేకూరుతోంది.

**కిసాన్ క్రెడిట్ కార్డ్:**

దేశానికి రైతే వెన్నుముక. అయితే చాలా సందర్భాల్లో వారి వద్ద పంటకు పెట్టుబడి పెట్టేందుకు చేతిలో సరిపడా నగదు ఉండదు. ఆ సమయంలో వారికి సహాయం సైతం అందదు. అలాంటి వేళ.. రైతులకు ఎటువంటి హామీ లేకుండా రుణాలను అందించాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. అందుకోసం.. 1998లో కిసాన్ క్రెడిట్ కార్డులను కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చింది.అయితే ఈ పథకం ద్వారా కేవలం రుణాన్ని అందించడం మాత్రమే కాకుండా రైతుల తీసుకున్న వడ్డీలో నాలుగు శాతం రాయితీని సైతం అందిస్తుంది. ఇటువంటి పథకాల వలన రైతుల పెట్టుబడి, రుణాలను తిరిగి చెల్లించడానికి ఎంతో ఉపయోగపడుతోంది.

## మాజీ సీఎం సంచలన కామెంట్స్.. అన్నాడీఎంకే పార్టీ నాదే..



**చెన్నై- నవభూమి:** మాజీ ముఖ్యమంత్రి జయలలిత మృతి తర్వాత, ఎన్నడూ లేని విధంగా అన్నాడీఎంకే వరుస ఓటములు చవిచూడటానికి ఆ పార్టీలో కొనసాగుతున్న ఏక నాయకత్వమే కారణమని మాజీ ముఖ్యమంత్రి ఒ.పన్నీర్‌సెల్వం అన్నారు. జయ జయంతి సందర్భంగా మెరీనాబీచ్ కామరాజర్‌రోడ్డులోని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి, చిత్రపటానికి ఓపీఎస్, ఆయన అనుచరులు పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఓపీఎస్ మీడియాతో మాట్లాడు తూ.. రాష్ట్ర ప్రజలంతా మళ్ళీ జయ పాలన రావాలని కోరుకుంటున్నారని, ఆమె బ్రతికున్నంతవరకూ పార్టీని ఉన్నతస్థితికి చేర్చారని, ఆ తర్వాత పార్టీలో ద్వంద్వ నాయకత్వం ఉన్నప్పు డు బలం బాగా పుంజుకుందన్నారు. ఏకనాయకత్వం వచ్చినప్పటి నుండి పార్టీ ప్రతిష్ట క్రమంగా తగ్గుతూ వస్తోందన్నారు.పార్టీలోని సీనియ ర్ నేతలంతా పార్టీ నాశనమైనా పరవాలేదుగానీ, ఏకనాయకత్వమే కావాలని కోరుకుంటున్నారని, ఇది మంచిది కాదన్నారు. పార్టీలో నిరంకుశధోరణి పెరుగుతున్నాయన్నారు. పార్టీ నుంచి విడిపోయినవారిందరినీ కలుపుకుని అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తే అన్నాడీఎంకే గెలిచి అధికారంలోకి వస్తుందని, అయితే ఈ దిశగా పార్టీ నాయకులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గర్హనీయమని ఓపీఎస్ వ్యాఖ్యానించారు.

## కిక్కిరిసిన అయోధ్య ఆలయం.. రామ్‌లల్లా దర్శనం కోసం బారులు తీరిన భక్తులు..



**అయోధ్య- నవభూమి:** అయోధ్యలో కొలువుదీరిన రామ్‌లల్లాను దర్శించుకునేందుకు భక్తులు ఎగబడుతున్నారు. రోజూ లక్షల సంఖ్యలో జనం రామయ్యను దర్శించుకుంటున్నారు. ఇంకా నిర్మాణ దశలోనే ఉన్న ఆ ఆలయానికి భక్తుల తాకిడి విపరీతంగా ఉన్నది. కుంభమేళాలో పుణ్య స్నానాలు చేసేందుకు వెళ్తున్న భక్తులు.. ఆ భక్తిభావంతోనే రామయ్య సన్నిధికి కూడా తరలివస్తున్నారు. దీంతో అయోధ్య వీధులన్నీ కిక్కిరిసిపోయాయి.ప్రతి క్షణం వేల సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుంటున్నారు. శ్రీ రామ జన్మభూమి స్థలంలో నిర్మించిన నూతన ఆలయానికి అపరిమిత సంఖ్యలో భక్తులు పోటెత్తుతున్నారు. కుంభమేళా నుంచి డైరెక్టుగా అయోధ్య చేరుకుంటున్నారు. అనేక లైన్లలో భక్తుల్ని రామయ్య దర్శనం కోసం పంపించే ఏర్పాట్లు చేశారు.రామజన్మ భూమిలో భక్త కోటి ప్రవాహాన్ని .. యాత్రికులు తమ మొబైళ్లలో బంధిస్తున్నారు. రామ్‌లల్లా దర్శనం కోసం వెళ్లిన ఓ భక్తుడు తీసిన వీడియోను పోస్టు చేస్తున్నాం. ఆలయ ప్రవేశ ద్వారం వద్ద.. వేల సంఖ్యలో భక్తులు రామనామాన్ని స్మరిస్తూ ముందుకు వెళ్తున్నట్లు ఆ వీడియోలో ఉంది.

## శ్యాం పిట్రోడా అటవీ భూమిని ఆక్రమించారు

**బెంగళూరు-నవభూమి:** కాంగ్రెస్ సీనియర్ నేత, రాహుల్‌గాంధీ ఆప్తుడు శ్యాం పిట్రోడా భూ ఆక్రమణకు పాల్పడినట్టు లోకాయుక్తకు ఫిర్యాదు అందింది. బీజేపీ సీనియర్ నేత ఎన్ఆర్ రమేష్ సోమవారం సమగ్ర రికార్డులతో లోకాయుక్త అధికారులకు ఈ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ రమేష్ మీడియాతో మాట్లాడారు. బెంగళూరు యలహంక సమీపంలోని జారకబండ అటవీ రిజర్వు ప్రాంతంలో 12.35 ఎకరాల భూమిని శ్యాం పిట్రోడాకు 2001లో లీజు పద్ధతిలో కేటాయించారని తెలిపారు. 2011లో కాంట్రాక్టు ముగిసినా పిట్రోడా ఆ భూమిని తన ఆ?ధీనంలోనే ఉంచుకున్నారని తెలిపారు. ఆ భూమిలో ఔషధ మొక్కలు సాగు ద్వారా ఏటా కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్నారన్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో ఆ భూమి విలువ రూ.400 కోట్లకు పైగా ఉంటుందని తెలిపారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
8 | హైదరాబాద్ బుధవారం 26 । ఫిబ్రవరి । 2025

# హెల్దీ ఇండియా కోసం, చిరు, రజనినీ నామినేట్ చేసిన మోహన్‌లాల్



దేశంలో ఊబకాయం సమస్యను అధిగమించేందుకు చర్యలు చేపట్టాలని ప్రధాని నరేంద్ర మోదీపిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఒబెసిటీ సమస్య గురించి ప్రధారి మోదీ ఆదివారం 'మన్ కీ బాత్'లో ప్రస్తావించారు. "2022లో ప్రపంచ ఆరోగ్యసంస్థ ఇచ్చిన గణాంకాల ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా 250 కోట్ల మంది అధిక బరువుతో బాధ పడుతున్నారు. ప్రతీ ఎనిమిది మందిలో ఒకరు ఊబకాయం సమస్యను ఎదుర్కొంటున్నారు. ఇది చాలా ఆందోళనకర అంశం. దీన్ని అధిగమించేందుకు మనమంతా కృషి చేయాలి. అది మన బాధ్యత. తినే ఆహారంలో వంటనూనె వాడకాన్ని కనీసం పది శాతం మేర తగ్గించుకోవాలి" అని ప్రధాని పిలుపునిచ్చారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలంటూ పది మంది ప్రముఖులను మోదీ నామినేట్ చేశారు. వారిలో అగ్ర కథానాయకుడు మోహన్‌లాల్‌పేరు ఉండడంతో తాజాగా ఆయన స్పందించారు. తన పేరును నామినేట్ చేసినందుకు మోదీకి ధన్యవాదాలుతెలిపారు. ఈ మేరకు పోస్ట్ పెట్టారు. హెల్దీ ఇండియాను నిర్మిద్దామంటూ.. మోహన్‌లాల్ కూడా 10 మంది సినీ ప్రముఖులను నామినేట్ చేశారు.

నవచిత్ర



# వీరమల్లు బల్లగుద్దినా అభిమానులు నమ్మడం లేదా!



పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా జ్యోతికృష్ణ తెరకెక్కిస్తోన్న హరిహర వీరమల్లు మార్చి 28న రిలీజ్ అవుతున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే టీజర్లు రిలీజ్ అయ్యాయి. ఒక్కొక్కటిగా లిరికల్ సింగిల్స్ రిలీజ్ అవుతున్నాయి. మార్చి 28 అంటే రిలీజ్ కి ఇంకా సరిగ్గా నెల రోజుల సమయం ఉన్నట్లు. ఈలోపు చిత్రీకరణ సహా..పోస్ట్ ప్రొడక్షన్ పనులు మొత్తం పూర్తవ్వాలి. చేతికి తొలి కాపీ రావాలి. సెన్సార్ పూర్తవ్వాలి. ఇలా ఇంత తతంగం ఉంది. కానీ సినిమాకి ఇంకా పవన్ కళ్యాణ్ నాలుగు రోజులు డేట్లు ఇస్తే తప్ప షూటింగ్ పూర్తి కాదు. ఆ నాలుగు రోజులు పవన్ ఎప్పుడు ఇస్తాడా? అని మేకర్స్ మూడు నెలలుగా కళ్లు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నారు. ఇంతవరకూ అది సాధ్యపడలేదు. మిగతా సమయాన్ని రాజకీయాలకు కేటాయించడంతోనే పవన్ కి సరిపోతుంది. ఆ నాలుగు రోజులు పవన్ ఎప్పుడు ఇస్తాడు? అన్నది తెలియదు. కానీ మార్చి 28న మాత్రం రిలీజ్ అవుతుందని యూనిట్ బల్లగుద్ది మరీ చెబుతుంది. మరి ఇది జరుగుతుందా? లేదా? అన్న అనుమానాలు మాత్రం అభిమానుల్లో అంతే బలంగా ఉన్నాయి. ఇది జరగదు అని కొంత మంది అభిమానులు అంతే కాన్ఫిడెంట్ గానూ ఉన్నారు. అందుకు కొన్ని ఆధారాలు కూడా చూపిస్తున్నారు. మార్చి 28న వీరమల్లు రిలీజ్ అయితే నితిన్ రాబిన్ హుడ్ ఎందుకు రిలీజ్ అవుతుంది? అలాగే నాగవంశీ తన మ్యాడ్ స్క్వేర్‌ని ఎందుకు రిలీజ్ చేస్తాడు? డెకాయిట్ షూటింగ్ అప్డేట్ ఇచ్చిన మృణాల్ నితిన్, నాగవంశీ పవన్ కి అభిమానులు. విధేయులుగా ఉంటారు. పవన్ కి పోటీగా నితిన్ సినిమా రిలీజ్ చేయడు. పవన్ సినిమా రిలీజ్ అయితే నా సినిమా ఎలా రిలీజ్ చేస్తానని నాగవంశీ అంటాడు. ఇవే సందేహాలు అభిమానులు రెయిజ్ చేస్తూ వీరమల్లు రిలీజ్ కాదంటున్నారు. పక్కాగా వీరమల్లు రిలీజ్ అవుతుందనుకుంటే నితిన్..నాగవంశీలు తమ సినిమాల్ని ఇప్పటికే వాయిదా వేసుకునే వారు అని అంటున్నారు. మరి ఈప్రచారానికి ఫుల్ స్టాప్ పడాలంటే? మరికొన్ని రోజులు ఆగాల్సిందే.

# వాళ్లిద్దరి పాలిట రష్మిక అదృష్ట దేవతవ్వాలా!



నేషనల్ క్రష్ రష్మిక మందన్నా ఎదురు లేకుండా దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. వరుస విజయాలతో పాన్ ఇండియాలోనే అమ్మడు ఓ బ్రాండ్ గా మారిపోయింది. టాలీవుడ్ అయినా..బాలీవుడ్ అయినా? రష్మిక సినిమా చేసిందంటే? అదో బ్రాండ్ గా మారిపోతుంది. యానిమల్ లో రణబీర్ కి కపూర్ కి జోడీగా నటించింది. ఆ సినిమా బ్లాక్ బస్టర్ అయింది. బాక్సాఫీస్ వద్ద 900 కోట్ల వసూళ్లను సాధించింది. రణబీర్ కపూర్ కి ఇమేజ్ ని తెలుగులోనే పెంచింది. ఇక పుష్ప-2 లో శ్రీవల్లిగా అమ్మడు ఏ రేంజ్ లో పెర్ఫార్మెన్స్ ఇచ్చిందో చెప్పాల్సిన పనిలేదు. నటనతో పాటు ఫీలింగ్స్ ఫీలింగ్స్అంటూ ఓ ఊపు ఊపేసింది. ఈ సినిమా ఏకంగా రికార్డులనే చేరిపేసింది. బాక్సాఫీస్ వద్ద 1870 కోట్లకు పైగావ సూళ్లను సాధించింది. ఇక ఇటీవల రిలీజ్ అయిన ఏసుబాయి పాత్రలో రష్మిక నటన నటిగా మరో మెట్టు పైన నిలబెట్టింది. ఈ సినిమా 400 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. వరుస విజయాల్లో ఉన్న విక్కీ కౌశల్ ని ఈ విజయం మరింత గొప్ప స్థానంలో నిలబెట్టింది. ఇలా వరుసగా రష్మిక మొత్తంగా 3000 కోట్లకు పై వసూళ్ల ప్రాజెక్ట్ ల్లో భాగమైంది. వాటిలో రష్మిక పాత్ర ఎంతో కీలకమైందన్నది కాదనలేని నిజం. దీంతో రష్మిక పై బరువైన బాధ్యత పడింది. ప్రస్తుతం రష్మిక-సల్మాన్ ఖాన్ జంటగా మురగదాస్ సికిందర్‌చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. భారీ యాక్షన్ థ్రిల్లర్ ఇది. రిలీజ్ అయిన ప్రచార చిత్రాలతో మంచి హైప్ క్రియేట్ అవుతుంది. అయితే సల్మాన్ ఖాన్ -మురగదాస్ ఇద్దరు ఫ్లాప్ ల్లోనే ఉన్నారు. కొంత కాలంగా వారు చేస్తోన్న ప్రయత్నాలేవి బాక్సాఫీస్ వద్ద ఫలించడం లేదు. ఇంకా చెప్పాలంటే టైగర్ 3తర్వాత సల్మాన్ కి సరైన హిట్ ఒక్కటీ లేదు. సర్కార్ తర్వాత మురగదాస్ కి కూడా సక్సెస్ పడలేదు. ఆ తర్వాత చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఈ నేపథ్యంలో ఇద్దరికీ రష్మిక తనలో సక్సెస్ సెంటిమెంట్...లక్ ని షేర్ చేయాల్సిన సమయం ఇది. రష్మిక సక్సెస్ వేవ్ లో భాగంగా సికిందర్ కూడా బ్లాక్ బస్టర్ అవ్వాలని అభిమానులు కోరుకుంటున్నారు.

# అదే నిజం అయితే ఇంకా పెద్ద హిట్టే



'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో ఈ సంక్రాంతికి వచ్చి అలరించారు వెంకటేశ్. ఈ సినిమా ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందా అని అభిమానులంతా ఎదురుచూస్తున్నారు. ఈ కామెడీ ఎంటర్‌టైనర్ ఓటీటీ హక్కులను జీ5 కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. త్వరలోనే ఈ చిత్రం జీ5లో ప్రసారం కానుంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. థియేటర్‌లో ఈ సినిమా నిడివి కారణంగా కొన్ని కామెడీ సన్నివేశాలను అనిల్ రావిపూడి తొలగించారట. తాజాగా ఓటీటీ వెర్షన్‌లో ఆ సన్నివేశాలన్నిటినీ యాడ్ చేయాలని భావిస్తున్నారని తెలిసింది. మార్చి 1న ఈ సినిమా స్ట్రీమింగ్ కానున్నట్లు సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం అవుతోంది.ఫ్లాష్‌బ్యాక్‌లో మీనాక్షి చౌదరి, వెంకటేశ్‌ల మధ్య కొన్ని కామెడీ సీన్స్‌ను యాడ్ చేయనున్నారు. ఈ సీన్స్ సినిమాకు మరింత బలాన్నిస్తాయని టీమ్ భావిస్తోంది. అలాగే మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేశ్‌ల మధ్య కూడా మరికొన్ని సన్నివేశాలు కలపనున్నారట. అదే నిజం అయితే థియేటర్లో సాధించిన విజయం కంటే ఓటీటీ రెట్టింపు విజయం సాదిస్తుందని చెప్తున్నారు. ఈ విషయంపై టీమ్ అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.



# డెకాయిట్ షూటింగ్ అప్డేట్ ఇచ్చిన మృణాల్

ఈ నేపథ్యంలోనే మృణాల్ డెకాయిట్ గురించి అప్డేట్ ఇచ్చింది. పేపర్ వెయిట్‌ను చేత్తో గుండ్రంగా తిప్పుతూ తాను డెకాయిట్ షూట్ లో ఉన్న విషయాన్ని వెల్లడించింది మృణాల్. సీతారామం సినిమాతో తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చిరస్థానాన్ని సంపాదించుకున్న మృణాల్ ఠాకూర్ మొదటి సినిమాతోనే మంచి సక్సెస్ అందుకుంది. అయితే మృణాల్ చివరగా విజయ్ దేవరకొండతో కలిసి ఫ్యామిలీ స్టార్ సినిమాతో ఆడియన్స్ ను పలకరించింది. ప్రస్తుతం మృణాల్ అడివి శేష్ తో కలిసి డెకాయిట్ సినిమాలో నటిస్తోంది. ఈ సినిమాలో మృణాల్ ఫస్ట్ లుక్ ను చూసి అందరూ ఆశ్చర్యపోయారు. మృణాల్ ఫస్ట్ లుక్ తర్వాత డెకాయిట్ నుంచి ఎలాంటి అప్డేట్ వచ్చింది లేదు. దీంతో ఈ సినిమా అప్డేట్స్ తెలుసుకోవాలని ఆడియన్స్ ఎంతో ఆసక్తిగా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే మృణాల్ డెకాయిట్ గురించి అప్డేట్ ఇచ్చింది. పేపర్ వెయిట్‌ను చేత్తో గుండ్రంగా తిప్పుతూ తాను డెకాయిట్ షూట్ లో ఉన్న విషయాన్ని వెల్లడించింది మృణాల్. డబుల్ ఎంటర్టైన్మెంట్ తో మ్యాడ్ స్క్వేర్ టీజర్ ఇప్పటివరకు రొమాంటిక్, ఫ్యామిలీ డ్రామా సినిమాల్లో నటించిన మృణాల్ కు ఈ సినిమా పూర్తి భిన్నంగా ఉండనుంది. మృణాల్ నటిస్తున్న మొదటి థ్రిల్లర్ సినిమా డెకాయిట్. ఫస్ట్ లుక్ లో మృణాల్ ను చూసి షాకైన అభిమానులు ఈ యాక్షన్ థ్రిల్లర్ లో అమ్మడిని ఎప్పుడెప్పుడు చూస్తామా అని ఎదురుచూస్తున్నారు. పోస్టర్ లో మృణాల్ లుక్ చాలా భీకరంగా కనిపించడంతో డెకాయిట్ పై ఉన్న అంచనాలు మరింత పెరిగాయి. ఇదిలా ఉంటే డెకాయిట్ మూవీతో షానీల్ డియో దర్శకుడిగా ఇండస్ట్రీకి పరిచయం కాబోతున్నాడు. సుప్రియ యార్లగడ్డ, సునీల్ నారంగ్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమా తెలుగు, హిందీ భాషల్లో రూపొందుతుంది. తనకు ద్రోహం చేసిన తన ఎక్స్ లవర్ పై ప్రతీకారం తీర్చుకునే కోపంతో ఉన్న దోషి కథగా డెకాయిట్ ఉండబోతుంది. ఈ సినిమాపై అడివి శేష్, మృణాల్ ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. వాస్తవానికి ఈ సినిమా ముందుగా శృతి హాసన్ దగ్గరకు వెళ్లింది. టీజర్ కూడా రిలీజ్ చేసిన తర్వాత కొన్ని కారణాల వల్ల శృతి తప్పుకోవడంతో ఆ ప్లేస్‌లోకి మృణాల్ వచ్చింది.

# 'శివ శివ శంకరా' మార్మోగిపోతోంది



మంచు విష్ణు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ విరామ సమయంలో వారు స్వామివారిని దర్శించుకొని హుండీలో కానుకలు సమర్పించారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలను అందజేశారు. ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానున్న 'కన్నప్ప' చిత్రం మంచి విజయం సాధించాలని స్వామి వారిని వేడుకున్నట్లు విష్ణు తెలిపారు. ఈ సినిమా నుంచి వచ్చిన 'శివా శివా శంకరా' అనే పాట సోషల్ మీడియాలో చార్ట్ బస్టర్‌గా నిలిచింది. ఈ శివరాత్రికి అన్ని చోట్లా ఈ పాటే మార్మోగిపోయేలా ఉందాని చిత్ర బృందం చెబుతోంది. ఇప్పటికే ఈ పాటను 80 మిలియన్ల (8 కోట్ల) మంది వీక్షించారు. రెండు లక్షలకు పైగా రీల్స్ చేశారు. మహా శివరాత్రి సందర్భంగా ఈ పాట మరింతగా ట్రెండ్ అవుతోంది. విష్ణు మంచు మాట్లాడుతూ.. 'శివా శివా శంకరా' పాటకు వచ్చిన అద్భుతమైన స్పందన చూసి మేం చాలా సంతోషిస్తున్నాం. ప్రజలు దానిని స్వీకరించిన విధానం, రీల్స్ చేస్తూ తమ తమ భక్తిని ప్రదర్శిస్తుండటం ఆనందంగా ఉంది. ఇంతలా ఈ పాట ట్రెండ్ అవుతుందని మేం ఊహించలేదు. శివరాత్రి వస్తున్నందున ఈ పాట మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటుందని అర్థం అవుతోంది' అని అన్నారు.ఇందులో విష్ణు మంచు కన్నప్ప పాత్రను పోషిస్తుండగా.. రుద్రుడిగా ప్రభాస్, మహా శివుడిగా అక్షయ్ కుమార్ కనిపించబోతున్నారు. ఈ చిత్రంలో మోహన్ బాబు, మోహన్‌లాల్, కాజల్ అగర్వాల్ వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఈ మూవీకి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ఏప్రిల్ 25న గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది.

# కోల్‌కతా నైట్ రైడర్స్ కెప్టెన్ బాధ్యతలు స్వీకరించేందుకు రెడీగా ఉన్నా : వెంకటేశ్ అయ్యర్



**బెంగుళూరు-నవభూమి:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో రాబోయే సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టును కెప్టెన్‌గా నడిపించాలని ఉందని ఆ జట్టు ఆల్ రౌండర్ వెంకటేశ్ అయ్యర్ కోరికను వ్యక్తం చేశాడు. తనకు కెప్టెన్‌గా అనుభవం లేదని.. అయినా జట్టును నడిపించే అవకాశం వస్తే అందుకు సిద్ధంగా ఉంటానని తెలిపాడు. ఐపీఎల్ ఈ ఏడాది మార్చిలో ప్రారంభం కానున్నది. తొలి మ్యాచ్‌లో డిపెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్, బెంగళూరు జట్టును ఢీకొట్టనున్నది. అయితే, కేకేఆర్ జట్టుకు కెప్టెన్ లేదు. ఇప్పటి వరకు ఎవరికి జట్టు పగ్గాలు అప్పగిస్తుందనే విషయాన్ని వెల్లడించలేదు. శ్రేయాస్ అయ్యర్ గత సీజన్‌లో కేకేఆర్‌కు కెప్టెన్‌గా వ్యవహరించాడు. అయ్యర్‌ను కేకేఆర్ రిటైన్ చేసుకోలేదు. జెడ్డా వేదికగా జరిగిన ఐపీఎల్ మెగా వేలంలో పంజాబ్ కింగ్స్ జట్టు అయ్యర్‌ను భారీ ధరకు కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా.. కెప్టెన్సీపై వెంకటేశ్ అయ్యర్ మాట్లాడుతూ.. జట్టు పగ్గాలు చేపట్టేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ప్రకటించాడు. తాను ఎప్పుడూ ఇదే చెబుతున్నానని.. కెప్టెన్సీ అనేది ఒక ట్యాగ్ మాత్రమేనన్నారు. నాయకత్వంపై నమ్మకం ఉంచుతానని.. కెప్టెన్సీ అనేది పెద్ద రోల్ అని పేర్కొన్నారు. దానిపై ఎలాంటి అస్పష్టత లేదనని చెప్పాడు. తనకు అవకాశం వస్తే.. ఖచ్చితంగా చేస్తానని.. చేయకపోవడానికి ఎలాంటి కారణం లేదని తెలిపాడు. ఇంకా మాట్లాడుతూ కెప్టెన్ మంచి రోల్ మోడల్‌గా నిలువాలని వెంకటేశ్ పేర్కొన్నారు. డ్రెస్సింగ్ రూమ్‌లో నాయకుడిగా ఉండేందుకు కెప్టెన్ అనే ట్యాగ్ అవసరం లేదని.. ఒక

# భారత్-పాక్ క్రికెట్ మ్యాచ్.. ఆన్‌లైన్ బెట్టింగ్‌కు దిగిన ఇద్దరు వ్యక్తుల అరెస్ట్..!



**బెంగుళూరు-నవభూమి:** ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో ఆదివారం పాకిస్థాన్, టీం ఇండియా జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌పై ఆన్‌లైన్ బెట్టింగ్‌కు దిగిన ఇద్దరు వ్యక్తులను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ ద్వారా ఔత్సాహికుల బెట్టింగ్‌ను ప్రోత్సహించిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఢిల్లీ పోలీసులు మంగళవారం తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు మాల్వియ నగర్‌లోని ఓ ఇంటిపై పోలీసుల బృందం దాడి చేసింది.ఆ ఇంట్లో ఆయాన్ (32), నిజాం అలియాస్ భుట్టో (45) లు ఔత్సాహికులను ఆన్‌లైన్ బెట్టింగ్‌కు ప్రోత్సహిస్తూ దొరికి పోయారని ఢిల్లీ సౌత్ జోన్ డీసీపీ అంకిత్ చౌహాన్ ఓ ప్రకటనలో తెలిపారు. వారి వద్ద నుంచి బెట్టింగ్ పరికరాలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. బెట్టింగ్స్ ద్వారా రూ.13 లక్షల సొమ్మును సంపాదించినట్లు నిందితులు చెప్పారన్నారు. ఆ సొమ్ము కూడా జప్తు చేసి వారిపై కేసు నమోదు చేశామన్నారు. కేసు దర్యాప్తు కొనసాగుతుందని అంకిత్ చౌహాన్ వెల్లడించారు.

నవక్రీడ

# పాకిస్తాన్ జట్టుపై టీమిండియా మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్ సెటైర్లు..!



**బెంగుళూరు-నవభూమి:** చాంపియన్స్ ట్రోఫీ నుంచి పాకిస్తాన్ జట్టు నిష్క్రమించింది. ఇంటా బయట ఆ జట్టుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజా భారత జట్టు మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్ సైతం స్పందించారు. భారత బీ జట్టును ఓడించేందుకు సైతం పాకిస్తాన్ కష్టపడాల్సిందేనని గవాస్కర్ పేర్కొన్నారు. దుబాయి వేదికగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో రోహిత్ శర్మ నేతృత్వంలోని భారత జట్టు పాకిస్తాన్‌ను ఆరు వికెట్ల తేడాతో ఓడించింది. డిపెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగిన పాకిస్తాన్ తొలుత న్యూజిలాండ్ చేతిలో పరాజయం పాలైంది. ఆ తర్వాత టీమిండియా చేతిలో చావుదెబ్బ తిన్నది.సోమవారం జరిగిన మ్యాచ్‌లో బంగ్లా దేశ్‌ను న్యూజిలాండ్ ఓడించింది. దాంతో పాకిస్తాన్ సెమీస్ ఆశలన్నీ అడియాశల య్యాయి. టోర్నీలో ఇప్పటి వరకు పాక్ ఆడిన రెండు మ్యాచులు గెలువలేకపోయింది. ఇక చివరి గ్రూప్ మ్యాచ్‌ను ఫిబ్రవరి 27న బంగ్లాదేశ్‌తో తలపడనున్నది. 1996 తర్వాత పాకిస్తాన్ తొలిసారి ఐసీసీ టోర్నీ జరుగుతుం దగా.. ఒక్క మ్యాచ్ గెలువలేకపోయింది. పాక్ 2017లో జరిగిన చాంపియన్స్ ట్రోఫీని నెగ్గింది. డిపెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగినా.. ఏమాత్రం ఆకట్టుకోలేకపోయింది. ఈ సందర్భంగా టీమిండియా దిగ్గజ ఆటగాడు సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ పాక్‌కు భారత బీ జట్టు గట్టి పోటీ ఇస్తుందన్నారు.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**